Acc. NO - 656

ఓం

సరస్వత్యై నమః

బుద్ధ భగవానుని చరిత్ర

బుద్ధఘోషుని పద్య చూడామణికి

అశ్వఘోషుని బుద్ధచరితకును అనువాదము

చర్ల గణపతిశాస్త్రి

మొదటి ముద్రణ
1977

Acc. No. 656

వెల రు 4-00

ప్రతులకు:
చర్ల గణపతిశాస్త్రి
24 పిఠాపురం బీచ్ క్వార్టర్స్
ఆంధ్రయూనివర్సిటీ, వాల్తేరు

విషయసూచిక

	1 వ ఆశ్వాసము	పుట
1	కపిలవస్తువర్ణన	1
2	మాయాదేవి వర్ణన	8
	2వ ఆశ్వాసము	
3	బుద్ధత్వమును పొంద సురగురుని వేడుట	13
4	తుషితనాథుని వర్ణన	14
	3వ యాశ్వాసము	
5	మాయాదేవి గర్భము దాల్చుట	21
6	పుత్రజన్మము	22
7	పుత్రజన్మోత్సవ వర్ణన	25
8	పుత్రునిగుణములు బ్రాహ్మణులు వర్ణించుట	27
9	అసితమహర్షివచ్చి రాకొమరుడు బుద్ధుడగునని చెప్పుట	28
	4వ యాశ్వాసము	
10	రాకొమరుని జన్మవేళ సర్వార్థములు సిద్ధిపొందుట	33
11	మాయాదేవి మరణింప కుమారుని గౌతమి పెంచుట	36
12	రాకొమరుని క్రీడావర్ణన	37
	5వ ఆశ్వాసము	
13	యశోధరా సిద్ధార్థుల వివాహవర్ణన	42
14	వధూవరులను జూచు పురసుందరుల విలాసచేష్టలు	49
	6వ ఆశ్వాసము	
15	యశోధరా సిద్ధార్థుల విహారములు	54
16	సిద్ధార్థుని విలువిద్యను రాజుచూడగోరుట	60

7 వ ఆశ్వాసము

17 వసంత ఋతువర్ణనము 61
18 శుద్ధోదనుని ధర్మదీక్ష 66

8 వ ఆశ్వాసము

19 సిద్ధార్థుఁడు పురము చూడఁబోవుట 70
20 సిద్ధార్థుఁడు ముసలివానిని రోగిని మృతుని జూచుట 73

9 వ ఆశ్వాసము

21 ఉదాయి కాంతలకు సిద్ధార్థుని మనస్సును హరింప బోధించుట 80
22 స్త్రీలు సిద్ధార్థుని మోహపఱచ యత్నించుట 82

10 వ ఆశ్వాసము

23 సిద్ధార్థుని యుద్వేగము 90

11 వ ఆశ్వాసము

24 సిద్ధార్థుని యుద్వేగము 99
25 సిద్ధార్థుడు ఇల్లువిడిచిపోవుట 108

12 వ ఆశ్వాసము

26 సిద్ధార్థుఁడు ఛందకునింటికిఁబొమ్మనుట 112
27 ఛందకుని సిద్ధార్థుఁడోదార్చుట 113
28 ఛందకుఁడు ఏడ్చిసిద్ధార్థుని పురికిరమ్మనుట 115

13 వ ఆశ్వాసము

29 సిద్ధార్థుఁడు తపోవనికిపోవుట
సిద్ధార్థునికి తపస్వులు నానావిధ తపస్సులు చెప్పుట 122
30 సిద్ధార్థుఁడు మోక్షకామియై అరాడముని వనికిపోవుట 124

14 వ ఆశ్వాసము

31 పురజనుల శోకము 129
32 యశోధర చింతిల్లి ఛందకుని అడుగుట 133
33 ఛందకుఁడు సిద్ధార్థుని సంగతి తెలుపుట 134
34 గౌతమి విచారము 135

15 వ ఆశ్వాసము

35 యశోధరశోకించుట 137

36 శుద్ధోదనుఁడు చింతిల్లుట 138

16 వ ఆశ్వాసము

37 కుమారాన్వేషణము 141

38 తండ్రిదరికిరమ్మని సిద్ధార్థునికి పురోహితునిబోధ 143

39 సిద్ధార్థుడు పురోహితునితోచెప్పుట 145

40 తండ్రిని వదలరాదని మంత్రిచెప్పుట 148

17 వ ఆశ్వాసము

41 బింబిసారుడు సిద్ధార్థునిగాంచుట 153

42 బింబిసారుడు సిద్ధార్థునికి రాజ్యమిచ్చెదననుట 159

18 వ ఆశ్వాసము

43 బింబిసారునితో సిద్ధార్థుడు తననిశ్చయము తెలుపుట 161

44 అరాడమునిబోధ 165

45 సిద్ధార్థుని ఆత్మవిచారణ 169

46 సిద్ధార్థుని తీవ్రతపస్సు 171

47 సిద్ధార్థుఁడు జ్ఞానమొందుట 173

19 వ ఆశ్వాసము

48 పూర్వజన్మ పరంపరాస్మరణ 176

49 సిద్ధార్థుఁడు జ్ఞానియై బుద్ధుఁడగుట

అమరుడైన కుమారుడు
బుద్ధనారాయణశాస్త్రికి
కుమారునిజూచి అమరురాలైన పత్ని
సుశీలకును

గ్రంథకర్త

చర్ల గణపతిశాస్త్రి

బుద్ధభగవానుని చరిత్ర

మొదటి యాశ్వాసము

*ఎవ్వానిదృష్టివీచి ప్రసరింప దయాసుధ పొంగిపొర్లునో
ఎవ్వాని ధైర్య మాన్మథు విజృంభణవహ్నికిఁ గాలమేఘమో
ఎవ్వానిబుద్ధి మోక్షసురవృక్ష నవోదయ మూలకందమో
అవ్వనజాప్తబంధుని మహా మహిమాంకుడు, బుద్ధుఁ బ్రమోదనన్॥ ౧

పరనిర్వాణనుఁ డాదియోజ్ఞానుతేఁ
ఎవని మహిమ స్వల్పమును వచింపలేరో
అట్టి ధర్మశాసన బుద్ధు ననఘు చరిత
తగ నుడువఁబూను నామది మౌగ్ధ్యంబుగాదె॥ ౨

అయినన్ బాల్యాఁడు బుద్ధుమీఁది యమలంబౌ భక్తితోఁ దచ్చరి
త్ర, యమోఘంబుగఁ జెప్పఁగల్గుదు మహా ప్రావీణ్య మొప్పారఁ, జెం
తయుఁ దత్పాదము లాశ్రయించుటను హీనంబైన దుర్మేధన, ల
క్ష్మియుఁ గూర్పంగదె సర్వలోకముల కక్షీణంబైన భాగ్యంబుతో॥ ౩

కపిల వస్తువని ప్రశస్తి గన్నపురము
కలదొకండు. ప్రజలకది కల్పతరువు
దానిఁ గనుఁగొని తన రాజధానియెడల
శ్లాఘవిడిచె దేవేంద్రుఁడు స్వర్గవిభుఁడు॥ ౪

కపిలవస్తుపురవర్ణనము

సతతం బా పురిలోని సౌధములపై జండాల స్తంభంబులన్
ప్రతిబింబించిన చంద్రుఁడొప్పె, వనితల్ స్వాస్యద్యుతుల్ దొంగిలన్

---

* ఈ వర్ణన మంతయు బుద్ధ ఘోషునిది.

మతిఁ గోపంబునఁ జంద్రుఁ గొబ్బునఁ బడిచి హర్మ్యాలందు వ్రేలాడఁడీ
సి, "తగన్ వర్తిలకున్న నిట్టిగతియే చేకూరుఁ" నన్నట్లుగన్ 5

మణులు దాపిన వీథులం బ్రతిఫలించి
యచట నక్షత్రములు మించి యలరుచుండె
ఎక్కుడు స్వదు*వెదురు పంటినెడలి క్రిందఁ
రాలిపడిన ముత్యాల సరాలువోలె॥ 6

అందు ధనికుల యెత్తైన మందిరముల
పైకి విసరిన జైత్రంపు ధ్వజపుఁగఱ్ఱ
లనెడి బాహుల-నర్థుల కర్థమీయఁ
గదలు గంటలధ్వానిఁ బిల్చు కరణి నొప్పు॥ 7

అచట రత్నాలు దాపగ నమరు దార్లఁ
బ్రతిఫలించు నేనుంగుల శోభలు దనర్చ
కులగిరులు నాదిశేషుని కెలమి సాయ
మొనరుపం గ్రిందికిన్ వచ్చి యున్నయటులు॥ 8

అందు గృహ పంజరంబు నందములుకఁ
బోలుపు బంగారుతోఁ దీర్చు బొమ్మలెసఁగె
నిల్చి శత్రుపురంబుల గెల్చి తెచ్చి
బార్లు దీర్చిన నగర దేవతలు వోలె॥ 9

అందు ప్రోషిత భర్తృక లంబుదముల
దారి దాటి పైనున్న హర్మ్యములనెక్కి
వర్షముల నంధకారమౌ పగలుఁగూడ
మబ్బుల యుఱుము మాటైన మసలి వినరు॥ 10

బహుసువర్ణధ్వజ స్తంభ పంక్తిచేతఁ
బైకిడిన యెత్తగు కరాలపంక్తిఁ బోలె
నచటి యిండ్లీర్ష్య నింద్రు గృహాలశోభ
లపహరించిన యటివోలె నలరుచుండె॥ 11

---

* వెదురు కఱ్ఱలో ముత్యములు పుట్టునందురు.

౨. అ. కపిలవస్తు పురవర్ణనము

తమదు మేడల దరిఁజేరి తనరు నర్ధ
చంద్రకళను నంగనలు హస్తాలలాగి
అందుఁ దమ ముంగురుల ముడ్చి యలరుచుండ్రు
స్వచ్ఛ శశికళఁ దాల్చు పార్వతులు వోలె॥

అందుఁగల మండపము లెండలందు మాడి
చెదరు జండాల నాల్కల చివరచేత
అమృత రసములఁ జిలికించి యమరుబింబ
మొప్పు నమృతాంశు నాకుచున్నట్టులొప్పు॥

అందు బౌద్ధ విహారములందు వెలయు
సింహముల బొమ్మలను జూచి చెదరి యెడకొ
మృగముపాఱఁ, గళంకములేని చంద్రుఁ
డబ్జవదనల మోము సామ్యమును పొందు॥

ఇంపులు దఱు క్రొత్త నలంకరించుకొనెడి
సతుల కొయ్యారులకుఁ జంద్రశాలలందు
రాత్రివేళల నెదురఁ బరంగి యందు
నఖిల కళ చంద్రబింబమె యద్దమగును॥

అందు ఇంద్రనీల మణుల నమరు గోపు
రములయందు విజృంభించు రశ్మితతులు
పూర్ణచంద్రుఁ డఖిలకళా పూర్ణుఁడయ్యుఁ
గడకురాఁగఁ గళంకశంకలను గూర్చు॥

తటములఁగల క్రీడా పర్వతములు స్వచ్ఛ
జలములన్ సంక్రమింపఁగ వెలయు నదులు
ప్రకట మదతుంపమునను నైరావతంబు
మునుఁగు సురగంగ పోలికఁ బొల్పునచట॥

రంగు రంగుల రత్నాల రచితమైన
గేహములలోఁ గ్రిందఁ బయివెల్గు కిరణపంక్తి
నందు వర్షకాలము నంతమైనఁగాని
యింద్రధనుసుల మిన్నట్టు లింపునింపు॥

మేలి బంగారు మేడల జాలులందు
లలితలీలల విహరించు లలన లచట
ఆసుమేరు శృంగాల విహారములకు
నోచుకొను నచ్చరల ద్యుతుల్ దోచుకొంద్రు॥ 19

అందు స్ఫటికాలుదావిన యాలయముల
నటు విజృంభించినద్యుతుల యంకురములు
పార్శ్వములనున్న పచ్చని వారువముల
చెవులకొక క్రొత్త చామరశ్రీల నింపు॥ 20

మరియు నా పురిలో నిటునటు ప్రసరించు గరుడపచ్చల తోరణంబుల కిరణంబులు ప్రవాహంబులఁ గలియ నొప్పు నాకాశగంగ యమునా నదితోఁ గలిసిన లోపలిభాగంబుగలదివోలె నొప్పుచుండె. సౌధతలంబులందుఁ నెత్తుగాఁ గట్టిన మత్స్య ధ్వజంబులు గాలికల్లాడుచుండ నాకాశ గంగలోని, మొసళ్ళు వానినిజూచి శత్రువు లనుతలంపుతో వానితో నా పురమున వివాదపడుచుండును॥ 21

ఆకసమంటు మేడల విహారమునల్ప నొయార్ల మేనిపై
నేకతమై జనించి ప్రసరియించెడి చెమ్మట పోనపోవ, మం
దాకిని వీచులన్ బలువిధాల శీకారులు చేయు వాయువుల్
మేకొని మెల్లమెల్లఁ బ్రసరించుచు నా పురిహాయి గూర్చెడిన్॥ 22

అందుఁ జంద్రుడు రేల స్వచ్ఛమౌ సుధతోడ
వెనుకేళి గృహముల వెల్లవేయు
అట నింద్రనీలాల ఘడుగుల శశికళఁ
గని హంసలు మృణాలమనుచుఁ గొఱకు
అటనిండ్లఁ బొగ క్రమ్మ నసమయ రాహుఁగా
తలఁచి రవి * ఘనాటవులను దాగు
అట స్ఫటికతలాల నరసి ముఖచ్ఛవు
లమర గంగాబ్జాల యటుల వెలయు

* ఘన=గొప్ప, మేఘములనెడి

అందుఁ జక్రవాళము మించినట్టి ప్రహరి
దాటిపోలేక సూర్యుండు దక్షిణాయ
నోత్తరాయణ మిషపెట్టి యొదిగి యొదిగి
దాని ప్రక్క భూముల దరి దరినె తిరుగు॥ 23

ఆ పురిలోని యగడ్తల తరంగంబులు వాయుక్షోభలచేఁ బొంగి గట్లు దాటి క్షీరసముద్రమును జయించుటకుం జేయు ప్రయత్నములు మీఱినట్టుల నొప్పారుచుండు. అందు నల్లని యగరవత్తుల పొగలు వ్యాపి సమిశ్రములైన మేడలందలి పట్టు చీనాంబరముల జండాలు-యమునా తరంగంబులచేఁ గొట్టఁబడి స్వర్గంగా తరంగంబులువోలె విరాజిల్లుచుండు. అట్టి పురవరంబున మాన్యుండు ఇక్ష్వాకుల వంశ్యుఁడు శాక్యాధిపతియు రాజ్యలక్ష్మీ విరాజితుఁడు ధర్మప్రకారముగ నీప్సితార్థంబులు సంపాదించువాఁడునగు శుద్ధోదనుండను సార్థకనాముఁడగు రాజుండెను. ఆతఁడు శరచ్చంద్రునివలె ప్రజలకు ప్రియుండయి యుండెను. 24

ప్రభువతఁడు ప్రతాపాగ్నిన్ వివాహమందు
సాక్షిగానుంచి యసిధార జలముతోడ
శత్రు రాజ్యలక్ష్మిని. నెల్ల క్ష్మాధిపతులు
గనుచుండఁగఁ బెండ్లాడె ఘనముగాఁగ॥ 25

నఱకఁబడిపడి రక్తముల్ వఱఁదవాఱు
మదగజేంద్రాల బహుళ కుంభములచేత
చేసి యభిషేక, మతఁడరిచ్ఛిన్న హృదయ
పద్మములఁ జేసె యుద్ధదేవతకుఁ బూజ॥ 26

స్వాతను పులకాంకురంబులు ప్రతిఫలింపఁ
గడు నలంకరించుకొని తత్ఖడ్గధార
వైరులను సత్వరము పిల్వఁ బంపిపట్టి
యముని యాహ్వానపత్రిక యను దనర్చు॥ 26

అవని 1భృన్మహిమాతిశయంబు లుడిపి
నిఖిల పీతారికుల 2వాహినీశమగుచు
తదసి లత 3భువన ప్రసాదంబు గూర్చె
4నుదయమును పొంది యా యగస్త్యుండువోలె॥ 28

అతఁడు ధనువుదాలిచి మేఘమటుల వెలసి,
5వాహినిని 6విపక్ష7పృథివీధరుల 8కటక
తలిని వెడలఁగఁజేసి, వ్యాకులిత 9రాజ
హంసముగ 10సకబంధ నృత్యము నొనర్చె॥ 29

వైరిభటుల శిరాల మాలికల నలంకరించుకొని క్రీడా జలయంత్రములఁబోలు నేనుఁగు తొండంబులు ధరించి యతని వైరిభటుల రక్తంబు పూరముతైన నదులందు పిశాచంబులు జలకేళులం దేలుచుండు. శ్రేష్ఠుండయిన యతని కీర్తికాంత, ప్రతాపములనుండి జయలువెడలిన మసిని గ్రహించుటకై ధరించిన యింద్రనీలపు గిన్నెనుబోలిన నీలమేఘశ్యామలమయిన యాకాశము ప్రకాశించు. అతని కీర్తులు బ్రహ్మాండమున నిండి పట్టిక యాకసమంతయు వ్యాపింప శత్రురాజుల కీర్తులు కదలుటకుఁగాని అటు నటులు మెదలుటకుఁగాని యవకాశము లేనట్టులయ్యె. అమృత బులు వెదజల్లు చంద్రునివలె స్వచ్ఛమైన యతని కీర్తియె శైత్యోపచారములు గలిగింపనిచో సైపరాని యతని ప్రతాపాగ్నిని ఈ లోకమెల్ల సహింపఁ గల్గియుండెడిది సర్పరాజువలె భారము వహించు బాహువుచే దృఢముగ సకల భూవలయంబును ధరించుచుండ శత్రుకాంతల భుజవల్లరులనుండి కంకణ వలయంబులు విచిత్రంబుగ జారిపడెను మిగుల నుదారుండును దయాళువు నగు నతని నాశ్రయించి యర్థిగణంబులు ఇతరుల దరికెన్నడును పోవరు.

1 అవనిభృత్=రాజులు, వింధ్యగిరి. 2 వాహినీశ=సేనాధిపతులు, నదీపతి సముద్రము. 3 భువన=లోకము, జలము 4 ఉదయము=అభివృద్ధి, ఉదయించుట 5 వాహిని=సేన, నది, 6 విపక్ష=శత్రులు, రెక్కలులేని, 7 పృథివీధర=రాజులు, 8 పర్వతములు. కటకము=రాజధాని చరియ, 9 రాజహంస=శ్రేష్ఠ రాజులుగలది, రాయంచలు గలది, 10 కబంధనృత్యము=మొండెముల నృత్యముగలదిగా, జలతరంగ నృత్యములు గలదిగ॥

జలధరంబు తెన్నఁడైనను సముద్రమునుపొంది ఇతర తటాకమును సమీ
పింపఁగోరునె అవతంసంబులగు మాల్యంబులనుండి వెడలు మధువుల
చాలులు ప్రవహించుటవలన మిగుల శీతలమైన యతని స్నానగృహంబున
లక్ష్మి బాహ్య ప్రతాపజ్వరంబున నొడలు తెలియనిదివోలె లౌల్యమునువీడి
విహరించుగంగాది పుణ్యతీర్థములనుండి యతని యభిషేక సమయమున
సచివులు తెప్పించిపోసిన జలంబులచేత శత్రుప్రతాగ్ని తేజస్సు లోకుల
హృదయజ్వరముతోపాటు శాంతినొందె. సువర్ణరూపంబులుగలిగి సుమన
స్సేవ్యమయి, యున్నతంబయి సుధర్మాలయంబయి యద్వితీయంబయిన
యతనిని సంధి విగ్రహ యానాసన ద్వైధీభావ సమాశ్రయంబు లనెడి
షడ్గుణరత్నంబులు మేరుగిరినిబోలె బొంది ప్రకాశించినవి. 30

అర్థ్యములఁ బండితుల చెవు లంటుకొనక
తచ్చరిత్ర శ్రవణమునఁ దగులుకొనియె
సురలనాల్కఁ యమృత రసాల్ చూఱగొనక
యన్యరసముల నెపుడేని యందునొక్కొ॥ 31

ఉర్వీపతులు వేలకొలంది యుండ్రుగాక
అతనిచే భూమి సౌరాజ్యవతిగనయ్యె
అంబుధి యనేక రత్నాలకాటపట్టై
యయ్యెఁగౌస్తుభాన నగు రత్నాకరంబు॥ 32

ఆ మహాత్ముఁడా రాజు యజ్ఞములకు
నమృతభోజుల నాహ్వానమంపుచుండ
నింకఁ బారిజాతమ్మె దేవేశుఁడింద్రు
రాజధాని కలంకార ప్రాయమయ్యె॥ 33

అతని చరితలు తీరంబులందు మసలు
దేవతాస్త్రీలు గానాల దిశలునింప
విని ముదమున మేరుగిరి ద్రవించిపోలె
నేఁటికిని సెలయేరులై నిండిపాఱు॥ 34

క్షోణిపతి దానవర్షాలఁ గురియుచుండ
జవము సంపూర్ణ కాముఁడై యెసఁగఁదొట్టు

మింటి గొండంత మబ్బాక్రమించి, కంట
పోతగఁ గురియ సరసులు పొర్లి పోలె॥ 35

జలధికి నదివోలె రవికి నళినివోలె
శశికిఁ గళవోలె హరికి నబ్జాలయవలె
జలధరునకు మెఱుపుఁ దీవవలెను బలికి నలనికి
మాయవోలె మాయాదేవి మహిషి దనరు॥

మఱియు నామె యింద్రుని బోలిన యతనికి శచీదేవివంటి రాణియై యుండెను. ఆమెదీప్తి రాజుశక్తితో సమానమయినది. ఆమె లక్ష్మివలె సుందరియై భూమాతవలె ధీరురాలై యుండెను. 37

తలిరుఁ జివురుల పొట్టల తమ్మలైన
సొలఁతి చరణాల తామరపూలజంట
క్షోణి సామంత సతుల ముంగురుల లతల
కలరులయి గోళ్ళనెఱ చందురుల ధరించె॥ 38

జగతిలోన నత్యాద్భుత సన్నివేశ
మెసఁగి సౌకుమార్యము సంతరించుకొన్న
యాసతితొడల యటువంటి యందములకు
నెక్కడయును సాటియును వీక్షింపమెఱను. 39

నిండుగఁగనందగు గజేంద్రు తొండములును
పుడమి మేలిజాతియనంటి బొందలేని
ఆమె తొడల విజృంభించి యందగింపు
మహిత జలధికి బిందువుల్ మాత్రమగును. 40

మణుల మొలనూలి వలయంబు మెఱచి చుట్టఁ
బడునడుముగల్గునారాజు పట్టమహిషి
జలధి రత్న గర్భతటుల్ గౌగిలిని గ్రుచ్చి
నిసుక తిన్నెల వన్నెల నెసక మెసగు 41

సుధల సంద్రంపు సుడివోలె సొంపునింపి
వంగు కనుబొమ్మ గలయాపె హంగునాభి

౧ అశ్వాం మాయాదేవి వర్ణన

బొమ్మ కొండల ద్యుతుల ద్రవమ్ము పేర్లు
డుటలన్ గొయ్యియగుచోటు పగిది నలరు 42

మదన బీజాలు చల్లిన సుదతిమేని
పొలములో నందచందాల జలముపాఱ
జవ్వనపు హాలికుఁడు మూడు జాళ్లుతీర్చె
కాల్వవలె నా మెత్రివళులకడుపు నడరు. 43

మూఁడు వళులంటుకొను పువుఁబోఁడినడుము
నెల్లదారిద్ర్యముల పుట్టి నిల్లు సుమ్ము
స్వర్గ గఁగా జలపుమూఁడుపాయలొప్పు
నాకసముటు సుమధ్య మధ్య దనరుఁ 44

ద్రుమ తమాల నీలపు నూత్నరోమరాజి
ఆ సరోజేక్షణకును నొయ్యారమిచ్చు
బాల్యదశకు వినాశంబు స్పష్టపఱచు
నూతనోత్పాతముల ధూమకేతువటులు. 45

కోమలాంగి హృదిని కోదండనైపుణి
నభ్యసించెడి కుసుమాస్త్రనారి
ప్రతిఫలించి సరిగఁబయికిఁగ నుపడునటుల
సుదతి రోమరేఖ పొదలి మెదలె 46

వేల లంఘించి కడు విజృంభించుచున్న
యాతరుణి స్తన మండల పాళిచేత
నడుమ తక్కుతక్కుగల ప్రాంతములలో
యెల్ల లాకసంబును నాక్రమింపఁబడియె 47

నవవిలాస దీర్ఘికలో మృణాలిమాల
మేలి యౌవన ఘనపంక్తి మెఱపుఁదీవ
మకరకేతుని మాంగళ్య మాలికాళి
ప్రథిత వామలోచన రమ్యబాహులతిక 48

ఆమె మెడనుదాల్చిన ముత్యాలసరము
మిగుల దర్శనీయత మిఱుమిట్లు గొలుపు
ముత్తియములఁ జిమ్మెడి శంఖమునవెలంగు
నంబునిధి మనోహర తరంగంబువోలె. 49

సవతు లేనట్టులామె యాస్యామృతాంశుఁ
బలుపఁగోరి ప్రజాపతి సరసిజమును
ధ్రువము* యాత్తగంధముగఁ జందురునిబింబ
మంతరమునఁ గళంకమున్మలినఁజేసె 50

చెట్టుల ప్రవాళము, చలమస్థిరమునౌట
వారినిధి ప్రవాళము స్థిరముఁ బరుషమౌట
అంబుజేక్షణ బింబాధరంబుతోడి
యెల్ల పోటీలనుపసంహరించుకొనియె. 51

నవవిలాసలు చిఱునవ్వులలమికలియ
నాయతాక్షి బింబోష్ఠంపుటందమలరు
ఎఱ్ఱమంతెనపుడు కాంతులెనఁగు పూర్ణ
చంద్రికల చిత్రమిశ్రిత సంధ్యవోలె. 52

చెలువములను నత్యంతము చిందు నుదుటి
చందురుని రేకఁజాల్వాఱు నందములకు
నెదొ ప్రణాళియై క్రిఁగంటి నదులహద్దు
నగుచుఁ గొత్తజవ్వనిముక్కయారెఁ మీఱు. 53

కస్తురి సుగంధ పత్త్రరేఖలనుదిద్దు
నామె చెక్కిలి శశిబింబ మందమొంది
మబ్బుగాలుల మలినమౌ మధ్యగలుగు
నద్దపుంజెల్వు లంఘించి యణఁచివైచు. 54

ఆమెకనునల్లఁగల్వకు నంబులందు
జరగునల్ల కల్వకు విశేషంబుచాల;

---

* ఆత్తగంధము = తిరస్కరింపబడిన గంధముగలది, పొందబడిన గంధముగలదియును.

మొదటిది సుమతియు నమోఘపుంగటారు
రెండవదొ యాప్రొఁగని మాఘ నెండియడఁగు 55

చల విలాసలఁ జిమ్ము విశాలమైన
యామెకంటి చేత నపజయంబుపొంది
యిప్పటికిని లేడిపిలు సిగ్గిలివోలె
వనులఁ గందరంబుల వాసమునుపొనర్చు 56

రమ్య సౌభాగ్య వార్ధితరంగమైన
సకల తారుణ్య కల్పద్రు శాఖలైన
కన్బొమల తీవియలచేత కాంతమోము
తుమ్మెదల బార్లుగల బద్మతుల్యమయ్యె. 57

గుబ్రమగు ముంగురులచేత గొమరుమీఱు
నా సరసిజాక్షి నుదుటి విలాసరేఖ
అక్షరపు బింబపంక్తుల నందమైన
యతను జైత్రధ్వజవుఁ బట్టికటులవెలఁగె. 58

లోల లోచన ద్వయి చేతలోభనీయ
మైన యామెముఖము జలమందుఁదిరుగు
మీనముల జంటచే నందమీనుచున్న
మురువు తామరపువ్వును బోలియలరు. 59

కమ్ర గోరోచనా గౌర కాంతులొప్పు
తుమ్మెదల వలె నీలికేశమ్ములలరు
నామె,పొగలుపై కేగుధూమ్రమార్గభాగ
యయిన మంగళ దీపికయటుల తోఁచు 60

అట్టి సర్వాలక్షణ శోభిత యయిన యా మాయాదేవి యితరులకు లభింపరానిభర్తృసుభద్రమైన యర్థాసనమందుఁ గూర్చుండి పతినెఱవు రాజ్యకార్యంబులు చూచుచుండు. లక్ష్మిగాక మధుసూదనుని వక్షస్థలమునధిరోహించుటకు ఎవ్వారు అర్హులవుదురు అశుద్ధోదనుండు పట్టపురాణి మాయాదేవితోఁ గూడి కుబేరుండు వోలె బరమైశ్వర్యములననుభవించుచుండెను కాని

మాన్యగుణములచే సుజ్ఞానులరాలైనయాపట్టమహిషి యందు వంశవర్ధనుఁడైన తనయుని పొందఁగోరి యాశుద్ధోదనుఁడు ప్రదీపధూప ప్రముఖములైన పదార్థములు వెలుఁగుచుండి దేవతలనారాధించుఁడె. 61

మునిఁగెన్ దీర్థములందు, మంత్రపఠనముల్ మున్మాఱు పారాయణం
బొనరించెన్ సతమిచ్చెదానము, తపంబుల్ చేసె, ధర్మంబులన్
వినె,సత్పురుషులన్ మహాత్ములను సేవించెన్ మహాభక్తితో
ఘన శుద్ధోదన చక్రవర్తి సతిరాఁగాఁబుత్రకామార్థియై 62

చిరకాలంబిటు పుణ్యమైన వ్రతముల్ సేవించియున్ బుత్రునిన్
ధరణీనాథుఁడు పొందఁడయ్యె, నయినన్ దైవంబుపైనమ్మికన్
విరమింపం, డిటువూనె సిద్ధికొఱకై విశ్రాంతిలేకుండనే
విరమింపంజనఁ బోరు ధీరులెవుడున్ శ్రేయాశయమ్మొందకే. 63

ఇది

మొదటి యాశ్వాసము

బుద్ధ భగవానుని చరిత్ర

రెండవ యాశ్వాసము

బుద్ధత్వముపొంద సురగురుని దేవతలు వేడుట

అది యట్లుండనింతలో జగమున అటువంటి యపూర్వమైన బుద్ధావతారరూపమైన యదృష్టనిమిత్తము సంభవించినదని గ్రహించి దేవ గణంబులు పరస్పరము కూడినవారయి సర్వజ్ఞత్వము (బుద్ధత్వము) పొందుటకు నీకిదియవసరము అని సురగురునకు తెలుపుటకై తుషితమను పేర ప్రసిద్ధమైన దేవతా పట్టణమునకు వెడలిరి.

గరుడపచ్చలయిండ్లఁ గడుఁబ్రాకి ద్యుతులీన
 శాద్వలాభ్రమము లెసంగునచట
తేఁకఁదేల్ మృగశిశులోల దృష్టులకాంతు
 లలమ మేచకతనా ప్రాంతములరు
తెలఁజకోరముల్ నాలుకచేనాక
 నటదంత వలభుల పటలి మెఱయు
ఆర్ద్రమై ప్రసరించు నా మణితోరణ
 ద్యుతి మంగళపు మాలలొప్పునచట ౧

మ్రోగుస్మరుని వలయిత కార్ముకపునారి
మ్రోతఁ బ్రోషిత పతిక లుల్కుదురుపురిఁ
మదపుటేన్గుల చెక్కిళ్ల మదపుటేర్ల
యంబువుల బురదలగును నచటిరోడ్లు. ౨

తిన్నని వేనవేల్ మెఱపుఁదీవెలఁబోలిన పూవుఁబోండ్లఁ బల్
సన్నని మేనికాంతిఁబున రత్నములో, నటదీపమాలికల్
ఉన్నత సౌధభాగముల నుచ్ఛ్రితకేతుల మేలివల్వలే
చెన్నగు దిగ్వధూటులకుఁ జిత్రపు మేలిముసుంగు లయ్యెడిన్ ౩

పువులన్ గోయుచు నల్లలాడి తిరుగన్ బూఁబోండ్ల పాలిండ్లు కే
ళి వినోదాచల శృంగభాగములవోలెన్ భావనం దోఁచఁగన్
నవకంబౌ సుమఁదీయమామిడుల యందాలీను క్రొంబూతఁగా
బువలౌ తేనెల సోనలున్ కొలనునీళ్లన్ బొర్లిపాఱున్ బురిన్ 4

నవశృంగారపు మండపాలకొనలన్ దాపించు రత్నాల క్రొం
జిపురుంగాంతులపుంజ, మింద్రధనుసుల్ చేకూర్చి యందాలిడన్
దివిఁగల్పద్రుమముల్ తమంత దెసలన్ దివ్యంపు సౌభాగ్యముల్
వివిధాంతస్థులఁ బ్రోగుపెట్టి కురియన్ లేదందు దారిద్ర్యమే 5

అటువంటి చిత్రవిచిత్ర రచనా శోభితమగు నా పురమున విరాజిల్లు నొక ప్రాసాదమున వివిధరత్నశిలలు దాపిన సింహాసనమున మెఱుంగు లీను గైరికాదిధాతువులచే, జిత్రవిచిత్ర వర్ణములఁ జిమ్ము మేరుగిరిచఱియల ప్రదేశంబున మృగేంద్రంబువోలె ఆసీనుండయిన తుషిత పట్టనాథుడైన దేవుని సురగణంబులు దర్శించిరి.

తుషితనాథుని వర్ణన

మణిమౌళి వలభుల మహిత సితచ్ఛత్ర
        రుచులుదయగిరి శృంగ చంద్రుని జయింప
పెదఁగుబఁగరు రేకువెడఁదనుదురుద్యుతుల్
        దిగ్వధూముఖసుధల్ తెగడచుండ
మురువుక్రీఁగన్నులు కరుణాబ్ధి విహరించి
        ద్యుపతి లక్ష్మికేళి తొవలఁగూర్ప
అభ్ర గుహలహెచ్చు నానందహసితాలు
        స్వయశోబ్ధిని పెంచు శశినిజేయ 6

దరిని నుండి సహజభక్తి నెఱవి వెలుగు
స్వాత్మ బింబంబులట్టులు సఖులు వెలయ
కదలు మోవి పగడపు రాగాల వంక
యొసగ ననురాగముల వెల్లడించె నతఁడు. 7

ఆనంద బాష్పాల నక్షలలత పొంద
        బుల కాంకురాళిఁ జెక్కిళులు విరియ

మంగళ పాఠకుల్ మధుర కంఠంబుల
    స్వచరిత్రములు పాడి సరిగ వినుచ
చెవి కల్ప వృక్షపుఁ జివురుఁదేనెలు సుమ
    క్రమ బాహుల కభిషేకములు చేయ
చెవికమ్మ స్ఫటికాల చికిలికెంపులు బాహు
    బల-యశ- స్సూర్యచంద్రులుగ మెఱయ

అవతరింపఁబోయెడి బుద్ధు రాతు నొనర్పఁ
ప్రబలు దేవదత్తుని ఖడ్గరక్తధారఁ
బోలి మందార పుష్పమాల మెడను
బాహువుల మధ్య ప్రేలాడఁబరఁగె నతఁడు 8

రత్న కంకణ ఘృణుల్ ప్రసరించు భుజముల
    బల తేజ మోజుఁ జివుర్లు కొమ్మలుగఁ దాల్చ
ఒడలి గంధపుఁబూత నడుమ కుంకుమ కళల్
    * జీమూత వాహన స్థితులు దెలుపు
చెళల విజృంభించి దప్పించ మణిఘృణుల్
    బోధి పద మహిమల్ బోధపఱచు
పాదాబ్జములు సోకు పద్మరాగ ప్రభల్
    కనఁబోవు మునివేష ఘనతఁ దెలుపు 9

బొమ్మనెడి కవాటపు ఫలకమ్మునందు
ప్రతి ఫలించు సౌధవలభి రత్న ప్రతిమ
లక్ష్మి సాక్షాత్తు వక్షస్థలపుఁ బవాల్లు
నలుప నలరారు హరివోలె వెలయునతఁడు. 10

ఆలరుల తేనె చాలుపడ నందముచిందెడి యిక్షుకల్పలన్
చెలువుగఁ గేలఁదాల్చి విలసిల్లు విభుండు, పెకల్చి యాయఁగా
ల్పాలయి చెలంగి నెత్తురులుపాఱఁగ నెల్లె కల్పలన్ పఱెన్
బొలుపగు కన్నులొప్పు శిబి పోలికఁ జెప్పుచహించు నెంతయున్ 11

---

* శంఖ చూడుఁడను నాగునిరక్షించుటకు జీమూతవాహనుఁడను గంధ
ర్వుఁడు శరీరమును గరుత్మంతుని కాహారముగ నిచ్చినప్పటి పరిస్థితులు.

ఆఁడిన మేనిగందమున కల్లలనాడుచు వ్రాలుతేటి గుం
పులు చనఁబోలు చెంగలువఁ బొల్చెడి యావిభుఁడొప్పె, నీ జగం
బుల మనఁజేయుకొంచుఁ గడుఁ బ్రోగులు వాఱిన చిత్తపుందమం
బుల వడిఁ బాఱఁ ద్రోలెడినిబో యను నట్టులు చూచువారికిన్

మఱియు నా దేవేంద్రుఁడు దిఙ్ముఖంబులందుఁ బ్రసరింపుచుఁ గొనియాడఁదగిన యచ్చెరువగు తన యవయవంబులఁ దొలఁకిసలాడు కాంతి పుంజముల యమృత ప్రవాహముల చేతఁ దన ప్రతాపమనెడి సూర్యుని తాపము వలన బాధపొందు సురరాజలోకంబుల దడపు వాఁడునుబోలె వెలయుచుండె. ఊఁగులాడు కరకంకణంబులు పరస్పరము తగులొ్కని ధ్వనించుచుండ ధ్వనులకు సకల దిశా ముఖమండలులు ప్రతిధ్వనులు చేయుచుండ అమరపురీ వార విలాసినులు వింజామరల బారులు అయ్యమర విభునకు వేయుచుండిరి. విశాలమైనగగనమునుండి వక్షస్థలమున నిరువైపుల వ్రేలాడుచున్న ముత్యాలసరాలు గల యావిభుండు ఆకాశగంగ యందలి సెలయేళ్లజాలులు కౌఁగిలించుకొన విరాజిల్లు అమరగిరి గర్వంబును బోగొట్టువాఁడునువలె భాసిల్లుచుండెను. శుభంకరంబులగు పద్మరాగంబులఁ దామరపువ్వునాకారంబుగలుగునట్లు ఉద్ధృతంబయిన వానములచేతఁ దిరస్కరింపఁబడి పాదానతమై వచ్చిన పద్మనిధిబోలిన ప్రకాశంబు గలిగిన పాదపీఠంబునఁ గుడికాలుంచి యతండు ఇటునటు కదపుచుండె. పాదంబులఁ బూసిన లత్తుకరంగు నుహరించినవివలె నెఱ్ఱనై యున్న వ్రేళులెత్తి, యావిభుండు నమస్కరించుచున్న దేవతల వదనారవిందంబుల వికాసము కొఱకు లేయెండలను గురిపించువాఁడునువలెనుండెను. అమృతాంశు కిరణంబుల మొలకలవలె దట్టమైన క్రొత్తకాలివేళ్ల గోళ్లకాంతి పుంజమునేత జాల్వాఱుచున్న యమరనది సెలయేటి మరందధారలచేత రమ్యంబులగు పాదపద్మంబులుగల పద్మనాభునివలెనుండి సంసారంబు నందలి ఘోరపరితాపమును బొందిన జనులను రక్షించుటకై ఇది సమయమగునా కాదా అను జిజ్ఞాసకలిగి, మాణిక్యంబుల చప్టాపై ప్రతిబింబించిన ప్రతిమమిషచే క్షితియందు అవతరించు కోరిక కలవాఁడును బలెనుండి వెలయుచుండిన యాజగత్త్రియగురుని తుషితాలయ పారిజాతుని, దర్శించి నేలపయి వంగిన శిరస్సులతో నమస్కరించి, హక్కులకందని పదవితో నలరారిన యా దేవదేవునిని దేవతలు స్తుతివాక్యములతో వర్ణించుచు నిట్లుపలికిరి.

అవధారు! దేవ దేవ! దీనులను జూచినవెంటనె వారిని కనికరింప ముందు ముందుకు విజృంభించి పోయుకారుణ్య జలధర ప్రవాహంబులు వెల్లి విరియుచు, వికసిత పద్మముల ముద్రను సూచించు నీ కటాక్ష ప్రసారములు ఒక పరి ఈ వైపు బఱపి మమ్మవలోకింపుము. 12

స్వైరచారి సుషమా క్షీరాబ్ధిలహరీ వి
హార శరీర! జోహార్లు నీకు
తులిత శిరోభూష! తుషిత పురసుర ప్ర
స్తుత దయాబ్ధి! దండములు నీకు
ప్రజ్ఞాప్రముఖ మహిషీప్రద పట్టబం
ధ మహిత సంతోష! నతులు నీకు
శ్రేష్ఠాశ్రమ చరితామృత పానగోష్ఠీప్ర
చలిత! గుణాబ్ధి! యంజలులు నీకు
లలితకరుణా సతీదేహ రచిత గంధ
ముఖ్యావప్త మకరికాంక! మ్రొక్కు నీకు
దివ్యతేజ స్తరంగిత దిగ్గుహాళి!
స్వజిత లోకాళిభాగ్య! వోసిళ్లు నీకు. 13

భావజ పరితాప బడబానల జ్వాల
త్సంసార సాగర ధర్మనౌక!
దిక్పాల శీర్షరత్న కృతశాసన!
దివ్య మహిమ! జగదేక గురువ!
పారిపారిఁ జాల్వాఱు కరుణా రసపు వీచి,
చూరులఁ దిరుగాడు చూపు దేవ!
ధ్యానామృతలహరీ దర్శనచిద్వృత్తి!
దేవాది సుర! జగదేకనేత్ర! 14

పరమ నిర్వ్యాజ ఖండిత నిరత గళిత
రక్తధారా శమితదైత్యరాజ జఠర!
సుకర నిర్వాణ నాటక సూత్రధార!
మహితలోచన! నీకు నమస్సు నమసు. 15

కేళి గంధర్వ రాడ్వధూ గీయమాన
దివ్య కీర్తి పూరిత దిశాదేశ! నమసు
భవ్యభక్తి నమ్రమానవ వ్రత! నమస్సు
సకల ఫలదాయి! నీకునంజలిసుమాలు. 16

నిత్య నిరవద్యదానాది సత్యకార్య
ధిక్కృత సురపాదప కామధేను! నమసు
శుద్ధభావన! సుచరిత్ర శోభితాంగ!
ప్రథిత తుషితలోకధురంధరా! నమస్సు 17

పూర్ణిమాచంద్ర బింబ సమ్మోహ నాస్య
విజితసుందర వారిజ విభవ! నమస్సు
శాంత భావన! మదన భుజాప్రవీర్య
శక్తిముష్టింధయ! మునిపూజ్య! నమస్సు 18

దివ్య శృంగార మండితదిగ్గజేంద్ర
భద్రశుండార పరిభావి బాహుదండ!
అధిక సౌందర్య కందముఖారవింద!
వరదరాజ! నీకిదె మా వందనములు. 19

ఎల్ల దిశాముఖంబుల జయించినకాము సశౌర్య గర్వమున్
జల్లపడంగ గెల్చియడచందగువాఁడవు వీర! నీవె కా
పెల్లగుకొండ శృంగముల వ్రీల్చెడిమత్త గజేంద్రదర్పమున్
చెల్లఁగ నీకగెల్చుటకు సింహము తక్కమఱొండు జాలునే 20

భువనములందు ద్వేషములఁ బుట్టెడి సర్వవిధాల తాపమున్
ప్రవికలమున్ బొనర్చి యడపన్ శరణిచ్చెడు పుణ్యరాశి! వెస్
దవదహనంబు శాంతిలనొనర్చుట కొక్కపయోదమే క్షమం
బవు నిదితక్క వేఱొకటెద్దైనను శాంతిలఁజేయగల్గునే 21

క్షితిలో మోహపుటంధకారతతిచే క్షీణించు లోకాలకున్
మతి గల్గించి ప్రబోధముల్ సలుపగన్ శక్తుండ వీవేగదా

క్షితిలోకుండగు చక్రవాకహితమున్ గావించు సూర్యుండె గా
క తతిమ్మాత్రమెవి పద్మసంఘములకున్ గల్గించు నానందమున్ 22

ఎల్ల జనులయాజ్ఞానము లెండఁగొట్టి
జాలువాఁడవొకండవె తేజస్విరాజ!
కల్పముల మెదబడవాగ్ని గాకయింక
నేది సాగరంబులను నెండింపఁ గలదు. 23

కడయెతేని సంసార సాగరము నిట్టి
యెల్లలోకాల దాటింప నీవతగుదు
క్షమను నాదివరాహంబుగాక యేది
పృథివి నద్ధినుండి సముద్ధరింపఁగలదు. 24

అని సురలిట్లనేకముగ నాదరమొప్పఁ స్తుతింపు స్తోత్రముల్
విని దరహాస వక్త్రుఁడయి వేగ ప్రసన్న హృదంబుజంబుతోఁ
గని తుషితాధి నాథుఁడిటు క్రమ్మఱఁ బల్కె గభీరమేఘ గ
ర్జన మృదుమంధరాన మధురాక్షర దీధితు లుల్లసిల్లగన్॥ 25

ఓదేవేంద్రప్రముఖులైన దిక్పాలులారా! మీరందఱు ఆదరముతో వచ్చిన పనియేమి ఏదియేని నావలనఁ బనికలిగిన ఈ స్తుతి వాక్యములింకఁ జాలించి వచ్చినపని తెలుపుఁడు అని తుషితాధి నాథుండు పలుక, వారందఱు ప్రసన్నచిత్తులయి వినయనమ్రములైన పూర్వ కాయంబులువంగునట్లు మొకరిల్లి "దేవాదిదేవా! జగంబు వ్యామోహమునమున్గిన జగంబుఁ బ్రబోధింపనిది సముచితమైన సమయము" అని మా బుద్ధికిందోఁచుటయు విన్నవింప వచ్చితి మనివారు విన్నవించుటయు విని యదిపఁ ఇఁకెన్నండు నిట్టి కోర్కెవిని యెఱుంగను అని తలఁచి యర్హంబగు కాలంబెది, దేశంబెదియని యొక క్షణంబు ధ్యానస్తిమిత లోచనుండైయుండి అదియంతయు నిశ్చయించుకొని గుణఖనియైన ప్రథిత వృత్తశీలంబులుగల, యాదేవదేవుండు మరల వారితో నిట్లనియె. "నేను శుద్ధోదనునికి సుతుఁడనై సత్యముగ మూఁడులోకములకుఁ ప్రబోధము గలిగింతును. అంగములతో, ధనములతోఁ ప్రాణములతో నిదియే పూర్వము ప్రార్థింపఁబడి యగణ్యపుణ్య నిచయయంబులుగల బుద్ధజన్మను

పొందఁగలను, అని సత్యసంధుఁడును పరులకు హితముఁగూర్పఁ బరాయణుండయినవాఁడును ప్రజ్ఞాదిపారమ్యనిష్ఠుండునగు నాదేవదేవుండు పలుక ప్రముదితమనస్కులయి మేనియంగంబులందంతటఁ బులకాంకురములునిండ నుత్ఫుల్లలోచనులై యా దేవగణంబులు యథేచ్ఛం దమ తమ లోకంబులకుం జనిరి.

ఇటులన్ గొన్నిదినంబులన్ దివిని దేవేశుండు తానుండి యు
త్కటమైనట్టి వ్రతంబులన్ గనుచుఁదీర్థాలెన్నొ సేవించుచున్
స్ఫుటభక్తిన్ తపముల్ సలుపు నాభూకాంతునర్ధాంగిదా
పటు గర్భంబునుజొచ్చె లోకముల గర్భక్లేశముల్ పాపఁగన్. 26

ఇది

రెండవయాశ్వాసము

బుద్ధ భగవానుని చరిత్ర

మూఁడవ యాశ్వాసము

మాయాదేవి గర్భము తాల్చుట

అంత పవిత్రురాలైన యా రాజుపట్టమహిషి గర్భము సమాధియుక్తమైన విద్య ఫలించినట్లు ఫలించెను.

పిదప శాక్యవంశజుల కభ్యుదయ మొదవ
సఖియల నయనాలకు వికాస మ్మొసఁగ
సత్పురుష మానసముల కాశ్వాసనముగ
నృపతియర్ధాంగి గర్భదౌహృద ముదాల్చె. 1

ఆమె గర్భము ధరించుటకుఁ బూర్వము కలలో ఒక తెల్లని యేనుఁగు ఉత్తరాషాఢనక్షత్రమున తన శరీరమునఁ బ్రవేశించుచున్నట్లు చూచెను, కాని ఆమెకందుచే నేమాత్రము కష్టము కలుగలేదు. ఆమె గర్భవతియగుటయు

అలరియు వృద్ధిపొందెనదు మంతమునన్ భ్రమరాలు వ్రాలు నా
జలజములట్లవై యురసిజంబులు భాసిలె, స్తబ్ధదృష్టిలోఁ
బొలుపగు రాజ్ఞినిన్ జెలిమిబోటులు నూహలుచేసి యంతనం
బులఁ గనుచుండ గర్భమది పొల్చె జగంబుల సంతసంబుతో 2

మునులకుఁగూడ మాన్యుఁడయి పొల్చుచునుండిన బోధిసత్త్వుఁడా
తనుతరగాత్రి గర్భము నుదంబునఁ జొచ్చి వెలుంగమనస్సుకంటెఁగూ
డను బహుసూక్ష్మమై నగు పదంతికి మధ్యము గర్భధారణన్
గనుటఁ బ్రమోదమట్టులను గాంచెను వృద్ధి క్రమక్రమంబుగన్. 3

మహితమూర్తి గల్గు మహిషిమధ్యభాగ
మెట్టులెట్లు ప్రవృద్ధమై యెదుగుచుండె
అట్టులట్టులె పుత్రులు పుట్టుచుండు
నెంతొ చికిత్సిన నృపుమేను వృద్ధిపొందె. 4

నవశుల ముఖాలతోపాటు సరసిజాక్షి
నళినముఖోలు చనుమొనల్ నల్లఁబడియె
ప్రభువు కీర్తిమండలముతోపాటు మిగుల
వీస్తగర్భాలస ముఖంబు తెల్లఁబడియె. 5

వివిధమైన యౌషధి విద్యఁ బెద్దలైన
వైద్యులో గర్భగత పుత్రపాలనంబు
చేసి, రదె స్మరాపాయంబుచేతఁ గుందు
మూఁడులోకాల పాలనంబుగఁ దనర్చె. 6

ఇంద్రతుల్య లక్ష్మిగల రాజేంద్రుఁడపుడు
ప్రకట గర్భభారముగల పట్టమహిషి
కన్యయానురూపత శుభమౌ ముహూర్త
మందుఁ బుంసవ నాదికృత్యములు జరపె. 7

పుత్రజన్మము

ఇట్లు దేవసముఁడగు శుద్ధోదనునిరాణి మాయాదేవి తనగర్భమందు వంశలక్ష్మినిధరించి శ్రమ శోకము మాయలనుండియు ముక్తురాలయి పరిశుద్ధమయిన పావన వనమందుండఁగోరి ధ్యానమునకు యోగ్యమైన యేకాంతవనమందలి యిచ్చుచేఁ బలురకములైన చెట్లతోనిండిన చైత్రరథమువలె సుందరమైన లుంబినియను వనమునందుండఁ గోరి యామె శుద్ధోదనునితోఁజెప్పెను రాజును కుతూహలముపొంగ నానందముతో ఆమె యందలి ధార్మికత్వమును ఉత్తమాశయముగానెంచి యామెను ప్రసన్నురాలిని చేయు తలంపుతోడనేగాని విహరించుతలంపునంగాక యా సుందర వనమునకు ఆమెను బంపెను ఆమెయును శ్రీమంతమయిన యా వనమందు ప్రసూతిసమయమును నిరీక్షించుచు నీలిచాందినితో నందమైన పానుపునందు నారీసహస్రములు అభినందించుచుండ శయనించియుండెను అంత ప్రసన్న

మైన పుష్యానక్షత్రమునాఁడు భద్రమైన ముహూర్తమున వ్రతములచే సంస్కృతురాలయిన యామెగర్భమునుండి సహస్రభానుని ప్రభాతవేళవలె శీతరశ్మిని ప్రదోషవేళవలె భువనైకనేత్రుఁడైన కుమారుని ఆరాజపట్ట మహిషి ఏమాత్రము కష్టముగాని వ్యాధినిగాని లేకుండఁగనెను. జంఘ నుండి ఔర్వుండువలె హస్తమునుండి పృథువువలె ప్రశస్త మస్తకమునుండి యింద్రసముఁడయిన మాంధాతవలె గర్భమునుండి కక్షీవంతుం డునువలె * ఆమెపార్శ్వమునుండి యుత్తముఁడైన కుమారుఁడు జన్మించెను. క్రమముగా నాళాలుండు ఆవిధముగ గర్భమునుండి వెడలి అయోనిజుఁ డయి యాకసమునుండి యూడిపడినవాఁడువలెనై యనేకకల్పములనుండి భావించినయాత్మ గలిగి మూఢత్వముదాటి జ్ఞానియై పొసగఁజెను.

అంత వికాసముం బరిమళాదృతిమించుచు నైదురఁగులన్
వింతయి యెంతో యచ్చెరువు నింపెడి తామరపూల తోటల
త్యంతము కప్పివైన కమలాకరపంక్తులు కానఁబడియుఁగే
రింతల బాలకుండు విహరించుటకుంబలె భూమి భాసిలెన్. 8

కొమ్మలు రెమ్మలున్ జివురుఁ గొమ్మల గొంజివురాకు రెప్పలన్
గుమ్మన సౌరభమ్మెగయ గుప్పెడు తామరపూల బార్లు నే
త్రమ్ములఁజేసి పల్తెరు లతావళు భూములు పుత్రజన్మకా
లమ్మునఁ జూచి మోదమున రంజిలి యెంతయునొప్పె నమ్యెడన్ 9

ఈయాకాశమున దమాజనన మట్టి బుద్ధబీజ ములున్
ఏయేవేళము నందు నుండవనుచున్ మట్టిలో కాఁకున్
జేయల్లార్చుచు స్పష్టమౌటు ప్రదర్శించెన్. భువి గూడ నీ
యాకాశమును బి పద్మములయి, బయ్యెన్ మహాపూర్వమై 10

---

* శ్రీరాముడు పుట్టినప్పుడువలె శ్రీకృష్ణుఁడు పుట్టినప్పుడువలె బుద్ధుడు పుట్టినపుడును అతిలౌకిక మహిమలు జని చినని చెప్పుట వచ్చుచు పరిపాటి. మహామాయ పుట్టినిల్లు దేవదహ పట్టనమునకుఁబోవుచుండగా మార్గమునలుంబి నీవన శాలవనములో బుద్ధుఁడు పుట్టినట్లు బౌద్ధగ్రంథములు చెప్పుచున్నవి

ఈ సిద్ధార్థు మహోపదేశములచే నీజీవలోకాళి కెం
తో సత్యంబుగ సంసృతి వ్యథల తంతుల్ వోవ నిర్వాణ మిం
దే సంప్రాప్తమయినయప్డు నరకాగ్నిజ్వాలతో నేమి యం
చా సర్వంబగు ఘోరమైన నరకాలం దెన్ సునిర్వాణమున్ 11

కొండ నడయాడు నట్టుల గురువులైన
యూ మహాత్మ గభీరమౌ యడుగు లూన
సైపనిదటు విశ్వంభర సత్వరంబ
యొదలు గిరిబంధములతోఁ జలించిపోయె 12

తాటికాయల యంతేసి నీటిజలలు
నేలఁజీలుచుకొని వేగ నింగికెగిరె
అట్టి పుణ్యాత్మునికి భక్తి నంజలింప,
గదలు శేషవశ్యాహిలోకములు వోలె 14

ఎల్లెడ విస్తరిల్లి ప్రవహించెడి యాకస గంగసీల్కటుల్
తెల్లని వౌమునాయసఘు చేటల దేజిన కీర్తిపూరముల్
పెల్లుగ పొంగిపొర్లి తెలివెల్లలు కొల్లగ వేసెనో యనన్
ఎల్ల దిశాంతభాగములు నిపయుస్వచ్ఛములయ్యె నెంతయున్ 15

మునులకు నిర్వాణంపు ఘువిఁ బుట్టె నౌహో యనిసర్వలోకపుం
జనులకుఁ దెల్పఁ దామరిగి చాటివచించెడినో యనన్ మహా
ఘనముగ దుంధుభుల్ మొరసెఁ గాహళలెచ్చెను శంఖముల్ ధ్వనిం
చెను తమయంత మద్దెలలు చెప్పెను మంగళ వాద్యముల్ తగెన్ 16

ఆ మహానుభావు నభిషేకము జేయఁ
గడఁగివోలె తల్లిగట్టులెల్ల
దాటిపొర్లి వార్ధి తరంగలు పైపైకి
పొంగివచ్చె మిగుల మోద మెసఁగ, 17

మేరువు చలి చియచలమన్ పేరుఁ బాసె
ఉదధి స్థలియుఁ చి విడిచె క్షారోదకాఖ్య

నదులు స్తిమితమై తగి స్రవంత్యాఖ్య విడిచె
స్థిరయనెడి పేరు భూమి త్యజించి కదలె॥ 15

Acc No 656

బహుళ మృదంగాది వాద్యవిశేషంబులు
దిగ్గుహాంతరముల బిగ్గ మ్రోగె
ఆనంద నృత్యాల యధిక భ్రమణముల
భువి కదలి కదల్ప భూధరముల
ఒండొరు రాపిళ్ళ మెండుగ తెగిపోయి
సరులు చుక్కలయాకసముల చేసె
చల్లిన గంధాల పొళ్ళు బుక్కాలును
సింగారపున్ ముగ్గు హంగులలరె
ఒండొరుల భూషలల్లాడి యూగిపోయె
శిరముల మణులు పడి చెల్ల చెదరులయ్యె
మూఁడులోకాలఁదనయు జన్మోత్సవముల
శ్రీలు నేకపట్టణమునఁ బోలెఁ గ్రాలె॥ 16

పుత్రజన్మోత్సవ వర్ణన

ఆ బాలుఁడు శరీరకాంతిచేతను ధైర్యముచేతను భూమిపయి నవతరించిన సూర్యుఁడువలె మిగులదీప్తుల వెదఁజల్లుచున్నను చంద్రుఁడువలెఁ జూడఁబడుచు నందఱ నేత్రముల నాకర్షించెను. అభినవ గర్భచ్ఛాయచేఁ బాటలమైన రంగుగల సుతునిచే నాతని మాత నవోదయరక్తిమ గలరూపంబుగల సుధాకరునిచేత నుదయవేళవలె మిగులఁ బ్రకాశించెను.

మేలిమిబంగరుద్యుతిగల మేనిచేతఁ
బురిటిశయ్యకుఁ జుట్టును బరగియుండి
అపుడె నడిరేయి దీపములాత్మకాంతి
పోవనుదయతారకలట్లు పొదలుచుండె॥ 17

అంత నాబాలుఁడు సప్తర్షి నక్షత్రములువలె గంభీరమైన ఏడడుగులు వైచెను. బోధకొఱకు జగత్తుల కళ్యాణమునకై ఈ నా పుట్టుకైనది యని సింహమువంటి గతిగలిగి పుత్రుడు పలికెను. ఆకాశమునుండి చంద్రకిరణముల ఒకటి చల్లనై రెండవది వెచ్చనయి రెండు జలధారలు అతని శిరస్సుపైని

పడెను. అందాలీను చాందని క్రింద గరుడపచ్చలుదాపిన బంగరుపానుపు పయిఁబరుండిన యాశిశువును బంగరుపద్మంబులుదాల్చిన యక్షులు పరివేష్టించి సేవించిరి. అదృశ్యులై యుండి దేవతలు ఆశిశువు ప్రభావంబుచూచి తలలు వంచి శ్వేతచ్ఛత్రము నాకాశమునఁబట్టి నీవు బుద్ధత్వమునుపొందెదవుగాక యని ఆశీస్సులిచ్చిరి. ఇదివఱలో గడచిన బుద్ధులను సేవించిన మహానాగములు ధర్మమునందలితృష్ణతో పైని వీవనలువైచుచు అచ్చెరువుగలచూపుల ప్రసరింపఁజేయుచు మందారపుష్పంబుల గురిపించినవి. దేవతలభినందించిరి ఆశిశువు జన్మసమయమున భూధరములనెడి మేకులచే బిగింపఁబడియు వాయువుచేఁ గొట్టఁబడిన నౌకవలె భూమి చలించెను. చందన సువాసనలు గలిగి నీలికలువలగల వర్షముకలిగెను.

దిశలును బ్రశాంతిగనె హాయి విసరె గాలి
భానుఁడును బూర్వమునకంటె భాసఁజిమ్మె
వాయువు దివ్యవస్త్రాలఁ బఱచి చిమ్మె
అగ్నులును ప్రసన్నమగుచు నలరెనపుడు॥ 18

నివాసభూమికి ఉత్తర పూర్వదిశయందు స్వచ్ఛజలముతో నిండిన నూయియొక్కటి తనంతనె ప్రకటమయ్యెను తీర్థంబులందువలె అంతఃపుర స్త్రీలు అక్కడ ఆశ్చర్యముతో నిండి ఆశ్చర్యకర కర్మలాచరించిరి ఆ బాలుని దర్శనమునకై దివ్యులును ధర్మార్థులు నగువారు అరుదెంచిరి. చెట్లుగూడ వేడుకతో అకాలమగు నాకాలమునఁబూవులువల్లెను. పరస్పరము సహజద్వేషముగల జంతులు ఒకచోటఁజేరి స్నేహముతో మెలఁగినవి మానవజాతిలోనున్న రోగములు మాయమయ్యెను. మృగములు పక్షులును మౌనము వహించినవి ఆకాశమున దేవతలును దుందుభులు మ్రోగించిరి ఒక కామదేవుఁడు తక్కఁ దక్కిన దేవతలందఱును సంతోషమున నోలలాడిరి. ఆతనిజన్మ జగన్మోక్షమునకగునని ప్రపంచమంతయునుల్లసిల్లెను.

అట్టి యత్యద్భుతంబైన యాత్మతనయు
జన్మవార్త నంతిపురంపు జనులు చెప్ప
క్షితిపుఁడానందమున సొమ్మసిల్లి స్తిమితుఁ
డగుచు నేమి చేయవలెనో యరయఁడయ్యె॥ 19

పార్థివుఁడు రాజీ ఆనందపరవశులయి
కరము నానంద బాష్పముల్ వరిసిరపుడు
నృపతియప్పుడు తనకున్న దెల్లనిచ్చె
ఏది దానమీవలయునో యెఱుఁగకయును॥ 20

తల్లియొడిలోఁ బరుండి భాసిల్లుచున్న
తనయునిన్ రాజు శుభముహూర్తంబునందు
తెప్పపాటు వేయక చూచెఁ బ్రీతితోడ
వాహినితటాన హంసబాలంబునట్లు॥ 21

తనయు ముఖచంద్రుఁగను గొన తహతహపడి
రాజు నేత్రములె తనివితీఱక యె తెఱవ
ఒడలు పులకింప నానంద మొంది రాలు
బాష్పములు చూడనీయవు బాలునతని॥ 22

తల్లి పాత్రావు నా చిన్ని తనయు మోము
అధిక సౌందర్య దీప్తుల కాటపట్టు
దానియందాలు కన్గొనఁ ద్రావఁగోరు
నృపతి చివరకెట్టులో చూచి తృప్తిచెందె॥ 23

పుత్రుని గుణములను బ్రాహ్మణులు వర్ణించుట

ఇట్టి యద్భుతగుణములు కల పుత్త్రిని బ్రాహ్మణులుచూచి యిట్లనిరి ఇట్టి బాలునివలన మీ వంశము వర్ధిల్లఁగలదు. ఈతండు దుఃఖమున మునిగిన లోకముల నుద్ధరించును ఈతండే గనుక సామ్రాజ్యమున నిచ్చుగలవాఁడేని గ్రహములలో సూర్యుఁడువోలె సమస్తభూమిలోని రాజులకు రాజయి చక్రవర్తి కాఁగలఁడు మోక్షమందిచ్చు గలవాఁడేని తన జ్ఞాన సత్యముల ద్వారా సమస్త సంప్రదాయముల జయించి సర్పములలో నాగరాజయిన శేషువలెఁ బ్రకాశింపఁగలఁడు ధాతువులలో బంగారమువలె, పర్వతములలో మేరుపర్వతమువోలె, జలాశయములలో సాగరంబుకరణి, గ్రహంబులలో చంద్రునివిధమున, అగ్నులలో సూర్యుని వలె మానవులలో నితఁడు శ్రేష్ఠుఁడు. ఈ బాలుఁడు కనులు తెప్పపాటు లెఱుఁగక ప్రకాశించుచున్నాఁడు విశాలములు నిర్మలములు స్నిగ్ధములు

నైన యీతని లోచనములు సమస్తమును జూడగలవు అనివిన్నవింప "ఈతని గుణములు పూర్వపు మహాత్ములయందు మాత్రము లేవా? ఈతనిలోగల విలక్షణమేమి" అనుచుయు నా బ్రాహ్మణులిట్లనిరి "ఓరాజా! వినుము రాజుల బుద్ధి, కర్మ, కీర్తిజ్ఞానముల విషయములో ముందువెనుక లనుసంగతిలేదు వినుము ఇందుఁగొన్ని దృష్టాంతములు చెప్పెదము వంశకరులైన భృగువు, అంగిరుఁడు అనుమహర్షులు రచింపని రాజ్యనీతి శాస్త్రములను వారి పుత్రులు శుక్రుఁడు బృహస్పతియును రచింపరే సారస్వతుండు నష్టమైనవేదమును వ్యక్తపఱచఁడే పూర్వులు దర్శింపక వసిష్ఠుఁడుచేయని వేదవిభాగమును వ్యాసుఁడు చేయఁడే చ్యవనుఁడు గూర్పకపోఁగా మొట్టమొదలుగా వాల్మీకి లౌకికవాఙ్మయమున శ్లోకమును సృజింపలేదా? అత్రికూర్పని చికిత్సాశాస్త్రమును ఆత్రేయుఁడు గూర్పఁడె కుశికుఁడుపొందని బ్రహ్మర్షిత్వమును గాధిసుతుఁడు విశ్వామిత్రుఁడు పొందలేదె. ఐక్ష్వాకులు బంధింపని సముద్రవేలను సగరుఁడు నియమించి బంధింపలేదె యోగవిధిలో ద్విజులు పొందని యాచార్యత్వమును జనకుఁడు పొందలేదె. శూరాదులు చేయని విఖ్యాతకర్మలు శౌరిచేయలేదె కనుక వయస్సుగాని వంశముగాని ముందు వెనుకలుగాని శ్రేష్ఠత్వమును పొందనేరవు పూర్వపురాజులుగాని ఋషులుగాని చేయనివి వారిపుత్రులు తరువాతివారు గావించిరిగదా" అని బ్రాహ్మణులు విన్నవింపఁగా ఆశుద్ధోదనుఁడు ప్రహర్షోత్ఫుల్లలోచనుఁడై ఆద్విజసత్తములకు ధనాదులిచ్చి సత్కరించి తమ తమ గృహంబులకుఁ బంపెను అంత నొకదినంబున —

అసితఋషి వచ్చి రాకొమరుఁడు బుద్ధుఁడగునని చెప్పుట

సచ్ఛకునముల వేఁదపశ్శక్తిచేఁ
ధరణిశువు జన్మ జన్మాంతరములు మఁ
దెలిసి సద్ధర్మమందలి తృష్ణచేత
వచ్చె నసితుఁడన్ ఋషి రాజభవనమునకు 24

బ్రహ్మవర్చస్సుచేఁ దపోబలముచేత
వఱలు నా బ్రహ్మవేత్తను బ్రహ్మవిధుఁడు
రాజగురువు గౌరవము మర్యాదమీఱ
పృథ్వీపతి భవనంబు ప్రవేశపెట్టె. 52

అంత నసిత ఋషి నృపతి యంతిపురము
చొచ్చి యాసుతజన్మకు మెచ్చిమదిని
సంతసిల్లి తపోభరమున జరనుజిక్కు
మేనిచే పనంబకు రాజుమేడదరిసె॥ 26

అవలన్ భూపతి మౌని నాసనమునం దాసీనుఁగావించి భ
క్తివినమ్రుండయి పాద్యమర్ఘ్యమిడి ముంగేల్మోడ్చి యర్చించి ధ
ర్మ్యవిధిన్ సర్వవిధోపచారముల సంభావించి పూర్వమ్ము మా
న్యా వసిష్ఠున్గని యంతి దేవుఁడయిలన్ గావించె విజ్ఞాపనన్॥ 27

"ఈవు ననుఁజూడ వచ్చితి విందువలన
ధన్యుఁడనునైతి వంశమున్ ధన్యమయ్యె
ఏమొనర్తు నాజ్ఞాపింపుమిపుడు సౌమ్య
శిష్యుఁడను నను విశ్వసింపవయ్య"॥ 28

అని రాజేంద్రుఁడు విన్నవింప నసితుండాశీస్సులందించి ఋ
షినె, నాశ్చర్య విశాల ఫుల్లనయనుండై "నినున్ బోల్ మహా
త్ముని యందియ్యది యెల్లమేలు, ప్రియధర్మున్ త్యాగినాతిథ్య ప్ర
ష్ఠుని నిన్నున్ గులమున్ బలంబు వయస్సుం బోధంబుచేరెన్ దగన్॥ 29

అయితె రాజర్షులెల్లరు వెంతొ సూక్ష్మ
మైన ధర్మముచే, ధనార్జనంబు
చేసి విధియుక్తిదానముల్ చేయుచుండి
ధృతిఁ దపోధనుల్ విభవ దరిద్రులయిరి॥ 30

ఏను వచ్చిన పనియేమొ యిపుడె చెపుదు
దానివిని పొందుమానందమో నరేంద్ర!
ఇనుని పథి దివ్యవాణిని వినితి. జగతి
బోధకై నీకుఁ గొమరుండు పుట్టెననుచు॥ 31

అనియసితమహర్షి పలుకులువిని ప్రమోదమునఁ బొంగిపొర్లు నడకతో
నా నరేంద్రుఁడు ధాత్రియంకమందున్న కుమారుని ఆ తపోధనునికిఁ

జూచెను. అప్పుడు ఆబాలకుని పాదములందున్న చక్రరేఖలను బ్రేక్షి యందుకు కాలువేళులందును గలవలలవంటి రేఖలను దట్టమైన వెండ్రుకలుగల కనుబొమ్మలను ఏనుంగునకుంబోలిన యతని వస్తికోశములనుజూచి యా మహర్షి విస్మయమొంది దేవియొడియందలి యత్రిపుత్రునివలె ధాత్రియొడి లోని యాబాలునిజూచి కనుబొమ్మలు మాటిమాటికి జలింపం బైకిం బొంగి పొర్లివచ్చు కన్నీటితో వేడిగనిట్టూర్చి త్రిదివంబుపయికి మోమిడియుండెను అట్లు కన్నీటిచేతం దడిసిన కన్నులుగల యసితమహర్షినిజూచి యానృపతి తన తనయునిమీంది స్నేహమునం గంపించి గద్గదకంఠుండై బాష్పములచే బొంగురువోయిన కంఠముతోం బ్రాంజలియయి వంగిన యంగములతో ఆ మహర్షితో నిట్లనెను. ఈనాకుమారుని శరీరము దేవతల శరీరముకంటె స్వల్పమె యంతరము గలదిగదా ఈ తనిజన్మమును అనేకాద్భుతములతోం గూడియుండి దీప్తిగలదిగదా వీనిభవిష్యత్తు ఉత్తమమై యుండునని తమరె గదా యంటిరి. అట్టిది ఓధీర! మీరెందులకుం గంటం దడిపెట్టితిరి. ఓయి భగవానుండా! యీకుమారుండు దీర్ఘాయువ్మంతయియుండునుగదా! నాకీతండు శోకంబుకొఱకుం బుట్టడుగదే ఎటులైనను నాకీతండు జన్నినీళ్ళు వదలును గదా. వీండు వదలిననీళ్లు త్రాగుటకింకను నాకుం గాలము రాలేదుగదే, నా యశోనిధానము క్షయముగాక యుండెనె నావంశీయుని చేతిలో రాజ్యము ధ్రువమై యుండునుగదా. నేను గాఢనిద్రచెందినను పుత్రునియందు నిమేషములేని కన్నొకటియైనను గలిగి తెఱచుకొని పరలోకమును సుఖముగాం జేరుదునుగదే నాయీ వంశాంకురము విచ్చకుండనె యెండిపోవునా! శీఘ్రమె తమరు వచింపుండు తమసుతులందు బంధువుల కెంతటిప్రేమ యుండునో తమకుం దెలియనిది కాదుగదా అని రాజుకొడుకునకు అనిష్టమేదైనం గలుగునేమోయని శంకచే గ్రుచ్చిగ్రుచ్చి యడుగుచుండ నపుడు ఆముని యిట్లు పలికెను

"శిశువున కనిష్టమగు నని చింతం జెంద
నన్నుగూర్చిన చిం చే ఖిన్నుండైతి
నులువుకాని జన్మక్షయ సూక్ష్మబోధ
నితండు చేయుదాంక బ్రతుకనిందు నేను॥ 32

క్షమ సామ్రాజ్యమువీడి భోగములతోఁ గాంక్షన్ విసర్జించి శ్రీ
ప్రమయౌ యత్నముచేసి తత్త్వముల పారంబొంది మోహాంధకా
రముఁ బాప భువనాల జ్ఞానమయ సూర్యజ్యోతి వెల్గించి యు
త్తమబాలుండితఁడే జగంబులకు బోధల్ సేయు నిర్వాణమున్॥ 33

తరుణ వ్యాధుల ప్రోవు పెన్నురుగు, వార్ధక్యంపుఁ గల్లోలముల్
మరణో గ్రంపు దురంతవేగములు పర్వన్ నిండు సంసార దు
ర్భర దుఃఖాంబుధి పారమున్ గనఁగ సర్వంబైన లోకంబులన్
దరియింపఁగల జ్ఞాననౌక నడపన్ దాఁ బూనుఁ బుత్రాగ్రణియై॥ 34

నిశితప్రజ్ఞలు వీడ్చు సుస్థిరపు నచ్ఛీలాలు ప్రాకారముల్
ప్రకరమంబైనవ్రతాలు చక్రవలు సంప్రజ్ఞానసమాధుల్ స్వామా
ననవిశ్రాంతినిగూర్చు శీతలములుగాన్ భాసిల్లు ధర్మంపు స్వ
చ్ఛపరస్సుల్ గను జీవలోకము సతృష్ణన్ బావిరాఁ ద్రిదివయుఁ॥ 35

పథి తప్పువారికీవరి విషయాటవి
భ్రాంతులకును మోక్షపదము చూప్పి
గ్రీష్మాలమున్ను వర్షించిఁతును రాగ
దగ్ధుల ధార్మికోదకము కురియు
వేల దీపంబులు వోలెను మోహాంధ
జనులకు జ్ఞానతేజస్సులొసగు
పాశబద్ధులఁ గరవాలమువోలెను
తృష్ణార్గలముల భేదించివైచు
బాలుఁడితఁడు పెద్దవాడైనవిమ్మట
బద్ధ సర్వలోక పాశములను
త్రెంచు నింకనెవఁడు వీని ధార్మికబోధ
వినఁడొ వాఁడె శోచ్యుఁడని యెఱుంగు॥ 36

మఱియు నిట్టి గుణసాగరుని బోధవినక ధ్యానము ప్రాప్తించినను నేనుఅకృతార్థుండనై ఇతని ధర్మంబులను విననికారణముచేత స్వర్గవాసము కూడ విపత్తుగానే నేను భావింతును" అనియిట్లు అసితమహర్షి వచింపఁగావిని

యా శుద్ధోదనుఁడు సంతోషముపొంది నాకుమారుఁడిట్టి గుణసంపన్నుఁడుగదా నాకంటె నితఁడు సారవంతుఁడుగాదే అని సంతసిల్లెను కాని యాబాలుఁడు బుషులమార్గమునఁ జరించుననిమాత్రమే యతని హృదయము చింతితమయ్యెను. నిశ్చయముగా రాజు ధర్మప్రియుఁడుకాకపోలేదుగాని అతనివల్ల వంశము నశించునేమొ యనిమాత్రము భయపడదొడంగెను. పిదప అసిత మహర్షి యిట్లుతత్త్వమును కొడుకునిగురించి చింతించు రాజునకు నివేదించి తన తమ్మునికొడుకును బుద్ధత్వమును పొందినపిదప నితనితో బోధనలను వినమని నియోగించి లోకులు చూచుచుండ వాయుమార్గమున వచ్చినట్లు వెడలిపోయెను.

[illegible]

మూడవ ఆఖ్యానము

—(౦)—

బుద్ధ భగవానుని చరిత్ర

నాల్గవ యాశ్వాసము

రాకొమరుని జన్మవేళ సర్వార్థములు సిద్ధిపొందుట

క్రమత శిశు జాతకర్మాదికము లుదార
రీతిని బురోహితునిచేఁ జరిపియు రాజు
లోకముల బ్రశస్తిగాంచి లోకములను
అన్యులొందని యానంద మాతఁడొందె ౧

తదుపరి మేఘునిచే నభస్స్థలి విధాన
నిగనిగని నూత్న చంద్రుచే నిశియపోలె
ఈ మహా శిశువుచేత నటువి చెలువ మొనఁగ
ఆ తనయుచేత సంతతి యలరి వెలిఁగె. ౨

పిదప ఆ రాజు పదిదినములు గడచినపిదప ద్విజులకు వేలకొలది హేమశృంగంబులు గల యావులను దానముచేసి యా లుంబిని వనమునుండి పురము ప్రవేశింపఁ దలఁచి ఏనుఁగు దంతములచేఁత దీర్చఁబడిన పల్లకిని తెప్పించి తెల్ల తెల్లని పువ్వులతో నలంకరింపఁజేసి మణిదీపంబులు వెలుగుచుండ సమస్త దేవతలకు నమస్కరించి మాయాదేవి ప్రియసుతుదేఁ నాపల్లకిని అధిరోహింపఁజేసి అమాత్య పౌరవృద్ధ సంఘంబులతో దివమును అమరపతి వలె తన పురమును ప్రవేశించి, షడాననునిచే నీశ్వరుండువలె నలకూబరునిచేఁ గుబేరుండువలె అలకాపురంబుఁబోని కపిలవస్తు పురమును జొచ్చెను.

జన్మరోగ జరామృత్యు సకల దుఃఖ
నాశకుండగు బాలు జన్మంబు మొదలు

ఉదక వేగాలచేతను నుదధివోలె
దినదినము గజాశ్వా నశి వృద్ధియుఁ దనర్చె॥ 3

అపుడు నృపతి కోశాగారమందు మిగుల
ధనము రత్నాలు బంగారు గనులు మీఱి
నిండియుండెను కోర్కెకేనియు దొరకని
భాగ్యముల నొప్పెను గపిలవస్తుపురము॥ 4

పద్మ సమమౌ గంజేంద్రాల వలననైన
హిమనగములోని మత్తగజేంద్రము లెవి
నృపతి మండలమునకు రప్పింప లేమొ
అవ్వి నేడు యత్నములేకె ప్రాప్తమయ్యె॥ 5

రక రకపు టంకముల చిహ్నాలను దనర్చి
మేలి బంగారు నగలొప్పు జాలువ్రేల
తగిన గుత్తాల మైత్రిచే ధనముచేత
లబ్ధమై యాపురినినుండి లక్ష్మిగూర్చె॥ 6

అతని రాజ్యాన నప్పుడు నావులన్ని
పుష్టి తుష్టి గలిగి స్వేచ్ఛముగ నగుచు
ఎత్తయిన దూద నిటయు గంతిడుమనుండ
కుంభముల్కొద్ది పాలిచ్చు కొమదుమిగిలె॥ 7

అపుడు శత్రులు తటస్థులయిరి మిగుల
కాఁకతటస్థులో సఖులైరి యింక సఖులో
కరము హితులైరి రెండు పక్షములవారె
యలరి నారింక పరపక్షమైతె లేదు॥ 8

మందననంబు మధురమై మసలు నుఱుము
మెఱయు సుంద్రని మెఱపుల మింటి మబ్బు
లొప్పు పిడుగులు లేని వర్షములు దనరి
తగిన వోటులఁ దగువేళఁ దనరెవాన॥ 9

ఘనకృషి శ్రమలేక ఋతువు ననుసరించి
నిండి కాలాల పంటలు పండె మిగుల
ఓషధులు మున్పటివె సారమొప్పి యెంతొ
రసము గలవై సమృద్ధిగఁ బ్రకటమయ్యె॥ 10

అమల సమయాలవలెఁ దను వ్యాధులు లేక
ప్రసవ కాలంబులందును వనితలెల్ల
హాయిగా సులువుగా సుఖం బడర సుతులఁ
గనిరి యెట్టి రోగంబులున్ గానిలేక॥ 11

యతులు తక్క మిగిలిన వా రతిదరిద్రు
లయ్యు నెన్నఁడు నితరుల నడగకుండ్రు
ఎంత తక్కువ ధనమున నెవఁడుగాని
యడుగు వానికీయఁగఁ జాల ననఁడుపురిని॥ 12

నహుషుని సుతుఁడగు యయాతి మహినిబోలె
నితని మహిని బంధుల గౌరవింపనతఁడు
దానమిడని మానవుఁడు వ్రత బుపూన
నతఁ, డనృతభాషి, హింసకుఁడరయఁబడఁడు॥ 13

అలరుఁ దోటల గుళ్ళను నాశ్రమముల
కూపములఁ జలిపందిళ్ళఁ గొలనులందు
వనుల ధర్మకాములయైన వారు ముందె
స్వర్గభువిఁబోలెఁ గర్మలు సలిపినారు॥ 14

కఱవునుండి యల భయ రోగములనుండి
ముక్తులై స్వర్గమునఁ బోలె బొలిచినారు
పతిని సతిగాని పతియును సతినిగాని
ఒండొరుల వ్యతిరేకింపకుండిరచట॥ 15

ఎవఁడు భోగాలకై కామమేనయఁబోడు
కోర్కెంకు ధనంబెవ్వఁడు కూడఁబెట్టఁ

దెవ్వాఁడు ధనంబుకై ధర్మమెంచఁబోఁడు
ధర్మమున నెవండును హింస దలఁచఁడెపుడు॥ 16

చౌర్యములు వైరములును నష్టంబులయ్యె
తమదు రాజ్యాలయులు లేక స్వాస్థమయ్యె
పూర్వమున ననరణ్య భూములును బోలె
పృథివిపతి భూమి క్షేమసుభిక్షమయ్యె॥ 17

అర్కసుతుఁడైన మనువు రాజ్యమునఁబోలె
అట్టి సుతుఁగన్న రాజు రాజ్యమున నపుడు
హర్షముచరించెఁ దాపము లస్తమించె
ధర్మము జ్వలించె కలుషంబు తరలిపోయె॥ 18

నృపతికులసంపదలిటు వర్ధిల్లుచుంట
ప్రజల సర్వార్థములు సిద్ధి పడయుచుండ
క్షితిపుఁడాత్మజున్ సర్వార్థ సిద్ధుఁడనియు
మరియు సిద్ధార్థుఁడనియు నామమునుబెట్టె॥ 19

మాయాదేవి స్వర్గధామముచేరగా కుమారుని గౌతమి పెంచుట

"స్వతనయు ప్రభావంబు దేవర్షి సమము
ఎంత ధన్యురాల" ననుచు నెంచి మదిని
హర్షమును పట్టజాలక యపుడె త్రుటిని
* జననియైన మాయాదేవి స్వర్గమరిగె॥ 20

అవల నమరకల్పుని బాలునతని విన్ని
గౌతమి స్వసుతతో తేడ గనక చూచి
భావమున స్నేహమునఁ దల్లివలెను పెంచి
పెద్దవానిని జేయఁగ శ్రద్ధఁబూనె॥ 21

---

* సిద్ధార్థుఁడు పుట్టిన ఏడవనాడు ప్రజాపతియను గౌతమి యొడిలో నప్పజెప్పి మహామాయ చనిపోయెనని బౌద్ధగ్రంథములు:

ఆంక నుదయించిమించు బాలార్కుఁడట్లు
అనిలుచే వృద్ధిపొందెడి యనలుఁడట్లు
సరస శుక్లపక్షంబునన్ జంద్రుఁడట్లు
క్రమముగా బాలుఁడును వృద్ధిగాంచిమించె॥ 22

వచ్చియును రాని తనయుని పల్కులెటుల
వినుచు భూపతి మానసమునఁ గరంగు
అటుల నచగాయకుల పాటలాటలకును
కవివరుల వాగ్విలాసకున్ గరఁగిపోఁడు॥ 23

రాకొమరుని క్రీడావర్ణన

సహజ పరిమళంబు వెదచల్లుచు సంతత సౌకుమార్యమై
మహితము హృద్యమై తనరుమాన్యుని బాలుని సుందరాస్యమో
మహిళల కేళలందెటుల మాయక నవ్యరసాలు చిందుమన్
సుహితమునై నిరంతరము చోద్యపుఁ దామర పువ్వొ యయ్యెఁగా॥ 24

మణుల మువ్వల గలగలధ్వానులచేత
తండ్రికిని ప్రమోదంబును దనరఁజేసి
తనదు ప్రతిబింబముల మణుస్థలులఁ జూచి
బాలుఁడాడెఁ జిత్రంపైన లీల మెఱయ॥ 25

అప్తులగు మంత్రి సుతులతో నాటలాడి
దుమ్మునక ధూళినాడెఁ బందెమ్ము వేసి
ముందుగాఁ బోవు సంగర భూములందు
మించి విహరింపగా నభ్యసించు నటుల॥ 26

వేరి గంభీరముగ సింహ శిశులఁ గూడి
నృపతిపుత్రుఁడు క్రీడలఁ దేలుచుండి
వేగ నద్భుతంబుగ నాత్మ విక్రమ బు
నేర్పు కొనువాఁడువలె నెగడి యొప్పు॥ 27

మణులగంటల గణగణధ్వానములు వినిన
హర్షమున రాజహంసము లనుసరింప
వానిలోనున్న రాజశబ్దమును సైప
కున్నవాఁడుపోలెను వానిఁ దన్నివైచె॥ 28

గోళ్ళ యంకుశంబుల దెబ్బగొట్టి శిరసు
వదన శబ్దాల బృంహిత ధ్వనులఁ దెగడి
మంగళములచే మదజల మహితుఁడగుచు
బాలుఁడంతటు మదహస్తి లీల జరిపె॥ 29

విచ్చునట్టి సంపెఁగదండ వెలసిదీప్తి
మూపులను జీవజగతికి బ్రాపుమావి
దారకుఁడతండు దీపంబు తీరువెలిగి
తల్లిదండ్రుల దుఃఖాంధతమసుఁబాపు॥ 30

శైశవము దాటు నుపనీతుఁ జలిపి బాలు
నఖిలవిద్యల పరిశీలనార్థమంత
క్షితిపతియుఁ దన తనయుని శీఘ్రముగను
అనఘుఁడాచార్య హస్తాల నప్పఁజెప్పె॥ 31

వేళ కేళ్వారు లుపదేశించెడి సమస్త
విద్యలను సమస్త విధముఁ గళల
మించి బాలుఁడతఁడు మేధావియగుటచే
జలధి జలము మబ్బువలె గ్రహించు॥ 32

వేనికైన సామాన్యము కానిబుద్ధి
కల కుమారుని పాదివిద్యలు వెలుంగ
శారద స్వచ్ఛ గగనవిశాల దేశ
మందు నమృతాంశు కిరణముల యూర్ములట్లు 33

బిట్టు జనముల నానందపెట్టి మించి
తమములను హృదులహరించు తనయువేళ

అమల చంద్రోదయముచే మహాబ్ధియటుల
తనరి లావణ్యకులముగట్లు దాటిపొంగె॥ 34

రవికి ప్రభవోలె బుధునకు ప్రతిభవలె
గుణికి దయవోలె దీపికకు శిఖవోలె
జలధికి సుధవోలె శశికి చంద్రికవోలె
వచ్చిన నవయౌవనశ్రీ సుతునికొదవె॥ 35

యౌవనపు సానపైఁ బెట్టి యలరువిల్తుఁ
డందమొంద మెఱుఁగుపెట్టెనన్నయటుల
అంగములు సులక్షణముల వ్యక్తపఱచి
సంధులన్ విభక్తములయి యెసంగిమీఱె॥ 36

అతని పదముల్ సహజ మనోహరములగుచు
వేలిరేకల యాకుల వెలయు నిరుసు
గలుగు చక్రంపుఁ జిహ్నల నలరిగోళ్ళ
ప్రభల జ్యోత్స్నలచేఁ బద్మవనుల నవ్వె 37

మూఁడు వళుల యలంకారములఁ దనర్చు
నడుము గలుగు శుద్ధోదనుకొడుకు మిగుల
వాసుకి పడగలను చుట్టఁబడిన చుట్లఁ
దనరు మందరగిరివోలెఁ గనఁగఁబడియె॥ 38

ఎటు సమస్తగుణముచే నృపతిసుతుని
యానితంబబింబము పృథువై యెసంగె
అటు లశేషదోషములచే నతనినడుము
కృశము కృశమౌచు శూన్యమై యెసఁగిపోయె॥ 38

చిందు మాగారుజండాల నీలికట్టు
పోతఁదలఁచి పూవిలుతుఁడు ప్రస్ఫుటముగ
త్రవ్వినట్టి గోయివలెను ధరణిపుని
తనయు నాభిహృదము పొంపుఁ దనకులీను॥ 40

పంకజము మధ్యమున నిఱుకపడి శ్రమించు
లక్ష్మికిని నడుమలేకుండుటాగుచోటు
ఇచ్చుటకుఁ బోలెఁ బుణ్యాత్ము నితని బొమ్ము
మధ్యమవి ధ్యాతటు విశాలమైతనర్చె॥ 41

పార్థివకుమారు వక్షః కవాటతటము
వజ్రమట్టులు సారమై వరలుచుండు
జనములు కవాటములు సదనములకు
రక్షకయుగాక శృంగార రచనకిడిరి॥ 43

ప్రజల పాలింప నేర్పునఁ బ్రాజ్ఞుఁడయ్యె
వాని బాహువు భుజగేంద్రు పడగవోలె
శత్రురాజుల దుర్వారశక్తి యగుచు
ముజగములఁ బ్రోచు పరిఘవోలె నుండె॥ 43

వీనిమెడ మనోహర సంనివేశమగుచు
ప్రస్ఫుటములైన రేకలవలన మెఱసె
గాఢమౌ నాదరంబునఁ గౌఁగిలిడిన
లలితకేయూర ముద్రలవ నఁబోలె॥ 44

ముద్దులొలుకు నాతని ముఖాంభోజమునకు
చెంగలువకును జాల విశేషముండె
ప్రథమమొ యచల మగు సరస్వతిని దాల్చు
చివరిదో చంచలమగు లక్ష్మినిధరించు॥ 45

ప్రముఖమగు వాని ముఖగతవాణి పలుకు
మంజు మంజీర శింజాన రంజితంబు
గోళ్ళప్రభ నవ్వు వెన్నెల కొమరుగులుకు
పల్వరుస ముత్తెపు సరంబువలె వెలుంగు॥ 46

వాని రమణీయమగు నాస్య పద్మలక్ష్మి
అతని గండంబు మణిదర్పణావలక్ష్మి

అతని కర్ణపాశము విలాసాఢ్యాడోల
అతనిచూపు లలిత విహారాబ్జ సరసి॥ 47

ముగ్ధమూర్తియౌ నతని కన్బొమ్మ తీవ
కంటిగ్రుడ్డుల ద్యుతిచిందు రెంటియందు
అతని కోదండలీలయె యతను గెలిచి
వశపరచుకొని యెక్కెడు భ్రమరనారి॥ 48

బెడఁగు కనుబొమ్మల నడుమ సుడిని బొలిచి
జ్యోతులొలుకు నాతని వదనోజ్జ్వలాబ్జ
మమృత రశ్మి రేఖయులోన నలరుచున్న
బాలరవి బింబలక్ష్మి లీల మెఱయు॥ 49

కనుబొమల నడిమిసుడిన్ జెన్ను మీఱు
నృపతిసుత ఫాలభాగం బదె తొ మించె
వ్రపకేశుల విఱిగి లోపల నడంగు
ద్విరద దంతాంకురపు మేరుచఱియవోలె॥ 50

అంగరక్తిలేక యంగదంబులులేక
మండనములులేక దండలేక
నలరియు సుతుమేను నభిషేక యోగ్యమై
యౌవనమున మిగుల నందగించె॥ 51

హరిణనేత్రల నానంద పఱచునట్టి
దన్యపురుషులలో మునుపగపడనిది
సహజ భూషలు గలదియై సకలగాత్ర
మందతనికి సముష్టిగ నందమొలికె॥ 52

సురపతి సమప్రభావుఁడౌ క్షోణిపతియు
ప్రథిత విశ్వంభరా భార సహనయోగ్య
భుజుఁడు సుతునికి జల మంత్రపూత రత్న
కుంభ యౌవరాజ్యాభిషేకంబు చేసె॥ 53

ఇది
నాల్గవయాశ్వాసము

బుద్ధ భగవానుని చరిత్ర

అయిదవ యాశ్వాసము

ఇట్లు సకల గుణములచే శుభలక్షణంబులచే సకల సౌందర్య సౌభాగ్యములచే భూషిత సర్వాంగుడైన సిద్ధార్థ కుమారునిజూచి శుద్ధోదన మహారాజు అమిత సంతోష పుష్టాంతరంగుఁడయ్యును అసితమహర్షి చెప్పిన బుద్ధ ప్రాప్తి నిగుణించిన భావిసంగతులకు నైశ్రేయసమునుస్మరించి యొకవేళ తన పుత్రుఁడు విరాగియయి కామంబులఁ ద్యజించి వనములకుఁ బోవునేమోయని చింతించి యతనికి భోగములందు సంగము జనించుటకై యనేక సుందర దృశ్యములను ఏర్పాటు చేసివిదప—

కులమున్ వర్ధిలఁజేయు పుత్రుని కనుంగుంగాంత నొక్కర్తుఁ బెం
డిలి చేయం దలపోసి పుత్రునికి నేలీలాంగి యిందర్హయో
తెలియంగోరి స్వకీయ బంధువులతోఁ తీవ్రంబ చర్చించుచున్
గలయన్ దేశములంతటన్ వెదుకగాఁ గావించె యత్నంబులన్. 1

యశోధరా సిద్ధార్థుల వివాహవర్ణన

ఇది యిట్లుండఁగ నింతలోఁ "గులమునన్ హెచ్చైన మాణిక్యమై
* యుదయ బైన యశోధరాఖ్యాసుత నీయుత్కృష్ట పుత్రుండు కే

---

* ఈ యశోధర అనుపేరు బుద్ధఘోషుఁడు చెప్పలేదు అశ్వఘోషుఁడు చెప్పెను. చిన్నతనములోనే సిద్ధార్థుఁడు విరాగియై యున్నట్లును ఇతనిని రాజ్య భోగములందు తగుల్కొనునట్లుచేయ తండ్రి వివాహము చేయఁదలచి స్త్రీలకుఁగానుకలివ్వించు నెపముతో యువతులకుఁగానుక లివ్వించుచు అతని చూపుపడిన యశోధరను వివాహము చేసినట్లు ఇతర బౌద్ధగ్రంథములు చెప్పుచున్నవి. యశోధరకు గోప, మృగజా, ఉత్పలవర్ణ అను నామములు గూడఁగలవు.

ఋఁదావంబట్టఁగనిత్తు" నంచుఁ గబురున్ శీఘ్రంబుగా దూతచే
సదనన్ గోశియరాజు పంపవిని యత్యానంద పూర్ణాత్ముఁడై॥ 2

సరి యటులెయని శుద్ధోదనక్ష్మాధిపతియు
కోశియధరాధిపతికి జాబుపంప
నాతఁడును మహానందమునంది యపుడు
తనయ పెండ్లి మహోత్సవంబును నొనర్చ॥ 3

ఆకసంబంటుచు నలరు కేతులఁ గట్టి
తెల్లని పట్టు చాందిని రచించి
ఇంద్రధనుసులటు నెగురఁ దోరణములు
వాకిళ్ళఁ బూర్ణకుంభములు నింపి
ముత్యాలహారాలు మురువుగ వ్రేలాడఁ
గొమరు పూవుల గుత్తు లమరదిద్ది
భవనాల కక్ష్యలఁ బలు రంగురంగుల
ముత్యాలముగ్గుల పొలుపు దీర్చి

అంతిపురనెకాక యఖిల పట్టణమున
నాగి వివాహ శుభమహోత్సవంబు
జరిపెఁ గోశియ నృపసత్తముఁడంటు
సుతకు గుణధరకు యశోధరకును॥ 4

అపుడు వరాంగనలైన యామె చెలికత్తెలు ఆ కుమార్తెకు తలంటు పోయ సుగంధతైలముపూసి సుగ ధామలకపుఁ బిండితో నలుగుపెట్టి మణి కుంభములతో నభిషేకించిరి స్నానమైనపిదప నీటఁదడిసిన వసనంబువీడి శారదరాత్రి పండు వెన్నెలనుబోలె ఆమె తెల్లని యుందాలపు పట్టుపుట్టమును దాల్చును సింగారించుటలో జాణలయిన యామె చెలియలు నాలుగిడ్ల భవనంబున నామెను కూర్చుండఁబెట్టి రంగురంగులును, సువాసనలును, చిమ్మ పువ్వులు కురులందుఁ దురిమి వివిధ భూషణంబులచే నలంకరించిరి. అపుడు ఆ తరళేక్షణకు నల్లని పట్టుకుచ్చులవంటి మెత్తని నునుపైన పెనుకురుల కొమ్ముడిలో నిచ్చిన మల్లెపువ్వులను ఘుమఘుమఁగా నామె చెల్లా చెదరైన

చుక్కలచే నింపయిన కటికచీఁకటి గల యాకసమువలె శోభిల్లెను. సుంత వంకరలగు కురులచే నామె మోముఁ దామర గ్రుమ్మరించు సౌరభంబుల కానవడి మునరె వ్రాలిన తుమ్మెద బార్లవలె ప్రకాశించెను. సిందూరము రంగరించి యా పెండ్లికుమార్తెకుఁ బెట్టిన చేరు చుక్కయును ప్రభుత్వాధికారము పొంది చెలాయించు మన్మథుని ప్రతాప బాలచంద్రునివలె భాసిల్లెను ఆ కమలేక్షణ చెవుల వ్రేలుచున్న గజికిపోచలును మూడులోకములను గెల్చిన మన్మథునికీర్తి కేసరములవలె విజృంభించుచుండెను కస్తూరి పంకముచే చిత్ర చిత్రములుగఁ జెక్కునందు రచించిన రేకలవలయము చంద్రబింబశ్రీలు కురియుచు మబ్బుల గాజులచే లోన మలినమైన యద్దమువలె నందముల గ్రుమ్మరించుచుండెను నల్లని కాటుకపెట్టిన యా మీనలోచన కన్ను మిగుల తీవ్రమైన హాలాహల పంకమునూసిన యనంగుని బాణమువలె మెఱసెను. ఇతరులకు సాధారణముగాని యెఱుపుగలయామె మోవి యిది వఱకట్టిది లేని లత్తుకరంగుతో నింత యైశ్వర్యములఁ గురిపించుచుండెను. మఱియును

ముత్తెముల కుండలములతోఁ బొలుచు వధువు
క్రొత్త చిఱునవ్వుచే ముద్దుగొలుపుమోము
రెండు వైపులఁగల పుండరీకములకు
నడుమఁ దనరు శరత్కోక నదము గెలిచె॥ 5

ముత్తియముల సరంబులన్ మురువులీను.
కంఠమునఁ బొల్చువధువెంతొ కాంతు లొలికె
ముత్తెపుం జిప్పలను శంఖములను వెలికి
త్రొక్కి వెలుఁగు సముద్రంపు లహరివోలె॥ 6

మంచి గందపుఁబూఁత రచించ మించి
నల్లయగురు రేకల నుల్లసిల్లు వధువు
మేను, యమునా తర గాలలోను గలియ
మెసలు గంగానదియపోలె నెనఁక మెసఁగె॥ 7

మెఱయు గుండ్రని ముత్యాల సరములొప్పు
విమలగాత్రి వక్షఃస్థల మమరియుండె

శ్రీ ఆ యశోధరా సిద్ధార్థుల వివాహవర్ణన

వెల్లి వెదరైన మక్కువల నుల్లసిల్లు
నస్తశైల శృంగంబును నతకరించి॥ 8

మూఁడు వళుల చేఁదగు నడుమునఁ దనర్పు
వక్షమున నూగు హారాలు వఱలుచుండె
జిలుపు జిల్లులు కప్పిన చక్కవలును
మసలు నదివోలెఁ బెండ్లికుమార్తె వఱలె 9

మణుల మొలనూలిఁ జుట్టంగఁ బడిన నడుము
దనరు నరపాల మౌళి యాతనయ యపుడు
వార్ధిమణి గర్భవేలచే వలయిత మగు
సైకతము గల్గు వసుమతి సరణి నుండె॥ 10

ఎత్తయిన బొమ్మ పర్వత మెక్కుచున్న
మదనునికి నూతకట్టుగాఁ బొదలునట్టి
నీలిరంగు నిందీవర మాలవోలె
ఆమె నూగారుపంక్తి యొయ్యారమొలుకు॥ 11

వెలలేని పైఁడినగలచే నలరునామె
పూవుగుత్తుల నడతీవఁ బోలె
లత్తుకరక్తిచే హత్తు నామెపదాలు
రేయె దలోఁ దమ్మిచాయ గెలిచె
అందాలుగన నద్దమరసెడి యా కాంత
పూర్ణశశి గల తూర్పు దిశమించె
హస్తాబ్జమునఁగాక స్వాంతాబ్జమందుఁ బ
రోధసుల్ రక్ష సూత్రాదులిడిరి

ఇటు కుమార్తెకు పెండ్లికై యుంపలెన్నొ
వెలయు సింగారములు దీర్చి పెండ్లికొడుకు
రాకకై కేశియపతి మార్గమందుఁ
గడుఁ గుతూహలత నెదురు గనుచునుండె॥ 12

అంత నా రాజసూనుండగు సిద్ధార్థుండును జలకంబులాడి సుగంధము మేన నలంది ధౌత వసనంబులు దాల్చి లోకుల లోచనముల నానందపెట్టు వివాహంపు టలంకారములకుం దగిన భూషణంబులు ధరించి.

బంగరు సన్నదారముల బాగుగ చేసిన పట్టుకండువా
హంగుగ వల్లెవాటుగ నొయారమదాల్చి, మెఱుంగు దీపియల్,
రంగులు చిమ్మఁగన్ దగు కరత్నమయంబుల మేఘమాలచే
నింగివలెన్, విరాజిలును నెమ్మదికెంతయుఁ గూర్చి మోదమున్॥ 13

పృథుల వక్షస్స్థలంబున వ్రేలుచున్న
ముత్తెములమాలచే రాజపుత్రుఁడలరె
వెడఁద చఱియ దరినిమట్టు వెలసియున్న
మెఱుఁగుఛాయా పదముచేత మేరువటుల॥ 14

మధుర గంభీర తనువున మనలు నతఁడు
కొమరు పగడంపు ముత్తెపుఁ గుండలముల
నమరె సూర్యచంద్రుల మండలములచేత
మురువుగానుండు మేరు భూధరము పోలె॥ 15

మంచి గంధంబు లలఁదఁగ మించె వరుఁడు
అలఁతి యెండ నెఱ్ఱని యుదయాద్రిపోలె
గైరికాది ధాతు లము గజముపోలె
సంజ కెంజాయ నద్దిన చంద్రుఁబోలె॥ 16

మణుల భూషణమును దాల్చు మహితుఁడతని
అద్దమునఁ బ్రతిబింబించినట్టి బొమ్మ
భానుమండల మధ్యస్థుడైన పూరు
షోత్తమునివలె శోభల నొంది వెలిఁగె॥ 17

మీఱి సహజమౌ నతని శరీర కాంతి
భూషణంబయి యెంతయు పొలుపులీనె
ఇతర మాణిక్య భూషణా లెల్లనైతె
వాని కైశ్వర్య చిహ్నలై పరిఢవిల్లె॥ 18

ఆణిముత్యాల గొడుగు పైనమరియుండ
వేగ వింజామరంబులు వేయుచుండ
భద్రగజముపైఁ గూర్చుండి వరుఁడు వేడ్క
త్వరగ పెండ్లివారింటికి తరలివచ్చె॥ 19

అతులువచ్చిన శకరాజ వంశతిలకుఁ
గోళియాన్వయ తిలకుఁడౌ క్షితిపుఁ డపుడు
దూరమునసె గని తనంత చేరఁబోయి
పెండ్లి పందిరి క్రిందికి వేగతెచ్చె॥ 20

అంత రాజపుత్త్రుఁడు మంటపమందయున్న
పూర్ణచంద్రాస్య నా రాజపుత్త్రిఁ జూచె
హస్తమున విలాసముగ పుల్లాబ్జమూని
కాంతి విఱఁజిమ్ము వారధి కన్యఁబోలె॥ 21

దేహకాంతుల వెన్నెలల్ దెసలఁజిమ్ము
నా నృపాత్మజ నుత్కంఠతోనె చూచు
రాజసుతుని యానంద పారావరంబు
పొంగిపొర్లి గట్టులు దాటి నింగిముట్టె॥ 22

ముత్తయిదువలు చేయించు పుణ్యమైన
పనులనన్నియు వారు చెప్పినటు చేసి
పెండ్లికూతురుతోపాటు పెండ్లికొడుకు
పెండ్లిపందిరి దరినున్న వేదికరిగె॥ 23

హావిసులంపైకి జ్వాలలు నడుగు నగ్ని
కెదుటఁ గూరుచుండి యా పురోహితుఁడు తాను
నూతన వధూవరుల చేఁ ప్రీతితోడ
నింకఁ జేయఁదగునవి చేయించె సరిగ॥ 24

గుణమణిఖనియౌ నృపసుత తనువదెల్ల
మెండు పులకాంకురములచే నిండెఁ గాని

కంఠమునుండి విపుల వక్షంబుదాఁకఁ
గ్రాలు పూమాల కేసరాల్ గప్పివైచె॥ 25

శైలు వెతలుమున్న జల కణాలచేత
చెమ్మగిలెఁ గేళియాత్మజ చేతివ్రేళ్ళ
పెండ్లిలో జలధార బిందులిందు
పద్మపత్రలోచన కవివఁకలయ్యె॥ 26

కనుగొనగోరి ముందునకుఁ గ్రమ్మఁ గ్రక్కున సాగిపోయి ని
గ్గున వెను వెన్కకున్ మరలి కొండొకచోటున నిల్చిపోయి యా
యనువున నామె క్రీఁగనుల యంచులమూపులు తాదృశస్థితిన్
వెనుకకుఁ బోవలేవు మతి వెంటనె సాగక యూగులాడెడిన్॥ 27

పెండిలి మహోత్సవ సముద్రవీచి నేర్చు
సుడుల చక్రభ్రమణ లీలనడలఁ బోలె
వరుఁడు వధువుతోఁబాటుగా వహ్నిచుట్టు
మూఁడుసార్లు ప్రదక్షిణముల నొనర్చె॥ 28

ఇది వఱకెపుడున్ జూడని యింపుగుల్కు
రూపుదాల్చియున్న వధూవరులను జూచి
హోమవహ్ని ప్రదక్షిణ జ్యోతిరుమల
వంకయిడి తల వంకించి వలెను మెచ్చె॥ 29

నృపతిపుత్రిక తన పురోహితుఁడు చెప్ప
అగ్నిపైని పేలాలను నపుడుఁ జల్లె
చివురు దొడిగిన తియమావి చెట్టుపైఁ
గాలికల్లాడు తీవియపూలు వోలె 03

తొరగ బయలుదేఱిన హోమ ధూమపంక్తి
ఆమె మోము దామరపువ్వు నంటియుండి
క్రొత్తదియు నీలిదియు పొడుగుదియునైన
తమ్మితూడు రూపంబును దనరియుండె॥ 31

హోమవహ్నినుండియు లేచు ధూమపంక్తి
వరునిపాణిని గ్రహియించి స్వచ్ఛమైన
ఆమె మోము నందంటియు న,దగించె
పద్మమునం దిర్గు తుమ్మెద బారువోలె॥ 32

హోమవహ్నినుండియు లేచు ధూమపంక్తి
వెలుగలి భ్రమఁబడు పరివేషమట్లు
పటిమ కాటుకవలె, సుక్రవదనమట్లు
వాడు నల్లకలువవలె వఱలె మిగులఁ॥ 33

ఈవిధముగా పాణిగ్రహణ మహోత్సవమైన పిదప ప్రియురాలైన యశోధరతోఁగూడ నరిగ సిద్ధార్థుఁడు తన యత్తమామలకు దల్లిదండ్రులకు తక్కుగల పెద్దలకు నమస్కరించి వారి యాశీస్సులుపొంది సమస్త బంధు వర్గములు అభినందించుచుండ కేళియ రాజధానివెడలి నిజరాజధాని చేరి పురవీధుల నూరేగుచుఁ బ్రదక్షిణముచేయు సమయమున ఆనూతనదంపతులఁ జూచు వేడుకలో నొడలుమఱచు నా పురసుందరుల విలాస చేష్టలీవిధముగ విలసిల్లినవి.

వధూవరులను జూచు పురసుందరుల విలాసచేష్టలు

వెలువమిన్న యొక్కర్తు క్రొంజివురుఁగేల
నెఱుపుఁ దాతురపూదండ నిట్టె దాల్చి
స్వాయముగవరించు కోర్కెతో బలెను దొరఁగ
రాజధానిలో మెట్లమార్గంబు దరిసె॥ 34

వరుని వధువును కనుఱెప్పపాటు లేక
నరయు కంటికి నడ్డగునను మునెంచి
నీలికాటుక దుడిచి విశాల నయన
యొకతె కిటికీదరికి వేగనురికివచ్చె॥ 35

నగలుపెట్టుకొని యొడలిన్ నగల చేత
కప్పినయెడ నా శరీరానఁగలుగు సహజ

కాంతి కనఁడని కాఁబోలు గాత్రమందు
నగలుదాల్పకయె కిటికీన్ దరిసె నొకతె॥ 36

విచ్చి వాసించు దీనిని వీనులందుఁ
దాలిచినఁ దుమ్మెదలు వచ్చి వ్రాలి నన్నుఁ
బాధపెట్టవచ్చునని యుత్పలము నొకతె
చెవులఁ దీసివేసి కిటికీచేరె త్వరగ॥ 37

రాజసుతు మోముచూచు హర్షమునఁ బొడము
పులకలే వక్షమునకు విభూషలనుచు
చెప్పుటకుఁబోలె మెయి విసర్జించి పూఁత,
యొకతె కిటికీదరికి వచ్చి యుండిపోయె. 38

పరపురుషుఁ బతివ్రత చూడవలదటంచు
చెప్పి యడ్డుట కనునొక్క చెలియరశన
నడుమునుండి జాఱియుఁ గ్రిందఁబడుచు కాళ్ల
పట్టుకొనియుండి గట్టిగా వదలదయ్యె॥ 39

ఒంటిపేట ముత్యాపుసరం బొకతె మెడను
కేలుఁదమ్మి చేఁబట్టకే కేలుదమ్మి
దానినిందాల్చి మనసు తొందరలు చేయ
నతనికిం గానుకయిడుట కోయనఁగ వచ్చె॥ 40

ఆ వధూవరులను జూచు నాసఁగలుగు
పౌరకాంతలచే సౌధభాగములును
దట్టమయి జగఁబులఁ గెల్వఁదలఁచు స్మరుని
సైన్యా నివహ ప్రతిమలట్లు సౌరు నింపె॥ 41

వీథి వీథులందు నొయార్ల వింత వింత
వంకర కటాక్షములు వాని పైనిబడియె
సౌధజాలాల నడ్డగించంగఁబడిన
యొడలుగల పుష్పశరు పూవుములుకులట్లు॥ 42

ఒకయవయవము కంటె వేఱొక యవయవ
మింక రమణీయమగుటనందే గనేక
చెవి విభూషదాఁకఁ బ్రసరించిన యపాంగ
మున విశాలాక్షు లరసియుఁ గనరుతృప్తి॥ 43

విస్మయంబున ఱెప్పయే వేయకున్న-
పద్మములకు మిత్రములైన-వారి కనులు
యతని యంగము లందెల్లఁ బ్రతిఫలింప
నతఁడు సాక్షాత్తు తగె సహస్రాక్షుఁ డటులు॥ 44

ఎచట నెచటకైతె కుమారు నెల్లమేన
నంగనలు తమచూపుల నంపినారొ
అచట నచటనె తత్కాంతు లనెడు జిగురు
పొలచేబలె వారంటుఁ బడిరి మిగుల 45

కదలి మెదలకుండను విప్పు కనులతోడ
యాతురతఁ జూచు పూఁబోండ్లయాత్మ జార్తి
పోవఁ గొట్టినదివలెఁ దత్ప్రతిమూర్తి
వనితల ప్రతియొక్క హృదిలోపలను జొచ్చె॥ 46

అప్పుడొకతె యెల్లమెయిఁ బులకాంకురముల
నిండి సస్మితాబ్జముతోడ నేమితేద
తనని చేతిలోని విలాస కమలమపుడు
కనులుమూసి యాఘ్రాణించె మునిఁగి ప్రీతి॥ 47

మహిత మాకర్షణపు సిద్ధ మంత్ర మతను
కడనె మఱి యుపదేశంబుగని జపింపఁ
దలఁచి ముక్తాక్ష మాలికం బలెను నొకతె
పాణి ముత్యాలసరము త్రిప్పంగఁ దొడఁగె॥ 48

చిలుక ముక్కుఁబోలిన గోటి చివరచేత
పాణియందున్న మొగలిపూఁబట్టు రేకు

పయి నొకతె సన్నగీలు వ్రాయఁ దొడఁగె
వానికిన్ స్మర లేఖలు వ్రాయు దానిఁబోలె॥ 49

బొమ్మగీయు చిత్రఫలకమ్ములను కుంచెఁ
జివురుఁ గేలున ధరియించి చెలువ యొకతె
తనదు బొమ్మనుగీసి యాతనికి నీయ
యత్నమును జేయు నట్టుల నలరియుండె॥ 50

సంతతము మీఁద పడుచున్న స్మరుని పుష్పా
ములుకుల పరాగవర్షాలఁ గలుషమైన
యదియ పోలెను నటు నొక సుదతిమోము
వెలికి వెడలు కన్నీళ్ల గలదియాయె॥ 51

మఱియు నొక్కతె గగుర్పాటుచే నందములీను గండపాళి కలదై మనోభవుని చిత్ర గృహప్రవేశమున మొలకలు పుట్టిన మంగళ పాలిక వలె విరాజిల్లినది. ఆకర్ణాంతముగా లాగిన శరాసనముగల మదనుని బాణ పుంఖముల చొక్కులగాలిచే వలె విసరఁ బడుచు బాఱుచున్న యుత్తరీయము గలిగి యొకతె కంపించెను. బయలు వెడలిన వేడి చెమట బిందులచేఁ జిత్రితమై యొక్కతె దూరముగా లాగఁబడిన చెఱకువింటి తీవెనుండి వెడలు ముత్యాల సరముల నంకురితమై యుండెను. మనోవీధియందుఁ బ్రవేశించిన మదనుని చిమ్మఁబడిన పాద పరాగజాలములచేత శబలిత విగ్రహము గలదివోలె నొక్కతె ఎక్కువగా వివర్ణభావమును పొందెను. మఱియు నా పుర సుందరులిట్లు ఆ దంపతులను గూర్చి యనుకొన దొడఁగిరి. కులగిరి వలె శ్రేష్ఠుఁడైన పరమ సుందరుఁడైన యీ కుమారుని భర్తగాఁ బొంది యీ బింబాధర యితర జన్మలలో నెంత యగణ్యమైన పుణ్యమును జేసినదో గదా, అమృతములకుఁ బుట్టినిల్లైన చంద్రబింబమును లక్ష్మికి నివాసస్థానములైన పద్మములను పూర్వము సృజించుచు సుందరవస్తు నిర్మాణనైపుణ్యమును అభ్యసించి పిదప విధాత ఈ వదనమును తీర్చి దిద్దెనుగాఁబోలు. భువనత్రయ నిర్మాణకాలములో ప్రోగుచేసి ప్రోగుచేసి సమర్పించిన సౌందర్యపు ముద్దచే పద్మసంభవుఁడు బహుశా ఈ యువరాజును నిర్మించియుండును. గడియవలె దీర్ఘమైన బాహువులు గలిగి మూఁడు లోక

ములచేఁ గోరఁదగిన శోభగల యీ యువకుని చూచుటకు లోకత్రయజ్ఞుఁ డగు బ్రహ్మ మనకిపుడు పదివేల కన్నులను నిచ్చియుండవలసినది మఱి యెందుకట్లు ఇచ్చినాఁడుగాఁడు వీని వదనామృత రశ్మి బింబమునుండి బయలుదేఱిన సౌందర్యామృతమును ఉపయోగించుటవలన నెవరి నేత్ర యుగము ఈ జన్మలోనే అనిమేషభావమును పొందకుండును” అని యిట్టి యుదారములైన పురసుందరుల వాక్యములను వీనులవిందుగా ఆలకించుచున్న నా శకవంశప్రదీపకుఁడైన రాజపుత్రుఁడు కపిలవస్తు పట్టణమును పదక్షిణముచేసి రాజాంతఃపురమును ప్రవేశించి దూరముననుండి వంగిన శిరస్సుతో అంజలి ముకుళించి తన యర్ధాంగితోఁగూడి ప్రియ సంతోషముతో పొంగిపొరలు తండ్రికి నమస్కరించెను అపుడు శుద్ధోదనభూపతి యను కూలురాలైన భార్యనపుడు పొంది యిపుడు దూరముగావంగి నమస్కరించుచున్న కుమారుని లేవనెత్తి పైకెత్తిన భుజపంజరముతోఁ బులకాంకురములు నిండిన గాత్రముగలవాఁడై యాదరముమీఱ గాఢముగాఁ గౌగలించుకొనెను

అపల బంగారు పళ్ళెరాలందు వెలుఁగు
ముద్ద కప్పురంపు దీపములను దాల్చి
ముత్తయిదువలు భద్రాసమునను నున్న
నృపతి సుతునికి నీరాజనాలిడిరి ప్రీతి॥ 52

అటులన్ బెండిలియాడి విశ్వములఁ గీర్త్యబ్జాక్షి స్థాపించి సం
కట పూర్ణ త్రిజగంబులన్ మనుప దీక్షన్ మధ్యబంధించి యు
త్కట పుణ్యంబులఁ గూర్చు పుత్రుఁగనుచున్ క్ష్మాపాలుఁ డానంద సం
పుటితో లోనఁ దలచె సోత్తమకులమ్మునన్ శత్రు ముక్తమ్ముగా॥ 54

ఇది

అయిదవ ఆశ్వాసము

బుద్ధ భగవానుని చరిత్ర

ఆరవ యాశ్వాసము

యశోధరా సిద్ధార్థుల విహారములు

వర సౌభాగ్యమునిండు నూత్న వయసున్ బ్రాపించు దేహాన భూ
వర పుత్త్రుండు సనత్కుమార సముఁడై భవ్యాంగియౌ నా యశో
ధరతోడన్ - శచితోడ నింద్రుఁడటు - చిత్త్రరమ్యా సౌధాంత రో
పరిభాగంబుల సుందరోపవనులన్ వాహ్యాళిఁ దేలెన్ దమిన్॥ 1

మనసునకెదేని క్షోభంబు పొనరఁజేయు
దృశ్యములు ప్రతికూలమౌ నెవియుఁగనిన
మతి విరక్తమౌనని యెంచి సుతుని రాజు
ఇలను గాక మేడలనె క్రీడింపఁ జేసె॥ 2

మఱియున్ సర్వము వైభవంబుగల యాక్ష్మా నాథుఁ డత్యంత సుం
దర నూత్నోజ్జ్వల యౌవనంబున మహానందంబునం ద్రేలి గ్రు
మ్మరు సిద్ధార్థునికిన్ ఋతూత్సవములన్ బాటించి కొల్వైన్ నిరం
తర యోగ్యంబగు మూఁడు మేడలు వడిన్ గట్టించెఁ బ్రీతిన్ బురిన్॥ 3

అతఁడా సౌధములందుఁ జిత్రతర విన్యాసాల్ విశేషాల్ దన
ర్చు తలాలందును నప్సరోంగనలటుల్ శోభిల్లు వారాంగనా
తతిఁ జూపించు విలాస నృత్య గతులన్ దర్శించుచున్ దైహిక
స్మృతిపోవన్ విహరించె భోగములచేఁ జిత్తంబులాంగం గడున్॥ 4

మండుటెండల మాడు మహితాతప జ్వరంబు
    చల్లని జలముల శాంత పఱచి
సకల వనంబులఁ జరియించు నెమిళుల
    కరయ నృత్యములు నేర్పు గురువె యగుచు

ఘనవాతములచేఁ గాఱు మేఘంబుల
దిక్కు దిక్కులఁ బంపి దీప్తిగనుచు
నల్లని నింగియన్ నల్లఁ దాము విడుచు
కుబుసంబువలె మేఘ కులముగనుచు

ఎలమి గూర్చు వర్షాకాల మేగుదెంచఁ
గని విహార మఠపమెక్కి కాంతతోడ
ఒక్కనాఁడు సిద్ధార్థుఁడ యువిదకంత
జలదములఁ జూపి వర్ణించసాగె ప్రీతి॥ 5

ఇటు సరోజాక్షి! వీక్షింపుమీ మొయిళ్ళు
ఎటుల జలధి నీళ్ళు గనుచుండనే హరించె
ప్రబల గగన విలాస దర్పణమునందుఁ
జొచ్చు కువలయ బింబాల సొంపుగాంచె॥ 6

వంగు కనుబొమ్మ కలదాన! వర్షలక్ష్మి
మెఱుపుఁ దీవెల పుడకల మిగులఁబఱపి
ప్రోవుచేసిన కాటుకఁ బోలుమబ్బు
దొంతరల నింగి పాత్రమున్ సంతరించె॥ 7

చిరముగఁ బ్రవాసమేగి వచ్చిన పయోద
పాంథుఁడపుడె క్రొత్తగ విప్పు బాగ చిక్కు
దీసిన కురుల జడలట్లు దీప్తిచెంది
కాఱుమబ్బుల మాలలు కానిపించు॥ 8

వేసవి నిప్పులార్చిన బయల్ దేఱిన
పొగలట్లు మేఘముల్ పొదలె మింట
ఇంద్రు భీతిని వార్ధి యెదదాగి ఱెక్కల
నెగురు కొండలువోలె నివె మొగిళ్ళు
మెఱుపుఁ దీవెల నిండు మేఘాంబరము, తుదిన్
బగడాల బురదల వార్ధిఁబోలు

వని నృత్యములు సల్పి ధ్వనిచేయు నెమిళుల
మెఱుపుఁ గండ్లీడి మేఘుఁడుఱిమిమెచ్చ

నెమిళులన్ బాకలూది సర్పములఁబట్టి
పెద్ద కేకవేయుచుఁ బురుల్ విప్పియాడు
వర్షఋతువు కంసాలి మబ్బనెడుగిటు
రాతి గీయు బంగరుగీత గ్రాలు మెఱపు॥ 9

బాహ్యదేహంబొ మలినమై పరిఢవిల్లు
నాదు మానసమొ విశుద్ధమై దనర్చు
అనుచు మెఱసెడి మెఱుపువంకను వెలింగి
మబ్బు విడఁదీసి చూపునామాడ్కిఁ దోచ॥ 10

వరుసల గిరి శృంగములందు మెఱపు లెలఁ
గూడియున్న మేఘముల పంక్తులును, ధరణి
మోయుచును నాలుగు సముద్రములకు మధ్యఁ
దగు వరాహపు హలపు గీతలను బోలు 11

విస్మయశ్రీ గలిగి దానవీర్యా మెప్పి
మూఁడులోకాలు గెల్చి నీ మొగిలురాజు
పైకి నెత్తినట్టి విజయధ్వజములేమొ
యనఁగఁ దరళాక్షిరో! మెఱపు లవిగో మెఱయు॥ 12

హంసములను దోలెడి వేత్రయష్టి గుచు
ప్రోషితుల భయపెట్టఁగనో లోలనయన!
త్రిప్పు కేళి వ్రేళ్లు వోలె దీప్తిచెందె
నీ మెఱపుఁ దివెలాకాశ సీమయందు॥ 13

ప్రియా: చూడు. ఈ మెఱపుదీగ యను నారిఁగూర్చి యింద్రధనుసు అను వింటిని లీలగాఁగొని వర్షఋతువనెడి కిరాతుఁడు శర(=బాణ, జల) ప్రసారములచే భూమిని పుండరీక (=పద్మము, వ్యాఘ్రముల) శూన్యముగా నెట్లు చేయుచున్నాఁడో, సర్పములను నెమళ్ళు కక్కిన మణులవలె

నీ యార్ద్రపురుషులు, ప్రచండమైన వర్షాధారలచేఁ గొట్టఁబడిన రత్నగర్భ యగు భూమిలోనుండి చిమ్మఁబడిన రత్నోపలఖండముల కాంతులనెట్లు అధికముగాఁ జిమ్ముచున్నవో, అవిగో శరత్కాలపు రాత్రివేళయందలి యాకాశమువంటి కొత్త పచ్చని పచ్చికబయళ్ళపైని నిండుసంజలో నెఱ్ఱని నక్షత్రములవలె యీయార్ద్ర పురుగులు ఎట్లు ప్రాకుచున్నవో చూడు భూమ్యాకాశములకు మధ్యస్థలము ఎంతదో కొలుచుటకు బ్రహ్మ పంపిన కొలత్రాళ్ళవలె నీ నీళ్ళధారలెట్లు మేఘములనుండి పడుచున్నవో చకోరాక్షీ! ఇటుచూడు ఎక్కువగా బకబకమని వాగు కొంగలతో ఈ మేఘమాలిక శంఖములుదాల్చి వెఱకు విలుకాని ప్రయాణమునకు జయభేరిని మ్రోగించు నటులున్నది. అదిగో అక్కడఁ గాఱుమబ్బులనెడి యేనుఁగులు కొంగల యొయ్యారమువంటి శంఖకంఠములుగలవై ఘీంకారములనెడి యుఱుములతో వప్రక్రీడకుఁబోలె కొండలమీఁదికెట్లు వంగుచున్నవో ఇటు దిక్కాంతలు మెఱపులనెడి సంపెంగదండలు ధరించి యింద్రధనుస్సులనెడియందములైన శిరోభూషణములతోఁ గొత్తనీటిధారలుగల మేఘమాలలువంటి పిచికా గొట్టములతో నటులు ఒకరిపై నొకరెట్లు నీళ్ల పోసికొనుచుండిరో గ్రీష్మమును జయించి యాకాశభువనమును ఋతుసార్వభౌముఁడగు వర్షాఋతు చక్రవర్తి ప్రవేశించుచుండఁగా ఘనులు (మేఘములు గొప్పవారును)కట్టినతోరణ మాలికలవలె నీ యింద్రధనుస్సులెట్లు విలసిల్లుచుండిరో మేఘమనెడి యేనుఁగు చఱియలనెడి గండముల దురదలుపోవుటకై దిగంతభిత్తులను రాచుకొనఁగా రాలినవివలె ఈ వడగండ్లు చెల్లచెదరైన నక్షత్రములవలె తెల్లని ఛాయల రంగుగలిగి ఇవిగో ఇటుపడుచున్నవి మేఘాలునీళ్ళతోపాటు ముత్యములను గూడ సముద్రమునుండి తీసికొని తిరుగఁ జిమ్ముచున్నవివలె ఈ వడగండ్లు మిగులఁ బ్రకాశించుచున్నవి. ఆకాశమండలమున మెఱపుల పుంజమనెడి యగ్నివర్షముతో నెట్లెట్లు విజృంభించుచున్నవో యట్టులటులె పాంథులహరిణేక్షణల మనస్సునందు మన్మథాగ్ని ధ్రువముగా విజృంభించుచున్నది. గ్రీష్మతాపముచే మండిపోయిన నభస్థలి స్ఫుటమై కందళి (=పుట్టగొడుగు) అను చేయిచాచి మనోహరములైన నెమళ్ళ కేకలచే మేఘుని జీవనమును (=నీళ్ళను, జీవితమును) ప్రార్థించుచున్నదివలె నున్నది. అడవి కడిమ పువ్వులను వికసింపఁజేసి పూవుఁగింజల్కలపు పుప్పొడులను దీసికొని

యీ మందమారుత కిశోరములు ఆడియాడి యలసిపోయిన నెమిళ్ళ నర్తకుల యాటల యలసటలను బోఁగొట్టుచున్నవి విశాలాకాశవీధిలో నిట్టటు సంచరించు మేఘములకాలి ధూళులువలె మందముగా జలకణములుపడుచున్నవి. మెఱపు ఆకాశమండలమును పిలువఁగా నవవైద్యుతాగ్నిని సాక్ష్యముగానుంచి ఋతువనెడి పురోహితుఁడు నదీ సముద్రులకు వీచికా పాణిగ్రహణము చేయించుచున్నవాఁడువలె నుండెను. అమృతముల ద్రవింపఁజేసి సర్వ సంపదలను గలిగించు నావర్షాకాలమె కనుక లేకపోయినచో ఈ యశేష భూమండల మండలమును అన్నివిధముల గొడ్డురాలయి యుండెడిదిగదా॥

అని ఋతుల సమ వృత్తాంత మధిప సుతుఁడు
వాకొనుచునుండ మేఘంబు లూఁకొనుచును
సిగ్గుపడుచున్న యవివోలె దిగ్గుహాలను
విడిచి యటనుండి మాయమై వెడలిపోయె॥ 14

దిక్సతులు పూసికొనెడి నేతి దగు పూఁత
రాజహంసలు విహరించు రాజవీధి
పద్మినుల యౌవనంపు విభ్రమపులీల
యయిన శరదృతువటు విజయంబు చేసె॥ 15

తను విలాస సంపదల సజ్జనన మొంది
వరబలాక లొప్పు మెఱపుఁ బ్రణయురాలి
విరహమునఁబోలె మౌనంబు విన్నఁదనము
పొంది మేఘులు వెలవెలఁబోయి చనిరి॥ 16

అడఁగిన స్వాగుణముల వెల్లడి యొనర్ప
లజ్జపడి వర్షకాలముల్ క్షయముపొంద
అమల దిగ్మృగాక్షుల మోదహాసములటు
రాజహంస మండలములు ప్రకటమయ్యె॥ 17

అధిక ముత్సుకత గల రాయంచ విందు
శ్రవణములకు బాధ యిడు కోలాహలంబు

విని వియోగినులు కరుణ జనము నిందఁ
పఱచుఁ గ్రౌంచరంధ్రకరుని పరశురాము 18

వనధిలోని యమిత ఫేనగణముఁబోలి
మదను కీర్తి గుత్తుల భ్రమ నొదవఁజేయు
రాజహంసల పెక్కు లభ్రమున వ్యాప్తి
గాంచి మిగుల దిగ్గహాలను గప్పివైచె॥ 19

వెలఁగి యేడాకుల చెట్లు పుష్పోల్లసి
జ్యోత్స్న పరిమళ మార్గములుగ నయ్యె
మదియుఁచు నేన్గులమదము విజృంభింప
నేగినన్ వానలుః నేర్లు పొంగె
సకల కళానిధికర పంక్తిదిశలఁ జా -
వియుఁ గుముద శ్రీలవేగఁ జొచ్చె
ద్విజరాజుఁగని లజ్జ వెలిపట్టు వెన్నెల
ముసుగుతో దిక్కాంత మురుపుచూపె॥ 20

తపన దావానలంబుచేఁ దగులఁబడిన
చీఁకటీ తమాల వృక్షాల చెంత గాలి
చెదరగొట్టిన బూడిద చెన్ను దాల్చె
శారదాంబుద మాలిక సముదయంబు॥ 21

నలుగడల వ్యాపించు శారద మేఘములచేఁ జల్లఁబడిన యాకాశము క్షీరాబ్ధిమాలికా భంగములతోను యుగాంతఖిన్నములైన సముద్రపు గాంతి ననుకరించెను మొదట మేఘజలములచే నభిషేకములు చేసికొని పిదప శారద మేఘసంచయముల వలువలు దాల్చి వెన్నెలలనుంచి గందములు మేన నలది దిగంగనలు తారకల ముత్యాసరాలు దాల్చిరి అప్పుడే మేఘములతో జలకములాడి రుచిరాంబరములు దాల్చిన దిగ్వధూటుల శరీరముల నంటుకొన్న నీటి తుంపరలవలె ఎక్కువగా నక్షత్రములు మిలమిలలాడుచుండెను. శీత చంద్రకిరణంబులు లాలింపఁదెల్ల కలువ కోశరాసులు శతత్ప9 సన్నములైన కొలకుల జలములందు బింబించి నక్షత్రములవలె సొంపు నింపు

చుండెను. వికసించిన దళముల కొనల యంకురములు ప్రకటింపఁజేసి పూవుల మరంద బిందువులనెడి యానందబాష్పములుగల సరోజ బృందములువచ్చిన శరదృతువును జూచి చిఱునవ్వుగలవి వలె విలసిల్లెను. నలువైపుల విచ్చిన తామర పువ్వులనుండి జాలువాఱు మరందధారలచే నిండి శరదృతువున చిక్కియుండినవయ్యును సరోవరములన్నియు అగాధములైనట్లు భాసిల్లెను పండినచెఱకుల కణువులనుండి ముత్తెములతో నిండిపోయి వరిచేల గట్లు తామ్రనదీ తటములా యివియనునట్లు పొడఁగట్టుచుండెను. పండి బ్రద్దలయిన దానిమ్మపండ్లు క్రొత్త గింజలచే రంగు రంగులయి యడవి భూములు మరల ఆర్ద్రపురువులెట్లు వచ్చినవియని తోపించుచుండెను గుత్తులు గుత్తులుగా పండి తలలువంచిన వరిచేల యొయ్యారులు తమకు వచ్చిన యవనతస్థితికి చింతించుచు మొగములు వంచుకొన్నవి వలె పడియుండెను. చిమ్మిన బురద కొమ్ముచివరల కంటుకొనఁగా డెక్కల యర్ధచంద్రులచే ఒడ్డుతొక్కఁబడఁగా మరల బంతెలువేయుచు మదించియున్న యాఁబోతులు ఏటి ఒడ్డు కొమ్ములతోఁ జిల్చి విజృంభించుచుండెను.

సిద్ధార్థుని విలువిద్యను రాజు చూడఁగోరుట

అది యిటులుండ నొక్కదినమందు నృపాలుఁడు పుత్రుఁ బిల్చి యీ
విధమునఁ బల్కెఁ "పుత్ర! యిదె వీరులు పౌరులు నీదువింటి వి
ద్యఁదగఁ గనుంగొనందలఁచి యాత్రుతనుండి" రనంగ రాసుతుం
డిదెవిలువిద్య నాదియుఁక నేడవ రోజునఁ జూడుఁడీ యనెన్॥ 22

ఇఁక నా యేడవనాఁడు బాంధవజనంబెల్లన్ గడుం బ్రీతిఁ జే
రి కనుంగొంచును నుండ రాజును నటుల్ సింహాసనం బందు నుం
డి కనుల్ మూయక శ్రద్ధతోడఁ గనుచున్ దీపించ నాతండు పూ
నిక విల్లూని శరంబుతో గురునిముందే నిల్చె నమ్రాంగుఁడై॥ 23

తనువున్ గ్రమ్మఱఁ దాల్చివచ్చిన లతాంతాస్త్రుండొ కాదేని యీ
ధనువున్ బట్టి ధరిత్రి నీమదిగి చెంతన్ నిల్చు దేవేంద్రుఁడో
యని లోకుల్ వడిమూకలై పొగడఁగా నారీతి ప్రత్యక్షమై
యనిదం పూర్వపు శస్త్రవిద్య గురుముం దాతఁడు చూపెన్ వెసన్॥ 24

ఇటు ప్రదర్శించి విలువిద్య యెల్ల రరయ
అఖిల ధానుష్క గణములం దగ్ర్యుఁడగుచు
బాలురు మొదలు వృద్ధులు ప్రణుతి చేయ
నతఁడు రాజానుమతిఁ జొచ్చె యంతిపురము॥ 25

శారద మేఘమాలికలఁ జల్లని తెల్లని మేడలందు శృం
గారముగా రచించిన సురాలయ భాగములందుఁ జిత్త మిం
పార నతండు సర్వ ఋతుభాగ్య సుయోగ్యములైన భోగముల్
వారక పొంది, వించు రుచిరాంగుల మంగళ తూర్యనాదముల్॥ 26

తమి సంగీత మహోత్సవోత్సుక వధూతారుణ్య వార్ధిం మునిం
గి మెయిన్ మరెచ్చెడి నృత్యనాట్య గతులన్ గేళీగృహాలన్ విహా
రములన్ జల్పుచు రామలంగలిసి యారామాదులందుండి ని
త్యము గాలంబును బుచ్చుచున్ గడపె నాతండు కొన్నేండ్లిటుల్॥ 27

ఇది

యాదవ యాఖ్యానము

బుద్ధ భగవానుని చరిత్ర

ఏడవ యాశ్వాసము

వసంతఋతు వర్ణనము

వచ్చెన్ వసంతఋతువున్ వడి నింతలోనన్
మెచ్చెన్ ద్విరేఫకులముం బిక గానరీతిన్
గ్రుచ్చెన్ స్మరుండును పువుల్ ములుకుల్ జగానన్
చొచ్చెన్ గృహాలు మలయచ్యుత మారుతంబుల్ ॥ 1

భయదుఁడౌ యము మహిషంబువలన మిగుల
భయపడిన వాఁడువలెఁ జండభానుఁడిపుడు
యముని దక్షిణదిశనుండి హయము ద్రిప్పి
హిమగిరికి నుత్తరమువైపు నేగినంత ॥ 2

మీనకేతను నాజ్ఞ వ్యాఖ్యానపటుచు
విమల చంద్రోదయ ముఖాన నమరియుండి
లలిత సూక్ష్మ వరాంబరుండగు వసంతు
వరుని గ్రహియించి వనిఁ బుష్పవతిగనయ్యె ॥ 3

పండుటాకు కంచుకముల వదలివైచి
మొగ్గగమి గగుర్పాటుఁ బొడమఁజేసి
తీవియల తుమ్మెదల కురుల్ దెసలఁ గదిపె
ఆ వసంతుఁడు విహరిచెఁ బూవనుల ॥ 4

మంద మలయ మారుత రథమందునెక్కి
దిగ్విజయ యాత్రకై బయలుదేఱు స్మరుని

పయిని పూవు కాన్పు వేలాల వానయయ్యె
గండుకోయిల కూతె శంఖరవమయ్యె॥ 5

వీచుగాలికి లేచు విరిదోట పుప్పొళ్ళు
స్మరు దిగ్విజయయాత్ర సైన్యధూళి
పరభృత వర్గాల వనవిహారంబులు
స్మరు బాణముల ప్రోగుపఱచు వనులు
స్మరవీరు శరములంబడు వైరిశరములై
భృంగాల్ మునరు గుత్తివిరులు నఱలు
విరి దేనెలన్ నిండి భృంగాల్ మునరు పువుల్
స్మరు నభిషేకించు మణిఘటాలు

మలయమారుత శిశులు ప్రోగులుగఁ బెట్టు
పోకతోఁటల నరిక్రొత్త పూలపంక్తి
మదన నరపతికిని గాలి పొదువవీచు
ఆ వసంతు చామరమాల యటుల వెలయు॥ 6

గండుగోయిల లనంగజయకథ కూజి
తములు మాతృవనీ స్థలులఁ జదివె
ప్రమద మధుప దానరాజి మారుతహస్తి
శ్రీ మానహృద్వ్రప్రకీడ సలిపె
అనిల నృపతి వందులై మాతగజ డిండి
మాల భృంగతతి జేజేలొనర్చె
చివర మొదలుదాఁకఁ బెట్టు జివురుబెండ
మానినీ మాన తమస్సులడపె

నతశ వికచ సుమ మరంద విసృత నదులు
వనములను నదీమాతృకలనుగఁ జేసె
పువు మరంద నదీతటిఁ బుప్పొడిసుక
తిన్నెఁ బ్రియలతో భ్రమరాళిఁ దేనెలానె॥ 7

తీవెల యుయ్యాలఁ దేల్చి భృంగిని భృంగుఁ
డూపె తెక్కెలగాలి యూదియూది

పువు టశోకపుఁ జెట్లఁ బువుఁదేనెఁ గ్రోలించె
రతిసోలు భ్రమరిని భ్రమరుఁ డొదిగి
తీవెల తల్లుల పూవు గుత్తిస్తనాల
భ్రమర శిశులు తేనె ప్రాలుత్రావె
పలుపోట్లఁ జివికిన విలునారివిడిక్రొంజె
అకు వింట నళిమౌర్వి లాగె స్మరుఁడు
మదు విజయగాథల వసంతు దరిని నేర్వ
రెమ్మ రెమ్మఁ గోయిల శిశుల్ రేగి మొఱని
మగిడి కొమ్మచేతుల నెత్తి మావితరులు
పాంథులకు స్మరాజ్ఞలఁ బికధ్వనులఁ దెలిపె॥ 8

కామినీ మానపు గజమావు హేమాంశు
శంపు మోదుగు కోశములు వెలసె
పొగరు తుమ్మెదఁబోలు మోదుగు గుత్తులు
పొగఁజిమ్మ నిప్పుల పోలువుమాపె
భ్రమరులరిష్వంబు సుమగుచ్ఛ మది రాహు
నందు ముద్దగనైన యుందుఁ బోలె
చందన ద్రుమ సర్ప సంగంబుచేఁ బోలె
చందన వాయువుల్ చంపు విరహి
స్వమధు దుర్దిన తమసుల వనపులక్ష్మి
పంపనేగి దూతికతెచ్చు భ్రమరి నొకతెఁ
జాటు వాక్యములఁ గొని యాశ్చర్య ఫణితి
భ్రమర యువకుండు విహరించె స్వైరగతుల॥ 9

పొగడ పూఁదోట లుత్తమ వనిత ముఖపు
సిద్ధ గండూష మధ్వభిషేకములను
అనుభవించి క్రొత్త మొలక లనెడి మిషను
పొంపు గగురుపాటు ప్రమోద శోభఁగనియె॥ 10

తీయ మావితోట షికార్లుతీయు నవ వ
సంత లక్ష్ముల యందెల వింత రవళు
లటుల నింపుఁ గోయిలల శ్రావ్యంపుఁ బలుకు
లఖిల జనుల వీనుల విందు లాచరించె॥ 11

నెలత నును మోముదమ్ముల నిండియున్న
మధు రసంబుల మర్యాద మరగి గ్రోలి
పొగడగున్న దానినె మరి మిగులఁ గ్రక్కె
ప్రీతిఁ జిమ్మెడి పువుఁ దేనెకై తవమున॥ 12

తరుల పరిమళ లహరుల నెఱపుచున్న
ముదిత సకల దిగంతర నదులలోన
మలయగిరి మ ద పవనముల్ మసలి మసలి
దీర్ఘముగ జలక్రీడలఁ దేలియాడె॥ 13

స్మరుడు గుండ్రముగా భృంగమౌర్వి లాగ
వెడలు టంకారముల నిండి కడు ధ్వనింప
సకల సా సారిక మతులు వికలమొంద
మావి పూతముల్కులవాన మహిని గురిసె॥ 14

నడిమి వయసునఁ గొత్త యందాల వెలసి
యా సనత్కుమారుఁడటు సిద్ధార్థుఁ డపుడు
శాక్యసుత యశోధరతోఁ బ్రహర్షాబ్ధి మునిఁగి
లలిత సహస్రాక్షుఁడు శచితోవలె మెలంగె॥ 15

సుతుఁ డిట్టుల్ సుఖ భోగభాగ్యములతో శోభిల్లి యున్నన్ సుఖా
గృతి నా రా"జెపు డెట్టు లౌనో" యని మౌనీంద్రుండు నాఁడన్న వా
క్కె తలంచే, సుతుఁడేవియైనను వ్యథాదృశ్యాలు వీక్షించునో
క్షితి నంచున్ భవనాగ్ర భూమినె సదా క్రీడింపఁజేసెన్ సుతున్॥ 16

శర దబ్దంబులఁబోలె దెల్లనయి భూస్థానిన్ విమానాల యా
కరణిన్ రంజితమై సమస్త ఋతు సౌఖ్యాధారమౌ, హర్మ్య సుం

దర భాగంబుల గాయనీ వర నటీ నాట్యాది సంగీత సం
భరితంబైన వినోద లీలల మదిన్ మైమర్చె సిద్ధార్థుడున్॥ 17

సును బంగారు జరీ దుకూలముల వెన్నెల్ కప్పుకంగాలు హె
చ్చిన మద్దెళ్ళ పయిన్ వరాంగనల ముంజేవ్రేళ్ళ వాయింపులన్
వినువీధిన్ నటియించు నచ్చరల పల్ నృత్యంబులన్ ద్రోసిరా
జను లాస్యంబులనయ్యె రాసుతుని ప్రాసాదాలు కైలాసముల్॥ 18

జిలిబిలి పల్కులన్, గళల, జెన్నొసరెలాడు హావభావ లీ
లల, మదకేళులన్, మృదు విలాసల, సుందరహాసభాసలన్
లలితపు భ్రూ విలాసలను, లాలన, వెచ్చని కౌగిలింతలన్
వెలి నఱమోడ్పు క్రీగనుల నింపిరి ముంచిరి రాసుతున్ సతుల్॥ 19

రుచిర కళోపాధ్యాయిను
ల చేత రతి కర్కశలగు లలనల చేతన్
సుచిరము పట్టుకొనంబడి ది
గి చనండు మేడ నతండు దివిం గృతపుణ్యుండటుల్॥ 20

శుద్ధోదనుని ధర్మదీక్ష

తన కుమారుండిటులుండంగని తన పుత్రుడు వృద్ధిపొందుటకే యతని భావి ప్రయోజనముచేం బ్రేరేపంబడి తండ్రియగు శుద్ధోదనుండు శాంతియందు విహరించెను. పాపములను విరమించెను ఇంద్రియములను నిగ్రహించెను. తన సంపదను సాధులకు బంచియిడెను, అధీరునివలె కామసుఖంబుల నాసక్తుండుగాక వనితల యనుచితానురాగమునుండి విముఖుడై ధైర్యముచేత చంచలములైన యింద్రియాశ్వములను గుణములచే బంధువులను పౌరులను జయించె. అతండు పరుల దుఃఖపెట్టుటకై విద్య నేర్వలేదు. శుభమైన జ్ఞానమును తెలిసికొనెను. తనసంతతికివలె సర్వప్రజలకు శుభముంగోరెను. తన కుమారుని దీర్ఘాయువునకు యథావిధిగా బృహస్పతిని అర్చించెను. అగ్నియందు హోమములు చేసెను ద్విజులకు గోవులను దానముచేసెను. తీర్థజలముచే శరీరమును గుణజలముచే మనస్సును పవిత్రపఱచి వేదోపదిష్టమైన సోమరసమును ఆత్మోపదిష్టమైన శాంతిని పానముచేసెను సార్థకమైనదానినే పలి

కెను వ్యర్థముగా మాటాడలేదు తత్త్వమువేగాని అప్రియముగా మాటాడలేదు. సత్యమునేగాని అప్రియము పలుకఁడు. ప్రియమైన యసత్యమును సిగ్గుచే తనకోసముకూడా పలుకలేదు. ఇష్టములందనురాగమును అనిష్టములందు ద్వేషమును చూపలేదు. శుభ వ్యవహారములలో శుద్ధమైనదానినే శుభ్రముగా భావించెను సత్యము వింతగా భావించెనో అంతగా యజ్ఞమును తలఁపలేదు. ఆశతో వచ్చినవాని తృష్ణను దానజలములతో ఛేదించెను. యుద్ధము చేయకుండనే సదాచార కుఠారముతో శత్రుగర్వవృక్షమును కొట్టివైచెను ఒకటి (తన్ను) వంచెను ఏడిటిని (రాజ్య సప్తాంగముల బాచెను) ఏడిటినే (సప్తవ్యసనములను) విడిచెను అయిదింటిని (ఉపాయములను) రక్షించెను. త్రివర్గమును (ధర్మార్థ కామములను) పొందెను మూఁడిటిని (శత్రుమిత్ర తటస్థులను) తెలిసికొనెను ద్వివర్గమును (నీతిఅనీతి) ఎఱిఁగెను రెండిటిని (కామక్రోధములను) విడిచెను అపరాధులు వధ్యులైనను జంపించలేదు కసితోఁ జూడఁడు ప్రియముతో వారినిగూర్చి స్వల్పముగా శిక్షించెను. వారిని విడుచుట కూడ అనీతియే యనియెంచెను ఆర్షవ్రతములను ఆచరించెను చిరవైరములను విసర్జించెను గుణ గంధములఁజిమ్ము కీర్తుల నార్జించెను మలినపఱచు రజస్సులను విడిచెను అనుచితములగు పన్నులను ప్రజలనుండి గైకొనలేదు పరవస్తువులందుఁ గాంక్ష యుంచలేదు. శత్రువుల యధర్మము ప్రకటింపఁగోరడు హృదయమునఁ గోపము పూనలేదు. యోగారూఢుఁడైన వానిని వాని యింద్రియములవలె ఆ భూపతిని వాని భృత్యులును పౌరులను "యథారాజా తథా ప్రజా" అను న్యాయమునుబట్టి అనుసరించిరి.

* ఇంక రాకొమరుఁడు కోర్కె లెనయుచుండ
వర పయోధరయును యశోధరయునైన
యా యశోధరయందు సిద్ధార్థుఁడు కనె
రాహు రిపుచంద్రముఖు రాహులాఖ్యసుతుని॥ 21

---

* సిద్ధార్థకుఁడు ముసలిరోగి మృతులను జూచినపిదప తపస్సునకు పోవుటకుకొంచెము ముందుగా అతనికి రాహులుడు పుట్టినట్లు బౌద్ధ గ్రంథములందున్నది. అశ్వఘోషుడు ముందె పుట్టినట్లు రచించెను

శుభపుత్రుండయి ప్రీత చిత్తుఁడగు నా శుద్ధోధనుం డన్వయం
బభివృద్ధింగన నెట్లు పుత్రజననం బందున్ ప్రమోదించె నీ
శుభ పౌత్రున్‌గని నప్డుగూడ నటులే శోభిల్లిలోనన్ సుఖా
నుభవంబొందుచుఁ బొంగిపోయి కడు ధన్యుంగాఁ దలంచెన్ దనున్॥

"చెలఁగి సుతుమీఁద నాకెటుల్ స్నేహమొదవె
నటులె సుతునికి నెంత స్నేహంబు నొదవు
నొక్కొ" యని పొంగి స్వర్గంబు నెక్కుకొఱకు
క్షితిపుఁడా యాయి కర్మల చేయఁదొడఁగె॥ 23

కృతయుగంబునందలి రాజ వృషభులెట్లు
యశమె కాంక్షించి నడచిరో యటులె రాజు
శుక్ల వసనాల్ విడకె తపస్సులను జేసె
స్వల్ప హింసయు లేని యజ్ఞాలు చేసె॥ 24

క్షితిపు శ్రీచేత తపసు శ్రీచేతఁ బుణ్యుఁ
డయిన నృపతి మెఱసి యన్వయంబుచేత
బుద్ధిచే నడతచేత శుద్ధమైన
వర్చసొప్ప సహస్రాంశువలె వెలిగె॥ 25

సుతుఁడున్ వర్ధిలగా స్వాయంభువుని గొల్చెన్ జపించున్, సదా
వ్రతముల్ చేయు, సృజించు బ్రహ్మవలె నశ్రాంతంబు చేయంగ తే
నితపంబుల్ పొసరిచె, శస్త్రములనేనిన్ వీడె శాస్త్రంబులన్
మతి శోధించె శమంబు పొందె నియతిం బాలించె నెల్లప్పుడున్॥ 26

వశిపోలెన్ విషయాలవైపు చనఁడా ప్రాంతాలు దేశంబులన్
భృశమున్ జూచెను తండ్రిపోలె సుతకై స్వీయంపు సామ్రాజ్యమున్
వశమందుంచియ యేలు, వంశమునకై పాటించెఁ బుత్రున్ సదా
యశమున్ గాంచుఁ గులంబొడల్ దివికై ధర్మార్థంబు నాత్మన్ గనెన్॥

అతఁడిటు వివిధ ధర్మంబు లాచరించి
పెద్ద లాచరించెడి శ్రుతి సిద్ధమైన

వ్రతములను జేయు, నెటులైన సుతుఁడు వనికి
చనకయుండుఁ గాకయని ప్రార్థనలు చేయు॥ 28

తమదు లక్ష్మిని రక్షింపఁ దలచు నృపులు
ఎపుడు పుత్రుల రక్షింప నెంచు చుంద్రు
ధర్మకాముఁడైయైన యీ ధరణి పతియె
ధర్మములు ద్రోసి, విషయాలఁ దనయునుంచె॥ 29

సాటిలేని సత్త్వాలు బోధిసత్త్వాలైతె
ఆత్మజులఁగని విషయంబు లనుభవించి
వనులఁజనిరి, మూలము గట్టిదైన నతఁడు
బోధి కలుగుదాఁక విషయంబుల భజించె॥ 30

ఇది

ఏడవ యాఖ్యానము

బుద్ధ భగవానుని చరిత్ర

ఎనిమిదవ యాశ్వాసము

సిద్ధార్థుఁడు పురము చూడఁబోవుట

ఇటులుండ నొకప్పుడా రాకొమరుఁ డాపురివెలుపల

మెత్తని పచ్చిక బయళుల
మత్తిలు మగకోయిల ధ్వని మార్మ్రోగు తరుల్
హత్తిన తమ్మి కొలనుల జ
గత్తుల గీతాల వనులు గలవని వినియెన్ ॥ 1

వనితల కింపగు పురి యుప
వనముల రమణీయ దృశ్య భరదేశములన్
విని, యింటఁ గట్టిన గజ మ
యిన యతఁడు వెలి వనముల కేగందలఁచెన్ ॥ 2

తన కోర్కెల ముద్దయయిన
తనయుని భావంబును విని ధరణీపతి యా
తన ప్రేమకు సిరికి వయసు
కనువైన విహారయాత్ర కాజ్ఞాపించెన్ ॥ 3

మరలింపించెను రాజమార్గముల నేమాత్రంబు నార్తుల్ చనన్
తిరుగన్ మాన్పెను నింద్రియాంగవికలున్ వృద్ధున్ వ్యథార్తున్ పథిన్
అరయన్ బాపెను శాంతితోఁ గృపణు దైన్యగ్రస్తు రోగిన్ పురిన్
కరమున్ శ్రద్ధగ రాజవీధులను సింగారింపఁ జేసెన్ మదిన్ ॥ 4

సిరిశోభల్ వెదఁ జల్లు రాజపథిలో శ్రీమంతుఁడాతండు త
త్పురి యుద్యానవనుల్ గనుంగొన వినీతుల్ సేవకుల్తోడ గ్ర

మ్మరఁ బ్రాసాద తలంబునుండి దిగి సమ్మాన్యాత్ముఁడౌ తండ్రి ముం
దరికేతెంచి యనుజ్ఞ పొంద నిలిచెన్ నమ్రోత్తమాంగంబుతో॥ 5

వచ్చినసుతుఁగని, వెలికిన్
వచ్చెడు కన్నీళ్ళతోడ న్వసుతు శిరస్సున్
హెచ్చిన ప్రేమను మూర్కొని
యిచ్చె ననుజ్ఞనుడిఁ; ప్రేమనివ్వాఁడు మదితో॥ 6

అతఁడంతన్ జిఱుపైఁడి కుంభములు శీర్షాగ్రంబులం బొల్చును
న్నతమౌ నాల్గు హయాలు పూన్చిన హిరణ్యాంపున్ రథంబెక్కి స్నే
హితుఁడై యుత్తముఁడైన సారథియు నేర్పొప్పాఱఁ దోలన్ సతీ
యుతుఁడై భాసిలి బైలుదేఱె నగరం బొప్పార వీక్షించుచున్॥ 7

విచ్చినపూలుజల్లి నలువీధులఁ దోరణముల్ రచించి పై
కెచ్చి చలించు పల్ ధ్వజములెల్లెడఁ బిల్చుచునుండ, యోగ్యమౌ
నెచ్చెలికాండ్రు తోడఁజన, నింగిని చుక్కలతో వెలుంగుచున్
వచ్చిన చందురుంబలెను వచ్చెను నాథుఁడు రాజవీధికిన్॥ 8

వేడుక హెచ్చఁ గన్నులను విప్పియుఁ జేటల యంతవేయుచున్
గూడియు నీలికల్వలను నున్నగఁ గప్పిరొ యేమొ యన్నటుల్
చూడికికిన్ మనోహరత చొప్పడ నొప్పిన రాజవీధి న
ల్లాడుచు చేరి పౌరులు నృపాత్మజుఁ గాంచిరి ప్రోగులై కడున్॥ 9

కొందఱు సౌమ్యతఁ బొగడిరి
కొందఱతని ద్యుతికి మ్రొక్కి కొలిచిరి వినతిన్
కొందఱతని శ్రీ మెచ్చిరి
యెందఱొ దీర్ఘాయు వొందనిడి రాశిస్సుల్॥ 10

పందు కుటీరమునుండియు
మెండగు భవనాలనుండి మేకొని జనముల్
తండోప తండములుగా
దండిగ మొక్కి రటువచ్చు దైవాని కటుల్॥ 11

మన యువరాజిటు వచ్చెడు
నని భటులన విని ప్రమదలు హర్మ్య తలంబుల్
పనివడిని నెక్కి చూచిరి
మనసంతయుఁ గండ్లపైనె మసలించి కడున్॥ 12

మొలనూళ్ళు జాఱ పడినను
కలఁత నిదురనుండి లేవ కనువిడకున్నన్
తెలియుటఁ దదాగమనము
వెలఁదులు నగలూనక పరువెత్తిరి చూడన్॥ 13

వడి మేడమెట్లు దిగు తఱి
తడఁబడు నడుగుల దబదబ ధ్వానంబులకున్
నడుముల రశనల, యందెలఁ
బడుధ్వని గృహపక్ష గణము భయపడిపఱచెన్॥ 14

ఒకరినొకరు రాశికొనుచు నుఱుకుచుండి
యుత్సుకత భామినులు పోవుచున్నఁగాని
నడుము క్రింది పైభాగముల్ వడిగఁబోవ
నీక యవి యావు బరువౌచు నెనఁగి యుండు॥ 15

శీఘ్రముగఁ బోవు శక్తితోఁ జెలఁగికూడ
ఒకతె నడకావి పోవక యుండెఁ ద్వారగ
సిగ్గుచే రహస్యముగఁ దాల్చిన విభూష
లొకరికిని గానఁబడకుండ నుంచఁదలచి॥ 16

భూషలొండొండు రాసుక ప్రోగుపడియె
కుండలాల్ గంద్రగోళాన క్షోభ పడియె
తాల్చిన నగల గణగణ ధ్వానులతోడ
గొణిగి కిటికీలు శాంతిని గోలుపోయె॥ 1

కుండలా లొండొకటి రాసికొనుచు నుండ
వేగ కిటికీల నుండియు వెలికివచ్చు

సిద్ధార్థుఁడు పురము చూడఁబోవుట

సంగనల మోము దామరలందమీను
సౌధముల వ్రేలఁ దీయు నబ్జములువోలె॥ 19

యువతులు కిటికీలఁదెఱచి
యువరాజుం జూచుచుండ నొప్పెఁ బురంబుల్
స్వవిమానములం దచ్చర
యువతుల నెక్కఁగఁ గనుగొను వ్యోమము వోలెన్॥ 20

పయినుండి క్రిందికిఁ బ్రమద ల
రయ వారిలకుఁ జనఁగోరు లాగునఁ దోచెన్
పయికిం గనుఁగొను పురుషులు
వియత్తలముఁ జేరఁగోరు విధమును దోఁచెన్॥ 20

సిరిచేత వయసువేతన్
గరముజ్జ్వలుఁడయి యతఁడు ప్రకాశింపఁగ నా
పుర వనితలు తలంచిరి యీ
తరుణుని సతి యెంత పుణ్యాతరుణియో యనుచున్॥ 21

ఆజాను పీనబాహుం
డీజన పతికొడుకు చూడ సాక్షాత్స్మరుఁడే
శ్రీఁ జనఁ ద్యజించి ధర్మమె
తాఁ జేపట్టునని సతులు తలఁచిరి మేలున్॥ 22

ఈ పగిది నయము రుచిగల
యా పౌరులచేత నిండి యలరెడు పురమున్
వేపుగఁ గని మెచ్చి తలఁచె
నా పుణ్యుఁడు క్రొత్త జన్మమందిన యటులన్॥ 23

సిద్ధార్థుడు ముసలివానిని రోగిని మృతుని జూచుట

అప్పుడు హర్షభరితమౌ
నప్పురి శుద్ధాధివాసు లమరులు దివముం

జొప్పునఁ గని బోధకుఁగా
నప్పుడె సృష్టించి వృద్ధునంపిరి యతులన్॥ 24

ముసలితనము నిండిన ముదుక నరసి
ఇందఱవలె నీతండు లేడేమి యనుచు
కదలికేలేని దృష్టితోఁ గాంచి యప్పుడు
సారథినిబిల్చి యడిగెను క్ష్మాప సుతుఁడు॥ 25

నరుఁడితం డెవనండో సూత! నెఱసెజుట్టు
కఱ్ఱచేఁ దాల్చెఁ గన్బొమల్ కనులఁగప్పె
ఒడిలిపోయిన యొడలితోనుండె నిద్ది
వీని ప్రకృతియా లేకెట్లు వికృతిగలిగె॥ 26

అని యతులు రాజతనయుండు నడుగ సూతు
డిందులో దోష మేమున్నదింక ననుచు
దేవతలచే నతనిబుద్ధి దీప్తిచెడగ
నిట్టులనె దాచవలసిన దిద్దియయ్యె॥ 27

"హంతకి రూపసంపదకు నార్తి బలంబుల కెల్లవానికిన్
హంతకి సర్వహర్షముల కాది సమస్తపు దుఃఖపంక్తికిన్
హంతకి సర్వసంస్మృతికి హంతకి నింద్రియ వాజిరాజికిన్
నెంతని చెప్పవాఁడ జర యయ్యది యీతఁడు చిక్కె దీనికిన్॥ 28

బాల్యమున నితఁడును పాలు త్రాగినవాఁడె
బాలుఁడైన నాఁడు నేలఁ బ్రాకె
వరుస యువకుఁడౌచుఁ బ్రాయమొందిన వాఁడే
పొంచి వీని మ్రింగె ముసలితనము॥ 29

ఇట్లు ఆ సారథి చెప్పఁగావిని మతి చలింప రాకుమారుఁడిట్లు పలికె "అయితే నాకును ఈ వికార దోషము గలుగునె" అని పలుకుటయు నపుడు సూతుఁ డిట్లనియె "ఓ రాజతనయా! నిస్సందేహముగా ఇట్టి వృద్ధావస్థ నీకునుకాలవశముచేఁగలుగును. రూపమును నశింపఁజేయు ఈజరనందఱును

ఎఱుఁగుదురు. లోకము దీనిని పొందుచునే యుండును అని." అపుడా మహాత్ముఁడైన కుమారుండు పూర్వాలోచనలచే శుద్ధమైన బుద్ధిగలిగి అనేక కల్పములనుండి ప్రోగుపడిన పుణ్యకర్మలు కలవాఁడై ముసలితనము సంగతి విని దగ్గఱగా గొప్ప పిడుగు పడఁగా హడలిపోయిన గోవువలె సంవిగ్న స్థితిని పొందెను అంత దీర్ఘముగా నిట్టూర్చి తన తలకంపించిపోవ ఆ వృద్ధునివైపు నేత్రములుంచి, ఆశ్లే సంతోషముతో కులుకు జనులనుగూడ నిరీక్షించి సంవిగ్నుఁడై యాతఁ డిట్లు లనియె ఇట్లు ముసలితనమువచ్చి వీఁడుబీద, వీఁడు రాజు అను భేదము లేకుండ స్మృతిని రూపమును పరాక్రమమును జంపుచున్నదే ఇంకను లోకము స వేగమును పొందదేమి ప్రత్యక్షముగా నిట్టిది చూచుచుఁ గూడ నిట్లున్నదె సరె కానిమ్ము సూతః గుఱ్ఱములను ఇంటికి మరలింపుము. ఈ పూవుదోటలో జరాభయముచే నా మనస్సు దుఃఖించుచుండ నా కింకెక్కడి యానందము" అని రాకొమరుఁడనఁగా విని ఆ రథసారథి రథము నింటివైపు మరలించెను. ఆ సిద్ధార్థుఁడు అపుడు చింతావశుఁడయి తన భవనము శూన్యమునువలెఁ బ్రవేశించెను.

ఎపుడయితే నృపాత్మజుఁడు నింటికి విస్మృతి చెందనెంచెనో
అపుడదిగో జరా భుజగి యల్లదిగో జర మ్రింగవచ్చె నిం
కిపుడెటు పోదు" నంచు నటునేనియు శాంతిని పొందలేదు తా
నపుడు మఱిన్ మఱిన్ జనకు నాజ్ఞను పొంది చనెన్ వనాళికిన్॥ 30

అవల దేవత లొక రోగియైన నరుని
సృజనచేసి రాకొమరు వీక్షింపఁజేయ
నపుడు సిద్ధార్థుఁ డవ్వాని నరసి మరల
సూతుఁ బల్కె నతని వైపె చూచుచుండి॥ 31

"లావయిన పొట్ట, రోజుచు శ్రమను వణఁకు
నొడలుగల్గి యంసములు బాహువులు వ్రేల
చిక్కి పాండు రోగంబుచే స్రుక్కి 'అమ్మ'
అనుచు నొకనిఁ బట్టుకొను నీ మనుజుఁడెవఁడు॥ 32

అపుడు సారథి యనె సౌమ్యః యనని మేన
ధాతువులు ప్రకోపింప వృద్ధంబయైన

వ్యాధిచే నీ మహానర్థ మయ్యె నింక
శక్తుఁడయ్యును దీన నశక్తుఁడయ్యె॥ 33

అనఁగ సిద్ధార్థుఁడనె జాలి నతనిఁ జూచి
ఇట్టి దోషం బతనికయ్యెనే మఱింక
నందఱకుఁ గూడ నగు నొక్కొ యనుచు నడుగ
నంత నా సూతుఁడనియెను నతనితోడ॥ 34

ఆ సూతుఁడు "కుమారా దోషము సామాన్యమైనదే ఇట్లే లోకము రోగముచే బాధింపబడును మఱి సంతోషమును పొందదు" అని. ఇది విని రాకొమరుఁడు నీటిలోఁ గెరటములచేఁ జలించు చంద్రునివలె వణఁకుచు దీనముగా మెల్లని స్వరముతో నిట్లనెను. అహో మనుష్యుల యజ్ఞాన మెంతటిదో రోగభయముచే బాధపడుచున్నను నమ్మకముతో లోకములోనున్న యీ రోగముచే ముక్తులుకాక కూడ నవ్వుచున్నారే" సూత మన రథము ఇంటివైపు మరలించుము రోగభయము వినఁగా నా మనస్సు సంకోచపడుచున్నట్లున్నది. అనఁగా నా సారథి రథమును మరల నింటికి మరలించెను.

ఇటు కుమారుఁడు రెండుసార్లేగి తిరిగి
వచ్చుటనుజూచి రాజిట్లు వచ్చెనేమి
యని విచారించి యుద్దిశౌచాధికారి
లోటని యలిగె, వేయఁడు క్రూరశిక్ష॥ 35

కాంచి మఱి సుతు నధిక భోగములనుంచి
యింద్రియంబులు చలమాట నితండు మనల
నెన్నఁడును వీడఁబోఁడని యెంచి లోన
నృపతియెక్కువ దుఃఖింపఁ డిందుకొఱకు॥ 36

ప్పుడైతే కుమారుఁడు మది యింద్రియముల
ంతిపురమున నానంద మందలేదొ
యపుడు రుచి మార్పు చేయ మేలగు నటంచు
నటు రసాంతరమౌ యాత్ర కనుమతించె॥ 37

స్నేహమునఁ బుత్రభావమున్ దెలిసి రాజు
రాగబాషంబులెడ విచారంబుమాని
కళలలో జాణలౌచు యోగ్యాలుగ నున్న
వారకాంతల నటునుండఁ బనుపు చేసె॥ 38

బహు విశేషంబుగా రాచబాటలెల్ల
కడుఁ బరిశీంచి వడి నలంకారములను
గూర్చి సూతునిన్ రథమును గొత్తవానిఁ
జేసి కొమరుండు వనులేగఁ జెప్పిపంపె॥ 3

అపుడటుల రాజపుత్రుఁడు నరుగుచుండ
దేవతలు గూర్చిన శవంబు దీసికొనుచు
కొందఱటు మోసికొని పోవఁ గొమరుఁడింక
సూతుఁడును జూచిరిఁకెవరుఁ జూడలేదు॥ 40

అంత రాజసుతుఁ డడిగె "నాతఁ డెవరు
నల్గురటు మోసికొని పోయినా రదేల
వానివెంబడి దీనులై దేనికొఱకు
ఏడ్చుచుం బోయెదరంద ఱలంకరించి గూడ॥ 41

అవల శుద్ధాత్ములైన శుద్ధాధి వాసు
లైన దేవులచే బుద్ధియఱఁచఁబడఁగ
చెప్పరాని దైనను దీని చెప్పె సూతు
డర్థ యుక్తముగా మఱి సిద్ధార్థునికిని॥ 42

బుద్ధి యింద్రియ ములు ప్రాణములును పోవ
గాఢ నిద్రచెంది స్మృతియును గడకులేక
తృణము కాష్ఠము వలె నౌచుఁ బ్రియ జనంబు
ఎంతగా పెంచి ప్రోచిన నిట్టిపోవు॥ 43

అనుచు సూతుఁడు చెప్పిన నాలకించి
మనసు క్షోభింప నాతఁ డిట్లనియె నపుడు

ఏమి యిది వీనికొకనికె యిట్లు గలిగె
గాక సర్వజనులకిట్లె గలుగు నొక్కొ॥ 44

అనఁగ సూతుఁడనెను సిద్ధార్థుతోడ
జగతి నందఱకును గూడ సంభవించు
హీనునికిఁగాని నడిమియొ వానికైన
నెంతటి మహాత్మునికి తప్పదిటులు చావు॥ 45

అంత నాతఁడు ధీరుఁడై యైనఁగాని
చావుమాట విన్నంత విషాదమొందె
అంసము రథపు నొగలకు నానుకొనుచు
ఆనియె గంభీరమౌ స్వరంబును ధరించి 46

నిష్ఠయిది యెల్ల ప్రజలకు నియతమైన
లోకము భయంబు విడి శ్రద్ధలేక యుండి
జనుల మనసెంత కఠినమ్మొ యని తలంతు
* చెంత చావుంచికొని యెంత నిశ్చింత నుంద్రు॥ 47

కనుక సూత! రథంబును వెనుక త్రిప్పు
ఇది విహారమునకు కాల మదనుగాదు
చావు గలుగునని యెఱిగి సమయమందు
మనసు గలవాఁ డెవండు ప్రమాద మొందు॥ 48

ఇట్లు పలుకుచున్నను సూతుడింక వినక
రథము నింటికి త్రిప్పక రమ్యమైన
బహు విశేషములును గల్గి పద్మ సరసు
లొప్పు వనము వైపునకును త్రిప్పె రథము॥ 49

పరువై విచ్చిన పూల చిన్ని తరువుల్ పొల్పార సంపూర్ణమై
పరువుల్ తీసెడి మత్త కోకిలల శ్రావ్యంబైన గానాలు, తా

* చావు ముందుంచుకొని నిశ్చలత నుంద్రు

మర పువ్వుల్ గల యందమైన దిగుడుం బావుల్ విరాజిల్లు నా
విరిదోటన్ గనె నందనోపవనమే విచ్చేసి నట్లుండఁగన్॥ 50

సుందరాంగుల నూత్నలీలల సుందరంబగు నా వనిన్
మందమైన మనస్సు వెన్కకు మర్లుచుండఁగ నాతఁడున్;
అందమొల్కెడి యచ్చరల్ గల యందమౌ నలకా పురిన్
కొందలం పడుమాని పోలిక కొంకు చేగె బలాత్కృతిన్॥ 51

ఇది

ఎనిమిదవ యాఖ్యానము

బుద్ధ భగవానుని చరిత్ర

తొమ్మిదవ యాశ్వాసము

ఉదాయి కాంతలకు సిద్ధార్థుని మనస్సును హరింప బోధించుట

సీ.

ఎదురేగి చపలాక్షు లితనికి స్వాగతాల్
    విరిదోటనిచ్చిరి వరుని కళ్లు
ముందుండి తావ మొగ్గఁ బోలు చేతుల నభి
    నందించి రుత్ఫుల్ల నయన లతివ
లతని చుట్టును జేరి యతను తప్తలు కాంత
    లచల చక్షులఁ ద్రావిరతని రూపు
చారు భూషలఁ బోలు సహజగుణాలున్న
    యతని నెంచిరి మూర్తి నందుస్మరుఁగ

సౌమ్యమును ధైర్యమును జూచి చానలితని
క్షమకు సాక్షాత్తు గుప్తాంశు చంద్రుఁడనిరి
కొంద ఱావులించిరి నిట్టూర్చి కొందఱరసి;
రతని మహిమచేఁ బల్కరు నవరు నగరు॥ 1

ఇటుల నిశ్చేష్టలై చేయ కెదియు నిల్చి
ప్రేమ విహరలైనట్టి కామినులను
కని పురోహిత సుతుఁడు ధీఘనుఁ డుదాయి
యనియె నేర్పుతోఁ బ్రమదల నరసి యపుడు॥ 2

సకల కళా ప్రవీణలరు సర్వ మనోగ్రహణాతిపండితల్
సకల సురూప సంపదల జాణ లిటున్ గుణ ముఖ్య శోభితల్

భ్రుకుటి గుణాల, నుత్తరకురుక్షితులేనియు శోభగూర్తురే
యుఁకను గుజేరు పుష్పవని నీ ధరనెల్ల నలంకరింతురే 3

మీరలు చేయలేని దెది మేదిని, మౌనుల వీతరాగులన్
ధీరులఁ గంపమొందునటు నేర్పునఁ జేయగలారు; యప్సరల్
వేరఁగఁదీయు దేవతల చిత్తము సైతము నుత్తలంపడన్
గూరిమిఁ బట్టఁగాఁ గలరు కోవిదలౌదురు సర్వవిద్యలన్ 4

భావముల జ్ఞానములచేత హావములను
రూపచాతుర్య సంపద చూపిమిగుల
స్త్రీలనే వశపఱచుకోఁ జాలుశక్తి
వెంతఁగలదు నరులమాట చెప్పుటేల 5

అట్టిమీరలు మీ విషయంబులోనె
వడిగనిట్టివారైనఁ జెప్పెడిదియేమి
మీ స్వభావమునొప్పము మేము; నిదియె
ముగ్ధనవవధులకు గొల్ల బోంట్ల కొప్పు 6

ఇతఁడు ధీరుండు శ్రీమంతుఁడేని యువతఁ
గడు ప్రభావశాలియు మహాత్ముఁడును నౌతఁ
గాని స్త్రీలకు నింతటి కంటెనధిక
శక్తి గలదుగా ఇంక నిశ్చయము గొనుఁడు 7

మును కాశి సుందరి యనువేశ్య, సురలకు
దుర్ధర్షుఁడౌవ్యాసుఁ ద్రోచెఁగాల
జంఘయన్ వేశ్యకోసమ్ము మంథాల గౌ
తముఁడమ్మె శవముల ధనము గొనియె
దీర్ఘ జీవనమొంది దీర్ఘతపసుచేత
గౌతమఋషి నీచకాంతఁ బొందె
స్త్రీలనే యెఱుఁగని ఋశ్యశృంగమహర్షి
కాంతనె గని పెండ్లి సౌఖ్యమొందె

ఇంక మౌని విశ్వామిత్ర ఋషి ఘృతాచిఁ
గలిసి పదియేండ్లునొకరోజుగాఁ దలంచె
ఇట్టి యాయాయి ఋషులను నిట్టిస్త్రీలె
ప్రేమ ముంచి రేయుపకుండా యేమెలెక్క 8

కనుక మీరు స్వేచ్ఛగ యత్నమును బొనర్చి
డిట్టినృప వంశలక్ష్మి యింకెట్లుపోవ
కుండుత, మెవరేన్ తగుయువకుని హరింత్రు
స్వాల్పునో పెద్దనో హరించు వారె స్త్రీలు. 9

స్త్రీలు సిద్ధార్థుని మోహపరచ యత్నించుట

అని పలుకుచున్న యాయుదాయి వాక్యములు విని బాణములచేఁ గొట్టబడిన వారువలెనయి ప్రమదలు ఆ రాకొమరుని నెట్లయిన వశపఱచుకొనఁ గోరి పట్టుదల వహించియుండిరి. ఆప్రమదలు తమ భ్రూవిలాసలు పఱపి హావభావములుచూపి కోఁ గన్నులుచిమ్మి, చిఱునవ్వు వెన్నెలలు కురిపించి వయ్యారపు నడకలు నడచి భీతభీతలువలె కన్నులతనిపై జిమ్మిరి రాజు నానతిచేను రాకుమారుని మెత్తదనముచేతను మదమునకు మదనునికిని వశలయి శీఘ్రముగాఁ దమయందలి యవిశ్వాసమును విడిచిరి మఱియు నతఁడు కామినీ జనములావరింప ఆడ యేనుంగులచేఁ జుట్టుకొనఁబడిన యేనుగువలె ఆ హిమాద్రి వనమున సంచరించెను. అందఱు స్త్రీలయందు వైభ్రాజోద్యానమున నప్సరసలతో నింద్రుఁడువలె రాజిల్లెను మరియు నొడలు మఱచిన భామినులు తమతమమృదు మధురమైన వచనావయవముం చేనొత్తి గ్రుచ్చి కవుంగలించుకొనిరి

సుంత వంగిన మెత్తని సోలుకేలుఁ
దీవయలరు నజల యొకత్తెయుఁ దటాల్న
పడుచున్నటు లెదా యొకనంక పెట్టి
నృపతనయు గట్టిగఁ గౌఁగలించుకొనియె 10

స్త్రీలు సిద్ధార్థుని మోహపఱచ యత్నించుట 33

రాగివలె నెఱ్ఱనౌ నధరంబు గలిగి
స్వాదు సీధు గంధము వెదఁజల్లు మోము
దగ్గఱగఁ జేర్చి చెవిలోన దయితయిదిగొ
ఈఁడ హాస్యము వినుమని యిట్టియాడె. 11

గందపుంబూఁత తడియాఱకయె దలిర్చు
నిచట మకరికా పత్రాల్ రచింపుమంచు
కేలుస్పృశియించు కోర్కెతోఁ గేలు చాపి
యూఱ యిడుచున్నయది వోలెననియె నొకతె. 12

మత్తు చేమాటిమాటికిమసలిపోలు
వంక పెట్టినిలవు జరీవలువ జార్చి
రశన కొంచెము కన్పింప రమణియొకతె
మెఱయు మెఱపుదీవియరాత్రి కరణిమెఱపె 13

పైఁడిమువ్వల మొలనూళ్ల ధ్వనులుగుమ్మ
వలిపవుంబట్టు వలువయుఁ బయినిగప్ప
శ్రోణులను జూపుచును పువుఁబోణులంతఁ
కొంద ఱొయ్యార మొలికించి విందులిడిరి. 14

విరియఁబూచిన మామిడి విరులరెమ్మ
పట్టుకొని స్వర్ణకలశాల వంటి నిండు
నవయవంబులఁ జూపుచు మిగుల కొంద
అధిపతనయు నాకర్షింప నటఁజరింత్రు 15

నిండుదామర కొలనులనుండి వచ్చి
చేతఁదామరపువు భాసిల్లఁ దాల్చి
పద్మలోచన యొకర్తె పద్మవదనుఁ
డౌనితనిఁజేరె పద్మంపు శ్రీనిబోలి 16

మధురమై యర్థయుక్తమై మృదుపదాఢ్య
మైన యొకగీత మభినయాంచితముగ

నొకతె పాడెఁ గటాక్షంబులకును దూర
మైతివని స్వప్నతని దూషాడునటుల 17

ఒకతె కనుబొమ్మ స్మరుధనుస్సొకటి వడిగ
చిమ్మి శుభవక్త్రరుచితోడఁ జేరి వెనుక
దిరిగి ధీరలీలల చేత ధీరునతని
నందమగు చేష్టితంబుల ననుకరించె 18

బలిసి గుండ్రమైన యవయవాలు గుమ్మ
వియుగఁ బడినవ్వఁ గుండలాల్ తిరుచుండ
నీవుపూర్తిచేయుమి దీనినింకనను చు
నింక గట్టిగ నవ్వ వర్షించెనొకతె 1'

తప్పుకొనిపోవు నాతనిన్ దరుణులన్య
లలరు దండల పాశాల నిలిపి కట్టి
రింక కొంద ఆక్షేపించి మృదువులైన
మధుర వచనాంకుశములంబఱపి రతిగ 20

ప్రణయ కలహాలు కల్పించి ప్రమద యొకతె
మావిపూతల గుత్తిని మడచిపట్టి
పుష్పమిది యేరిదని పోయియడిగి
మత్తుచేత విహ్వాలయొము మసలితిరిగె 21

ఒకతె పురుషునివలె రీవి యొలుక నడిచి
అకృతిని గూడ సరిగానె యనుకరించి
ఆడవాళ్ళకు లోఁబడి యోడిపోతి
భూతలినెట్లు గెలుతువో చూతమనియె 22

ఫుల్లలోలేక్షణ యొకర్తు నల్లఁగలువ
ముక్కు దరిహత్తుకొని తావి మూర్కొనుమను
మత్తుచే మధురముగ మాటలనుచును
పార్థివాత్మజు నూరకె పలుకరించె 23

ప్రభువ! యిటుచూడు మధుగంధవాసియైన
పూతతో చెట్లు మామిడి మురువులొలుకు
అందె బంగరు పంజరమందు బద్ధ
మైన యటులు కోయిల తెగనార్పుచుండె. 24

అదె యశోకముచూడు కామాంధులకును
శోకమును వృద్ధిచేయుచుఁ జొప్పు మీఱు
వహ్నిలోఁబడ దహియింపఁబడినయట్లు
భ్రమరము లవె ఝుమ్మన చేయు భ్రమణములను 25

మావిరెమ్మచేఁ గవుఁగిటం బట్టబడిన
తిలకవృక్ష మిదే చూడు మలరెనెటులు
పసుపు మైఁబూఁత యలరారు భామకేగి
విడిన తెల్లబట్టగల నరుఁడొ యనంగ॥ 26

ముద్ద చేసిలత్తుకఁ బోలునిచటి
ముద్దగోరింట పువ్వును పొంచిచూడు
స్త్రీల చిరుగోళ్ళచే బెదరింపఁబడిన
వాఁడు వోలెను నెంతగా వంగియుండె॥ 27

చివురులు నిండిన చిరు నశోకముచూడు
మనకేలుద్యుతి సిగ్గుగనుచు నుండె
తటిసిందువారాల దనరు దీర్ఘికచూడు
తెల్లబట్టఁ బరుండు స్త్రీని బోలె
స్త్రీల మాహాత్మ్య మీక్షింపు మీచక్ర
వాకము భటునట్లు పడతిఁజేరు
మత్తిల్లు కోయిల మధురధ్వని వినుము
మఱొక కోయిల ధ్వనిం బ్రతిగఁగూసె॥

ఏమియీ వసంతము పక్షిబృందములకు
మదము రప్పింపఁ గలుగును మదికిగాని

జ్ఞానిననుకొనుచు నచింత్యమైన దాని
నెంచు నరునకు మదమును నీయఁగలదె॥ 28

ఇటులా యువతులు మన్మథునిచే విశృంఖలముగా నుద్దీపఁజేయఁబడినచిత్తముగలవారై ఆ రాజకుమారు వివిధోపాయములచే ఆకర్షింపనుపక్రమించిరి. అంత నారాజకుమారుండు మరల

అతఁడా ఖండలు నందనంబటులు రమ్యంబై, వికచాబ్జాత్రసం
తతి విద్యాగృహమై, యనంగునికి నూత్నంబైన తూణీరమై
నకతోజ్జృంభిత షట్పదాంగనల స్వేచ్ఛాషద్యాగేహంబున
ద్భుతమైనట్టి వసంత లక్ష్మిగృహమౌ, తోఁటన్ జనెన్ గ్రమ్మరన్ 29

సకలచరాచరంబులకు సర్వావిధంబుల వందనీయుడై
ప్రకటితుఁడైన యాయతిథిరాకను గన్గొని మెల్లమెల్లగా
లికిఁదల వంచి కొంజివురుటాలల దోసిలిపట్టి స్వాగతం
బకలుషరీతినాయువ వనాంచిత వృక్షములిచ్చెనంతటన్ 30

పుష్పాదుల తిన్నెలందముల్ పోనియున్న
పడినపూవు మరందాలఁ దడిసియున్న
రాలిన ప్రసూనములకాన్కలను దనర్పు
పూలదోఁట వీరుండు విహారాలు సలిపె॥ 31

లలితగాత్ర విక్షేపాలు నజలపాట
లలరు కోయిల కూతలు లలితరవము
లలరు చుండెడి యుద్యానముల షికార్లు
సరిగనది మాదుసంగీత కాలఁబోలు 32

తరుల విరులను గోయఁగఁ దలచుచుండి
వంకరగు కురుల్ చెలువూరు వనితలంత
మందమందముగఁ జరించిక్ష్మాప సుతుని
కొలువుకై వచ్చెడి దేవతలయా చెలువు గాంత్రు 33

విరివని విహరించు హరిణ నేత్రలపాట
లాలకించి యల్లనల్లఁ దిరిగి
సిగ్గుపడుచునున్న చెలువము లొప్పఁగ
నొగివసంత పికము లూరకుండె 34

అందెల రవళివంకతో నిందునన్న
సుభ్రు! బాధపెట్టకుమని శోకమొంది
కోరుచున్నదివలెఁ బద్మ కోమలమగు
నంఘ్రి చేనశోకము నొత్తియల్లఁ దాకె॥ 35

తరుణీజనుల కాలి తాకిడిని సైఁపనిది పోలెనొక యశోకలత క్రొంజివురు ప్రసవముల వంకతో కోపాగ్నినివలె విడిచెను. సుధామరీచి ద్యుతిశీతలమైన పాణిసుఖస్పర్శచేత నొకతెపైకి పొడుచుకొనివచ్చుచున్న మొలకలుగల గగుర్పాటు గలమావిగున్నను పన్నగత్వమును పొందించెను. వెంటనే ఒకమామిడి గున్నమదనునికభిమాన కరములై పాంథ జనులకు బాధ కలిగించునవాంకురములను ప్రసవించెను ఒకతె సౌగంధి కేందీవరములచేఁ బరిమళించు ప్రాతమాధ్వీక రసమును పుక్కిటబట్టియుమిసి పొగడను అశోకముగా జేసెను ఒకప్రమద పూలు లతలతోఁ గ్రుచ్చి విచిత్రమైన మొలనూలును జేసెను. నవమాలిక మఱి సంపెగపూలను దెచ్చికురులందు ముడిచి తనకేశపాశమును మదనుని యంబుల పొదిగా నొకతె రచించెను. కొమ్మను బలిమితోవచ్చి పూవులు గోయుచున్న యొకతె కండ్లతోఁ గోపముతోవలె నశోక తరువు పుప్పొడి చల్లెను. నాచిపుడుఁ గేలుతో ఇది పోరాడఁ దలఁచుకొన్నదే చూడుమేమిచేయుడునోయని యొకతెలీలగా మామిడిపూతను ఖండఖండములుగజేసెను ఒకతె సిందూరమువంటి శేఫాలికల పుప్పొడితో సఖురాలి నుదుట తమాల పత్రము నంటించెను. ఒకతెకొమ్మ వంచి దయతో కొంజివురు కోసి ప్రియుని కంఠమందలి మణిహారమును దీసివైచి దానిచోటపెట్టెను ఒకతె ప్రియుని చెవిలో కమ్మనుంచి భుజలతికలచే బంధించి కంఠమును ముద్దిడెను ఒకతె తనయొదలినెల్ల పూఁతతోనింపి మదనాయు. పుష్పాది దేవతల శోభను జూపెను స్తనపుఁ బూగుత్తులు పలు వరుసచిపుళ్ళనుదాల్చి తీవెలమధ్యనిలిచి ఏది తీవెయో ఏదితనువో తెలియుటకు వీలుగాని రీతిగనుండెను

ఇటు నృప సుతుండంతిపురంపు టింతులందుఁ
గలిసి తిరుగ నీతనిఁ జూడ దలఁచిపోలె
వేలకొలఁది కరంబుల గ్రాలు రవియు
మింటి నడిమిభాగమెక్కి మెలఁగె నలమి॥ 36

ఎండ వేడిమిఁ బుట్టునెండ మావులఁ జరింపఁ
గలిగి తాపము వాపుగాలి వీచె
తాప బునోర్వక తరులక్రిందకుఁ జేరి
జలము బోదెలఁ ద్రాగ ఛాయలేగె
విహరించి శ్రమలచే వెడలు చెమ్మటబిందు
లను కీర్త్యంకురాలట్లు వెలసె
ప్రమదల చిక్కని చెమటబిందులు స్నాన
రీతిఁ బిల్చు తటాక దూతలయ్యె
పూవుఁదోటలఁ దాపముల్ పోవ నడు
ఊష్మలను రాజహంసలు నూరుచుండ
ఎఱ్ఱకలువల తావిలో నీదు భ్రమరిఁ
గనుచు దిగుడు బావినిముసగంగ దిగియె 37

పద్మనేత్రలచే లాగఁబడుమనతఁడు
లీల వారితో జలకేళిఁదేలుచుండఁ
జూచి దిగుడు బావియుఁ గూడ వీచిపాణు
లితని వైపు చాపియె గౌగిలించుకొనియె॥ 38

సుందరాంగులా దిగుడు బావిలోఁ బ్రవేశింపగా నదిఉద్వేలమైనది. జలాశ్రయములు స్త్రీలతో సంబంధముగలవిగాన నెందుకు వేలనతిక్రమింపవు భామినుల యవయవముల దెబ్బలకుభయపడినవి వోలె ఆతరంగములు వణఁకుచువారికి తుంపురుల మిషతో ముత్యాలసరాలను గానుకయిచ్చినవి అప్పుడు అంతఃపురాంగనలతో వరుణుఁడువలె నతఁడు సరస్సులో పద్మలోచనలతో విహరించెను అప్పుడు వారు అన్యోన్యము జలములుచల్లుకొని స్త్రీలుకొందఱు అపరాధునింబోలెఁ గాంతుని చేతలనిడిన నీళ్ళతోఁ గొట్టిరి తరంగరంగమున భృంగములు గానముచేసె. సరోరుహము నృత్యము సలిపి

మీరె. మృణాలదండములతో హస్తాంబుజములతో జలతరంగిణీ వాద్యమును ఆయంగనలు వాయించిరి మునుఁగుచు వనితలు తేలుచుండ వచ్చుచు పోవుచున్న యప్సరసలంబోలి యుండిరి ఆరాకుమారుఁడు బాహులతో మథించుచుండ విష్ణువు క్షీరాంబుధిని మథించుతీరుగ తోచెను ఒకతె నీటిలో మునిఁగి లేవగా క్షీరాంబునిధి నుండి బయలుదేరు చంద్రబింబమువలె నుండెను. ఒకతె జలములు చల్లగా చివురులు పూవులు గలపారిజాతమువలె నతఁడు తోచెను ఆ రాకుమారుఁడు వారివిహారములచేసి యావాపీతటము నందున్న భవనమును ప్రవేశించెను అట్లు ప్రవేశించి లోన పూవుతీవల మండపమునందున్న యొక భద్రపీఠమునందు కూర్చుండెను పిదప నందు నర్తకీమణులు చూపులాస్యపు నృత్యంబులచేతను శ్రవణసుభగంబులైన వేణు వీణా నాదములచేతను ఆపగటి శేషమును గడపెను

ఇది

తొమ్మిదవ యాఖ్యానము

బుద్ధ భగవానుని చరిత్ర

పదవయాశ్వాసము

సిద్ధార్థుని యుద్వేగము

ఇంతలో సూర్యబింబ మత్యంత రాగ
మగుచుఁ బడమటి దిక్కున కరిగి వ్రాలె
నీలమగు నాకసమునుండి రాలిపడిన
మణిమయమయి స్వచ్ఛమగు దర్పణము వోలె॥ 1

ఆకసపు వార్ధినుండి సాయనంతపుఁ
గర్భధారుఁడు రశ్ములన్ గంముపట్టి
స్ఫాటికపుఁ దెడ్డులను వైచి సకలదిశల
కవలిగట్టుకు తరణిని నంపెనేమొ॥ 2

క్రొని యశోకపుఁ బూవుల గుత్తివోలె
నరుణమగు భానుమండల మస్తగిరిని
జలధిఁ దఱచఁగ నందుండి యంటుకొన్న
పగడపుం దీవెవలయంబువలె వెలుంగు॥ 3

నిడుదరాగంబుగల పద్మినిని త్యజించి
అట్టి బాల్యమిత్రము సూర్యుఁ డస్తమించె
ననెడి యార్తిచేఁబోలె ననుఁగుఁ బ్రియను
వదలి చక్రవాకము దైన్య మొదవ నేడ్చె॥ 4

అంత జనంబులందు చిరకాలంబుగ పేరుకొనియున్న అవివేకంబువలె లోకముల నంధకారము వ్యాపించెను. అక్కడక్కడ నరుడుగానున్న జ్ఞాన

జందలి వివేక కణంబులు వోలె మిణుంగురు పురుగులు ఆకాశమున మెఱయుచుండెను అనంతజ్ఞాన ప్రకాశములోని కణంబులవలె నాకసమున నక్షత్రములు మిలమిల లాడుచుండెను

అబ్ధి భువనాల గర్భంబు నాశ్రయించు
తమముఁ బోగొట్టు నెఱుక సుధాంశుజ్యోతి
తన్నుఁదాల్చిన తూర్పు కాంతాముఖాన
వెన్నెలలు చల్లుచును పైకి వేగవచ్చె॥ 5

సగమె యుదయించి వయికేగు చంద్రబింబ
మలఁతిగా స్పష్ట పఱచిన యా కళంకు
సిరుల వెలిగె లోకముగెల్వ నరయుచున్న
స్మరుని విషబాణమటు లర్ధచంద్రుఁడొప్పె॥ 6

అస్తగిరి శృంగమున స్ఖలితాగ్రపాదుఁ
డగుచు సూర్యుఁడు సప్తాద్రియందుఁ గ్రుంకె
అని భయంపడి వలెఁ గరంబునను గటిక
మానుకొని చంద్రుఁ డుదయాద్రిఁ బూనియెక్కె॥ 7

పశుపతి హాలాహల విషంబు పగిది వడిగ
అల యగస్త్యుఁడు జలనిధి జలమటుల
భావిలో బుద్ధుఁ డజ్ఞానభరముఁ బోలె
చంద్రుఁడు తమంబు మ్రింగెను సత్వరముగ॥ 8

ఇట్టితఱి నా రాజసూనుఁడు మంగళమండన సంపదకలిగిన వారాంగనలు మణిదీపికలు పట్టి సేవించుచుండ మరల నిజ భవనంబు ప్రవేశించి యా గృహ మధ్యంబునఁ గల భద్రపీఠి నధిరోహింప తల్లి గౌతమియు పెంపుడు తల్లులైన వనితలతోను వచ్చి నీరాజన మొసంగిరి. మరల నా రాజకుమారు మనసు నాకర్షింప సుందరాంగన లనేకవిధ నృత్యంబులు సలిపిరి పాడిరి ఆడిరి ప్రదర్శించిరి. ఆ సుందరాంగులు ప్రదర్శించు మనోహరాంగ భంగిమలు మనోహరములయ్యు బలవంతముగా వారు వాని నాక

ర్షించుమన్నను అతఁడు మందుఁడులోలె వానియందు మనసునుంచక పిశాచ గ్రస్తుఁడువోలె మౌనము వహించియుండెను.

చల్లఁగా విసరు వింజామరాల నతఁడు
    పైకేగు కెరటాల వార్ధిఁబోలు
ధ్వజముల నెఱ్ఱని కలువలా నెగురంగ
    భువి మెఱవులచే దివిగఁదోచు
నల్లయగురు ధూమ వల్లులచే నింగి
    త్రాచుపాములు ప్రాకు ధరణిమించు
బ్రహ్మాండకుక్షిని భరియించు దిక్కులన్
    చెవుడు పఱచు ధ్వనులన్ నింగినిండె

ముందుఁగాఁ బోవు బుద్ధుని బొగడవచ్చు
నప్సరస్ స్త్రీల లాస్యాలు నాటపాట
లంబర మునవిండె యొప్పారె మఱియుఁ
బూర్వాగాక్షలు పాడు దేవుల వెలింగె॥ 9

దివిపై నప్సరసల్, భువిన్ బ్రమదలున్ ధీరాత్మ సిద్ధార్థునిన్
స్వావశమ్మున్ బొనరింపఁ గోరి యుటులన్ సౌభాగ్య సౌందర్యముల్
వివిధంబుల్ పచరించి చూప నతడున్ విశ్వాల దుఃఖంబులన్
దవులన్ ద్రోయఁ దలంప నిర్వ్యారును నానందించి రాత్రియుగన్॥ 10

అటు లనేకంబులౌ నుపాయములచేత
లాగఁబడుచుండె నైన ధైర్యంబు విడఁడు
"విధిగఁ జావవలె" నని యుద్వేగమొంద
మోదమును గాని వ్యధగాని పొందఁడతఁడు॥ 11

స్థిరముగ వారు తత్త్వమునఁ జిత్తము నిల్పక యుంటు నా ఘనుం
డరసి వివేకమున్ ధృతియు నందిన చిత్తములోఁ దలంచె న
య్యారె! యిఁక యౌవనంబు చలమంచు గ్రహింపరిదేమి స్త్రీలు సుం
దరవర రూపమున్ జరయె నాశమొనర్చును గాదె సుంతలో॥ 12

ఏమిది వీరెంత అవివేకినులు. రోగములు పైఁబడి యాక్రమించు చుండ రోగ స్వాభావములుగల జగమందు భయమువీడి యేల సంతోషము గలవారై యున్నారోగదా. సమస్తమును హరించు మృత్యువునుగూర్చి పాపము వీరెఱుఁగరు. ఔరా! వీరు ఉద్వేగములేక విహరి మన్నారే కేరిం తలుకొట్టుచు నవ్వుచున్నారే. ముసలితనమును, రోగమును, మృత్యువును బాగుగా నెఱింగి చైతన్యము గలవాఁడెవఁడు సంతోషముతో నుండఁగలఁడు నిశ్చింతుడై యుండును! గూర్చుండును! పరుండి నిశ్చింతగా నవ్వును? ఎవడైతే ఒడలు సడలి వ్యాధులతోనుండి చనిపోయినవానిని జూచి స్వస్థుఁడై యుద్వేగములేక చైతన్యము లేనివాడువలె నుండును తరువు పుష్పములు పండ్లు లేకుండఁ బడుచున్నపుడు చూచి యే తరువు శోకింపకుండును" ని యిట్లు రాకొమరుఁడు చింతాక్రాంతుఁడై పై విషయములందుఁ గోరిక లేకుండ ధ్యానించుచుండఁ జూచి నీతిశాస్త్రజ్ఞుఁడును స్నేహితుఁడు నగు నుదాయి యిట్లనియెను.

అహితమైనది వలదని నిషేధించుట
హితమునందును నడపించుచుంట
వ్యసనమందు నెపుడు వదలక యుండుట
మిత్ర లక్షణంబు త్రివిధము॥ 13

నేను మిత్రుండనని కడున్ జెప్పుకొనుచు
పురుష నర్థంబులన్ బరాఙ్ముఖుడె యైన
హితము నీకుఁ జేయక యుపేక్షించు నెడల
నేను మిత్రుండ నెట్లౌదు నిజము గనుము॥ 14

కనుక నే మిత్రుఁడుగఁ జెప్పెదను హితంబు
యువకుఁడయి తగిన దేహ మున్నయపుడు
జంతులయెడ నిర్దాక్షిణ్య మిటులు చూపు
టెంత మాత్రము తగదని యిదియె వచింతు॥ 15

"వారి సిగ్గును పోగొట్టు పని నిమిత్త
మాత్మ హర్షము సంతృప్తి నందుకొఱకు

అనృత మాడియైనను స్త్రీలయందు నీవు
తగు ప్రవర్తన మాపుట తగునునీకు॥ 16

అబలల యెడ నమ్రత వారి యనుసరణము
వారి హృదయముల బంధించు పాశమగును
గుణములే మైత్రికిని గారణము లగును
మానమునె కోరుదురెపుడు మానవతులు॥ 17

కావున నుదార దర్శన! కాంతలందు
నీ మనసు పరాఙ్ముఖమై చరించుమన్నఁ
గాని, యీ రూపమునకనువైన యట్లు
మిగుల దాక్షిణ్యముగ నుండఁ దగును గాదె॥ 18

దాక్షిణ్యమె భూషణమగు
దాక్షిణ్యమె యౌషధంబు దయితల యెడలన్
దాక్షిణ్య శూన్యరూపం
బీక్షితియందు ఫలపుష్పహీన వనంబౌ॥ 19

దాక్షిణ్య మాత్ర భావము
నీక్షించి యయినన్ బరిగ్రహింపుము వీరిన్
ఈక్షితి దుర్లభ విషయము
లీక్షణమునఁ బొంది ధిక్కరించుట తగునే॥ 20

పురుషార్థములఁ గామమును శ్రేష్ఠముగ నెంచి
యింద్రుఁడున్ గౌతమునింతిఁ గోరె
ఋషి యగస్త్యుఁడు సోము నింతినిగోరి
యట్టి లోపాముద్ర నతివఁ బొందె

మఱి యుతథ్యుని భార్య మరుతు కూఁతు మమతఁ
బడసి గీర్పతి భరద్వాజుఁ గనియె
తగు బృహస్పతిభార్య తారను గాంక్షించి
పూర్వము చంద్రుఁడు బుధుని గనియె

కలిసెను పరాశరుఁడు మత్స్యకన్యఁగాళి
నా వసిష్ఠుఁడు మాతంగి నక్షమాలఁ
గలిసియుఁ గపింజలాదుని గనియె మునుపు
వయసు చనినన్ యయాతి విశ్వాచిఁ గలసె॥ 21

స్త్రీని గలియఁ జావగునని తెలిసికూడ
పత్ని మాద్రిఁ గలిసి చనెఁ బాండురాజు
బ్రాహ్మణసున్ హరించిన కరాళజనకుఁ
డతనునికి వశుండయి యుండు నలరలేద॥ 22

ఇటులు నింద్యమయ్యు విషయా తీమహాత్ము
లనుభవించిరి నీవా న్యాయ్యంబులైన
వీనినె తిరస్కరించెద, వద్దియేమి
పైఁగ యువకుఁడవు సురూపి వధిక బలివి॥ 23

ఇటులన్ మిత్రుఁ డుదాయి వాకొనఁగ నా పృథ్వీశ పుత్రుండు నం
తటు నాలించుచు మేఘగర్జన సమానంబైన గంభీర వా
క్పటు తన్ వాకొనె మిత్ర! నీవనిన వాక్యంబైతె యోగ్యంబు నే
నిటు వాకుచ్చెడు మాటగూడ విని సీయుష్టంబు వాక్రువ్వామి॥ 24

విషయంబుల్ నిరసింప; నే నెఱుఁగుదున్ విశ్వంబు తెల్లప్పుడీ
విషయాలన్ బడియుంట యస్థిరము తీవిశ్వా లనిత్యంబులౌ
విషయాలన్ రుచిలేదు నామది; రుజావృద్ధత్వ మృత్యుల్ ఘనన్
విషమం బెంచక సంతసిల్లుదు నవే నిత్యంబులే యైనచో॥ 25

నెలఁతల మేని యందములు నిత్యము లేయగునేని కామముల్
పలువిధ దోషముల్ గలిగి వర్తిలినన్ మదినేసు వానిలోఁ
గులుకుచు నుండు వాడఁగద, కోమలి రూపము వార్ధకంబుచే
నిల నెపుడైతె మ్రింగఁబడు నెట్టు లసహ్యపు మేనఁ జొక్కుదున్ 26

ఎపుడైతే-నిటులైనఁగాని-యవికాంక్షింత్రొకొ, వ్యామోహమే
యపుడౌ, వ్యాధిజరామృతుల్ గలుగు మర్త్యవ్రాతమేయట్టిరో

గవుదేహాలు జరామృతుల్ గలుగు నాకాంతాళితో నుంద్రా వా
రవు డింకన్ బహుపక్షతే యగుటలో నాశ్చర్య మేమున్నదే 27

ఆ మహాత్ములు గూడఁ గామాత్ములగనె
యయి రనుచు నంటి, వారి విషయంబు నందు
వారికి క్షయమైనప్పుడవ్వారియందు
చూపవలయును సంవేగ రూపమెపుడు. 28

వారు మాహాత్మ్యములు గల వారదెట్లు
క్షయము సామాన్యముగ నెల్లజనుల కగును
సంయతాత్ముల కెపుడు నాసక్తి యుక్తి
కలుగఁబోవు వానికి వారు కారు వశము 29

అనృతమునకు నైనస్త్రీలలోఁ దనరవలయు
ననుచు నెదియంటి వటువంటి యనృత మెఱుఁగ
మఱియు దాక్షిణ్యమునఁగాని మసలవలయు
నన్నదియు నేను సరిగా నరయ లేను 30

ఎందు ఋజుతయు నుండదో యందుదాని
ననుసరించు చుండుట నాకు ననభిమతము
అన్ని యెడహృదిన్ సంపర్క మలర కున్న
దానిగూర్చి ధిక్కారమె తలప వలయు. 31

ధైర్యమది లేనివానిని శ్రద్ధ దనరు వాని
కరము నాసక్తు, దోషముల్ గనని వాని
మిగుల ననురాగములతోడ మెలఁగువాని
వంచనము చేయరాదని యెంచవలయు॥ 32

ఒండొరులు ననురాగములతోడ నుండి మిగుల
వంచనము చేసి కొనుచుండి వరలు నెడల
అట్టి పురుషులు స్త్రీలను నరయరాదు
అట్టి స్త్రీలును పురుషుల నరయదగదు 33

ఇట్టులైనప్డు దుఃఖార్తినిట్లు కుంది
జరయు మరణంబు పొందగాఁ జాలునట్టి
నన్ను నిద్యోమతై యొప్పు నట్టి యిట్టి
కామముల మోసగిచుట యుక్తంబుగాదు 34

చంచలములైన కామాల సారమెంచు
నీ మనస్సెంత ధీరమై బలమై మెలంగు
మరణ పథములఁ జనియెడి నరులఁగనుచు
భీతిఁగని కూడ విషయాల వెంటఁబడెదు 35

వ్యాధి జరలను మృత్యుభయాల నెంచి
నే నయితె భీరునయి, తైతివ్యాకు లుండ
వహ్నిచే జగంబు తగులంబడుటఁగనుచు
శాంతి పొందను ధృతిపొంద సౌఖ్యమొంద॥ 36

మృత్యువది యవశ్యము వచ్చునెఱుఁగు నరుఁ
హృదిని రాగంబు జనియించునేని యింక
నెవఁడతి భయాల ముదమొందు, నేడ్వకుఁడు
నతని చైతన్యమె యయోమయంబయనెదు॥ 37

అనుచు రాకొమరుఁడు కామ హంతయైన
నిశ్చయాత్మక భావాన నగడియుండె
జనములకు లోచనంబయి దనరునట్టి
సూర్యుఁడో యస్తగిరి గుహఁజొచ్చె నింక 38

విదప భూషలు మాలికల్ వృథగఁ దాల్చి
కళలు ప్రేమల్ గుణములు నిష్ఫలము గాఁక
నిజ మనమున స్త్రీలు స్మరుని గ్రహించి
భగ్న నిజమనో రథలై స్వావసతిఁజనిరి॥ 39

ఆఁకఁబురోద్యానమున నున్న యెల్లజనుల
శ్రీలు సంజను నుపసంహరింపఁ బడఁగ

ఎల్లెడల ననిత్యతను దర్శించు చుండి
క్షితిపతి కుమారుఁడంత స్వగృహముఁ జొచ్చె 40

తన పుత్రుండు సమస్తభోగ విముఖత్వం బొందు టాలించియా
జనపాలుండు-హృదిస్థ శల్యమున క్లేశంబొందు నేనుంగు తీ
రున-నారేయియు నిద్రపట్టకయె పుత్త్రున్ నిల్పు మంత్ర్యాదులన్
గని యాలోచన చేసి భోగముల కన్నన్ గాంచఁ జేయుక్తులన్॥ 41

ఇది
పదవ యాఖ్యానము

బుద్ధ భగవానుని చరిత్ర

పదునొకండవ యాశ్వాసము

సిద్ధారుని యుద్వేగము

అటు సిద్ధార్థుఁ డనర్ఘభోగములచే నాకర్షితుండయ్యు నిం
కటు వై పేగఁడు, ధైర్యమొందఁడు సుఖంబందండెదన్ శాంతి వి
మ్మటు పోవన్ విషదిగ్ధ బాణహత సింహంబట్టులై శాంతి కు
ద్భటు మిత్రాదులు రాఁగ-చూడఁ జనెఁ బిత్రాజ్ఞన్ వనీదృశ్యముల్ 1

క్రొంబసిఁడిగంట మువ్వాలు మ్రోగుచుండ
చామరంబులు పైఁడి భూషలును గదల
ఛంధకుఁ డుత్తోల కంధ కాశ్వంబు నెక్కి
వెడలి సిద్ధార్థుఁ డటఁ దున్ను పుడమిఁ జూచె॥ 2

నాగలి దున్నుచుండఁగఁ దృణంబులు దర్భలు పైకి లేవ నా
నాగలి క్రిందఁ జచ్చి పడినట్టి మహాక్రిమి కీట సంతతిన్
వేగని రాసుతుండపుడు వీనుఁ గులౌన్వ జనాల, గాంచిన
ప్లే గని లోన లోనఁ గుమిలెన్ మది శాంతిని కోలుపోయెనున్ 3

దున్నుచు నెండ వేడిమికి ధూళికి మేనులు వాడి వత్తులై
వన్నె తఱుంగు పూరుషుల, నాగలిలాగఁగలేక స్రుక్కునా
దున్నల నెద్దులన్ తొరగఁ దోలుచు వారల కొట్టు దెబ్బలన్
తన్నులఁగూలు నా హృదయదారక దృశ్యము చూచి వెంటనే 4

ముందుకుఁ బోవలేక విభు పుత్త్రుఁడు గుఱ్ఱమునుండి చట్టునన్
గ్రిందికి దూకి దుఃఖమెదఁ గేవలమాపు కొనంగ లేక యే

కుంపము నెంచె "నింపుఁ బ్రజకూయిడి యెంతగ దారుణ వ్యాకన్
డిందు నెడంద దైన్యము గడిందిగ గాంచుచు నుండుటో కదా॥ 5

ఒంటిగ నతఁడుండఁ దలఁచి
వెంటఁబడు సఖుల వలదని వెనుక నిలిపి తా
నొంటిగఁ బోయి, దళంబులు
మింటిఁగదలు నేరెడుదరి మెల్లఁగఁ జేరెన్॥ 6

పచ్చజాల వంటి పచ్చిక బయలున
శుచిగ నొప్పు నట్టిచోట నతఁడు
జగము సృష్టి లయము సంగతి చింతించె
మనసు స్థిరతఁ గూడఁగని గ్రహించె॥ 7

మనసు వెంటనె స్థిరతను గన నితండు
విషయవాంఛ మనోవ్యాధి విడిచి యపుడు
మదిని సవితర్క చింతలఁ బదిల పఱచి
త్వరగ ద్వేషరాగరహిత ధ్యానియయ్యె 8

మఱి వివేకముచేఁ గల్గు పరమ సుఖము
గల మన స్సమాధినిఁబూని శాక్యసుతుఁడు
మనసుచే లోక గతిని శోధనముచేసి
హృదిని ధ్యానించి చక్కఁగ నిటులు తలఁచె॥ 9

"జనులు స్వాయముగ రోగము జరయుఁ జావు
నొందు వారౌట నవశులై యుండికూడ
వృద్ధు రోగిని మృతు దీన దృష్టిఁ జూచి
హృది మదించి యజ్ఞత నసహ్యించుకొంద్రు॥ 10

ప్రకృతిగా నేను నిటువంటి వాఁడ నైన
ఇట్టి వానిని నేనసహ్యించు కొంటె
ఇట్టి ధర్మమ యిదియని యెఱుఁగు నేను
ఇట్లు దలఁచుట తగదు మేలిదియుఁ గాదు 11

ద్ధార్థుని యుద్వేగము

ఇటుల నన్ని యున్నట్లుగ నెల్ల జగతి
జరను రోగాల మృతిని దోషములు చూచు
నతని మదినుండి క్షణములో యౌవనమునఁ
గలుగు మదమెల్లయును నీరు గారిపోయె 12

హర్ష మొందఁడు ననుతాప మందఁడతఁడు
సంశయింపఁడు గనఁ డలసత్వమేని
నిద్ర చెందఁడు కామాల ముద్రగనఁడు
ద్వేష మొందఁడు నెవని నిందింప లేఁడు॥ 13

ఇటుల నా మహాత్మునికి సుంతేని రజసు
లేని బుద్ధియై శుద్ధమై వృద్ధిపొందె
ఇంతలో దైవ వశమున నెవఁడో యొకఁడు
భిక్ష వేషంబుతో సమీపించె నతని॥ 14

కరుణన్ నిండియు సుప్రసన్నములెయౌ కండ్లన్ విలోకించుచున్
మెఱుగుంబంగరు మేని కాంతులు దిశల్ నిపన్ జివుళ్లొట్టులే
యరుణ శై తగుకాషిదాల్చి, విమలంబౌ నాస్య వర్చస్సుతో
పరమ ప్రేమ తరంగ పూర్ణహృదిఁ జూపట్టెన్ వనిన్ మౌనియున్ 15

మౌని నాతని గన్గొని క్ష్మాపసుతుఁడు
యీతఁడెవఁడు సూత! యెటుల నీతఁడుండె
అని యడుగ నప్పు డాసూతుఁడనియె నిటుల
"ఈతఁడు మహాభాగ! పరిశుద్ధ హృదయుఁడెపుడు 16

అతి పవిత్రశీలుఁడు పరమార్థ గురువు
వాసనలతోడ సర్వపాపముల వీడి
జరయు మొదలౌ వికారాలు సర్వమడఁచి
భవజలధి దాటి నిర్వాణ పదముఁ బొందు॥ 17

అనుచు సూతుఁడు చెప్ప సిద్ధార్థుఁడపుడు
అతని నడిగె నీ వెవ్వఁడ" వనఁగ మౌని

యిటులననె "నరవర! జన్మ మృత్యు భీతి
శ్రమముఁ ద్రైతి మోక్ష మొంద సంన్యాసింతు॥ 18

క్షయమె ధర్మముగాఁ గల జగతి మోక్ష
మొదవ శుభమక్షయ పదంబు వెదకుచుంటి
స్వ పరజనముల సమబుద్ధి పడసి నేను
విషయముల రాగదోషంబు విడిచినాఁడ 19

ఏదో యొకచెట్టు క్రిందనో, యెవరు లేని
చోటనొ, గిరినొ, ఏ వనవాటి యందొ
వాసముండుచు నిచ్చినప్పటికిఁ గొనక
ఆశ విడి, భిక్షగొనుచుఁ బరార్థమునకు 20

అనుచు భిక్షువు సిద్ధార్థుడరయు చుండ
ఇచ్చ వచ్చినచోటికి నెగిరి పోయె
ఇటులె యిలు వీడ సిద్ధార్థుఁడెంచి పురికి
విస్మితుఁడయి పోయె వనికొ వెళ్ళఁడయ్యొ 21

జరయు మరణంబు రోగాలు క్షయము చేయు
సాధనకు వనిం దపమును జలుపఁ దలఁచి
అడవులకుఁ బోవ దృఢ నిశ్చయంబు చేసి
కామమునఁగాక ముక్తికై కదలెఁ బురికి 22

పురిని బాటల నాతండుపోవ, దారి
నంతనొక రాజకన్య సిద్ధార్థుఁ జూచి
ఇట్టి పతిగన్న యాయింతి యెంతధన్య
యెంత సుఖురాలొ యని యంజలించి యనియె॥ 23

అపుడ సిద్ధార్థుఁ డాపలుకులాలకించి
తన ప్రయత్న సఫలతకై తన్వి యనియె
ననుచు మెడలోని హారము నామె కిచ్చె
అతఁడు ప్రేమించి యిడెనంచు నామె తలఁచె 24

అంత

బంగరు శైలంపు శృంగమున్ బోలిన
    మేని కాంతులు దిశల్ మేలుకొలుప
ఏనుంగు తొండమున్బోని బాహులు గల్గి
    ఘన గర్జనము వంటి ధ్వని దలిర్ప
వృషభ చక్షులఁబోలి యింపారుకనులొప్పి
    పూర్ణ చంద్రుని మించుమోము మెఱయ
సింహ విక్రమ మొప్పి సింహపు నడకల
    నక్షయ ధర్మంపుఁ బక్ష మెసఁగ

గృహముఁజేరి-మంత్రులతోడ గృహము నందు
నెసఁగి-మరుతులతో నున్న యింద్రుఁబోలు
తండ్రికి-సనత్కుమారుఁబోల్ తనయుఁ డతఁడు
ఎంతొ నమ్రత మ్రొక్కుచు నిట్లులనియె॥ 25

"ప్రియజనక! దేవ! యనుమతి
దయచేయుము మోక్ష మొందఁదరలెద నచి, కె
ట్లయిన జనులకు వియోగం
బాయవశ్యము జరగితీరు భువి నెల్లెడలన్॥ 26

అని కుమారుండు తనయనుజ్ఞ వేడుటయు రాజు వినియిట్లనెను. "నాయనా; యీ ప్రయత్నంబు నుండి విరమింపుము ఇది ధర్మాచరణంబు నకుఁ దగిన కాలంబు కాదు. నీవు చిన్నవాఁడవు బుద్ధి చంచలము గాన దోషము లెక్కువ సంభవించును. అందుచే ధర్మాచరణము కష్టమ్ము విషయ. ఖులందుఁ గుతూహలముగల యింద్రియములు గలవాడయి వ్రత కష్టంబులందు న్చిశయ బుద్ధిలేని యువకుండును వివేకమున విశేషించి జ్ఞానము లేనివాఁడుగాన వాని మనస్సు చలించును నీకు ధర్మములనఁ బ్రియములని యెఱుంగుదును మా బోంట్లకిది ధర్మాచరణకుఁ దగిన గాలము యోగ్యుఁడ వైన నీయందు రాజలక్ష్మి నుంచి నేను తపో వనంబులకు వెళ్లవలయు ఓ స్థిర విక్రమా! పరాక్రమము నీకు ధర్మము. తండ్రిని విడచి వెళ్లట

ధర్మముగాదు. కావున నీ వీనిశ్చయంబు మానుము గృహస్థధర్మమున నిరతుఁడవై యుండుము పురుషుఁడు వయస్సున సుఖములనుభవించి పిదప తపోవనమును బ్రవేశించుట రమణీయమైన పని" అని ఇట్లు తండ్రిపలుక విని ఆ రాకొమరుండు పావురంపు సవ్వడిబోని మధుర మందస్వరముతో నిట్లనియె.

"నీవే నాల్గిటియందు బాధ్యత వహింతేన్ నేఁదపోవాటికిన్
పోవన్ మానెద, మృత్యునోఁటఁబడకే పోఁజాలుదేన్, రోగముల్
జీవిన్ మేనుసడల్పవేని, జరయున్ జెన్నారు నీ దేహమున్
వేవే గ్రుంగద యేన్ విపత్తిగననేన్ నేనుండుఁదండ్రీ! యిటన్॥ 27

అనియిట్టుల్ ప్రకృతిన్ విరుద్ధమగు వాక్యంబుల్ సుతుండాడఁగన్
ని శుద్ధోదనుఁడిట్లనెన్ "విడుము తండ్రీ! యిట్టి యుద్దేశముల్,
కను నీ కోర్కె క్రమంబులేని; దెచటం గానీ మనోవాంచ తీ
రునదే, యుందపహాస్యమే యగును కోర్కుల్ కోరకీరీతిగన్॥ 28

అనఁగ మేరు ధీరుండు సిద్ధార్థుఁడపుడు
చెప్పె గురుతోడ "ఇటుఁ గ్రమంబొప్ప దేని
ఇట్టులాపకుము తగులబెట్టఁబడెడు
నింటి వెలవడునరు నాపుటేమి తగునె॥ 29

జగతిని వియోగమే యవశ్యంబె యైన
ధర్మమునకై వియోగముత్తమ వరంబు
స్వార్థమది తీరకయె ముందె యవశునన్ను
మృత్యువే విడఁదీయును నిది నిజంబు॥ 30

అని వచింప భూపతి. మోక్షమునె వరించు
తనయు నిశ్చయమును విని "వినుముఁగాని
తను విడిచి వెళ్ల" డటంచుఁ దలచి మదిని
కట్టు దిట్టాలు చేసి భోగాలె గూర్చె 31

సచివులును గునట్టులు శాస్త్ర రీతి
స్నేహముఁ నుపదేశముల్ చేసిరవల
కనుల నీళ్లు గాఱఁగ వలవనియెఁ దండ్రి
యింక సుతుఁడా శోకించుచున్ గృహము చొచ్చె॥ 33

మోములను కు డలంబులు ముద్దులిడఁగ
కమలి నిట్టూర్పులన్ బొమ్మ కంపమొంద
దీనముగ భీతనేత్రాల స్త్రీల చేత
చిఱుత లేళ్ళచే బలె నతండరయఁబడియె॥ 34

మేరు గిరివోలె ధవళమౌ మేనిచేత
కోమలుల హృదిన్ బిచ్చినిగొల్పి యతఁడు
వాక్కుచే వీనులను నోడల్ స్పర్శ చేత
కనులఁ దనుకాంతిచేఁ గాంతలను హరించె॥ 35

అంత సిద్ధార్థుండు కోర్కెలనువోలె సూర్యుండు తనకరముల నుపసంహరించుకొని ప్రశాంతి గైకొనుటయు నంత

తన ప్రాసాదము చేరి స్వర్ణమయమై తళ్కొప్పు సింహాసనం
బునఁ గూర్చుండియు నల్గడన్ పరిమళంబుల్ గుప్పుధూపాల, నం
గన లింపారఁగఁ జూపు నృత్యగతులన్ గండ్లన్ సమర్పించుచూ
చునెగానీ రమియింప డందు ముదమున్ జూపం డుదాసీనుఁడై॥ 36

తమ నృత్యంబులు గుప్పి చూపినను నుత్సాహంబు చూపింపకే
యమనస్కుండయి యెద్దు మొద్దువలెనే యైపోవు సిద్ధార్థునిన్
తమి మీఱన్ గనిపాడి యాడియు నిరుత్సాహాన నొయ్యార్లు నృ
త్యములున్ పాటలు మాని నిద్రకు వశంబై సోలిరచ్చోటనే॥ 37

ఒకతె సోఁక వణంకెడు స్వకరమందు
చెక్కిలిని నాన్చి బంగరు చిత్రరేఖ
దనరు వీణను నిష్టమైనను త్యజించి
కోపమునఁబోలె నాడిజార్చి గుఱ్ఱుపట్టె॥ 38

ఒకతె వాయించు వేణువునుంచి కేల,
వయఁటు క్రిందికి వడి జాఱిపడఁగ సోలి
మఱఁగి తుమ్మెదల్ వ్రాలు తామరల నొప్పి
నుఱుగుచే నవ్వఁగల్గొప్పు సరసిఁ బోలు 39

మెఱుఁగు పసిఁడి నగలు దరిసిరాయనొకతె
యబ్జ మధ్యమముల నతిమృదువగు
కేలుదోయిఁ బ్రియునిబోలె మృదంగమున్
గ్రుచ్చి కౌఁగిలించుకొని పరుండె॥ 40

నవ సువర్ణ రంజిత భూషణములఁ దాల్చి
విలువలేని పచ్చనిపట్టు వలువ లూని
యంగన లొకంద్రు నిద్రచే నవశలగుచు
గజము విఱిచిన లేల శాఖలుగనైరి॥ 41

చానయొక్కతె కిటికీని నానుకొనుచు
ధనువు వలెవంగు నడుమునఁ దనరియుండె
లీల ముత్యాల సరములు వ్రేలుచుండ
తోరణపుసాల భంజిక సొరులొలుకు॥ 42

మణుల కుండలాల్ చెవుల కమ్మలను గలవ
వేఱొకతె వంగిన మొగంపు నీరజంబు
వ్రాలికారండవపుఁ బక్షివంచ నగము
వంకరగుతూడుగల తమ్మివలెఁ దనర్చు॥ 43

బొమ్మ బరువులమేను నమ్రమమ్ము కాఁగ
కొందఱు లలనల్ కూర్చుండి క్రొంబసిండి
కంకణంబులుగల తమకర యుగాల
నొండొరులఁ బొదువుకొని పరుండిరచట 44

ఒకతె బంగారు హారంబు లూగుచుండ
సప్తతంత్రుల వీణె మూర్ఛనలు చేసి

నిద్ర ముంచుకొనుచురాఁగ నెయ్యురాలి
నటులఁ గౌగలించుకొనియె యటఁబరుండె॥ 45

యువతి యొకర్తె స్వీయబాహువుల నుండి
పణవమును దానిదే ప్రాణమును విడిచి
సోలుకాంతుని తొడలలోఁ జొచ్చినట్లు
చానివి నిద్రకు లోఁబడి కునికె నంత॥ 46

అంతఁ గొందఱింతులు విశాలాక్షులయ్యు
కదలు కన్బొమ్మలలఁయుఁ గనులు మూసి
భానుఁడస్తమించఁగ సర్వపద్మ కోశ
ములను ముకుళిప నొప్పెడు నళినులైరి॥ 47

కురులు చెల్లచెదరుకాఁగ, మెఱయు నగలు
చీరయును సుంత మొలనుండి జాఱ నొకతె
కంఠహారాలుఁ జెదరఁగ గజము విఱువ
భువిని పడిదొరలెడి యింతి బొమ్మఁబోలు॥ 48

ధీరలయ్యును సుందర దేహలయ్యు
అవశలై నిగ్గువిడి యసభ్యముగ సోలి
చేతు లిటునటు పాఱవేసియును గుఱ్ఱు
పట్టి యావలించుచు స్త్రీలు వ్రాలిరొకరు॥ 49

అలరు దండలు నగలిటునటులు చెదర
చీర ముడులును విడిపోవ స్మృతులు లేక
కదలకయు మూయుతెల్లని కనుల నొకరు
నిదురకును లొంగి శవముల కదుపులైరి॥ 50

ఒకతె నోరు తెఱచి పడియొడలు పెరుగ
చొంగ కార్చుచు పైకి గుహ్యాంగ మెదల
నిద్ర మత్తున సడలియునేలఁగూలె
ఒడలు వికృతమై యసహ్యమొదవఁజేయ 51

ఇటుల వారివారి యస్వీయప్రకృతుల
కనుగుణముగ నటులనటఁ బరుండి
పెనుతుపాను వీచి విఱిచి మెల్వొట్టిన
తమ్మితూలను వోలెఁ దరుణులైరి॥ ౫౨

అందమైనరూపు మధురమైన నుడులు
గలుగువారయ్యు సుదతు లక్కడఁ బరుండి
చటుల చేష్టలై వికృతలై యటుల సోల
నృప సుతుఁడు చూచి మదినేవగించుకొనియె॥ ౫౩

కామినుల యా ప్రకృతి జగంబునందు
అశుచి వికృతంబు; భూషణాదికముల
పూరుషుడు వంచితుడగుచు పొలతులందు
రాగమోహంబులను బొంది రక్తుఁడగును॥

సిద్ధార్థుఁడు ఇల్లు విడిచి పోవుట

మనుష్యుఁడైనవాఁడీ తరుణుల స్వాప్నవికారస దృశమైన యీ స్వాభావమును పరిశీలించి నిజముగ వీరి యెడలఁ బ్రమాద పడరాదు గుణ సంకల్పములచే హతుఁడయి రక్తుఁడగును. అని యిట్లు తెలిసికొని నిద్రించిన యువతులను లోననేవగించుకొను నతనికి అపుడే రాత్రియందు ఇల్లు వీడఁ దలఁపు గలిగెను. అపుడీతని భావమును గ్రహించి దేవతలును భవనద్వారమును తెఱచిరి ఇంతలోఁ జివరిసారిగఁ దన యశోధరయగు యశోధరను చంద్రుని వంటి రాహువువలె ఆకర్షించు రాహులుని జూడఁగోరి యంతి పురంబులోనికిం జని నిద్రించు తన యర్ధాంగికిఁ జెప్పిపోవువాఁడై దరికిఁ జనియు లేపినచో తన ప్రయాణమునకు ఏమి విఘ్నంబు సంభవించునోయని పతి యర్ధాంగిని కుమారుని జూడకయ వెనుకకు మరలి ప్రాసాద తలంబు నుండిదిగి నిర్విశంకుఁడయి మొదట * భవన కక్ష్యను బయలు వెడలెను అట్లు వెడలి

* రాహులుఁడు పుట్టిన దినమే సిద్ధార్థుఁడు ఇల్లు వీడినట్లు బౌద్ధ గ్రంథములు.

అశ్వచోదకు ఛందకు నంతవేడి
యిట్లనియె ఛందకా! త్వరగ హయంబు నిపుడె
తీసికొని రమ్ము యమృతంబు తెచ్చుకొఱకు
నిచ్చటు నుండి పోవలయు నిపుడరమ్ము॥ 54

నాకిపుడ హృదయమున నానందమొదవె
మనసులో నాకు నిశ్చయ మతి జనించె
జనరహితవని నాకు నాశ్రయము దొరకు
ఎదుట నాకు లక్ష్యంబు సిద్ధించె నిపుడ 55

సిగ్గును వినయంబును విసర్జించి యెట్లు
యువతులును నా యెదుటె నిద్ర నొందినారొ
తెఱవకుండనె తలుపులు తెఱవఁబడెనొ
యటులె నేడిట వచ్చె నేనరుగువేళ॥ 56

అంత ఛందకుఁడు వడి సిద్ధార్థునాజ్ఞఁ
బ్రభువు శాసన మెఱిఁగిన వాఁడెయయ్యె
ఎవరొ ప్రేరణమదిఁ గలిగించునట్లు
అశ్వమును కొని రా నిశ్చయాత్ముఁడయ్యె॥ 57

బంగరు కళ్లెమున్ దనర బాగగు మెత్తని జీను గల్గియున్
చెంగున దాటి గమ్యమును జేర్చు జవంబును సత్వ మొప్పియున్
వంగిన మూతితో వెడఁదఫాలముతోఁ జిఱుతోక వీనులన్
రంగయి యొప్పు కంథక తురంగమమున్ వడిఁదెచ్చె నంతటన్॥ 58

పృథుల వక్షంబు గలుగు నా నృప సుతుండు
సేన మధ్య కుఁజనువీరు చెలువుతోఁ బ
తామరపువుఁబోని కరాన దానిఁదట్టి
మధుర గంభీర వాక్యాలం బలికె నిట్లు॥ 59

నృపతి నీమీఁద నెక్కి యనేకరిపుల
యుద్ధరంగంబులందును నోర్చి గెలిచె

నటుల నేఁగూడ మృతిగెల్చి యమృత[illegible]ము
నెటులఁ బొందుదునో యట్లు నీవు చేయు। 60

ఆజిలో విషయ సుఖధనార్థముల
సాయపడు వారు సులభులై జగతి నుండు
పతితు కష్టాల ధర్మంపుఁ బనులయందు
నరులకును సాయపడువారు దొరక రెందు॥ 61

పాపములఁగాని పుణ్యంపుఁ బనులఁగాని
సాయపడువారు వాని యంశములఁ గొంద్రు,
ఇట్టి నా పయాణమె జగద్ధితము కొఱకె;
యతనమూను నీకును జగద్ధితమునకును॥ 62

వనికిఁ బోనెంచి యిటు స్నేహితుని విధాన
ప్రేమతో తురంగమమును గురించి పలికి
భానుఁడు శరదభ్రంబును వలెను త్వరగ
నగ్ని వంటి యాతఁడు తెల్లహయము నెక్కె॥ 63

అవల గంధకమను నాహయంబు గూడ
నిశలఁ జేయు తీవ్రమగు ధ్వనిని త్యజించె
డెక్కలను కొట్టు దునుసకిలింపఁ బోదు
రౌతువలె నిదియును శమప్రకృతిఁ జనియె॥ 64

బంగరు కడియాల కరాల వఱలియుండి
మేనులను వంచి యక్షులున్ మెల్ల మెల్ల
గుఱ్ఱపుండెక్కలకుఁ గ్రింద కోమల దలంపు
నళినములఁ బోలు కేలులంబఱచి రేమొ॥ 65

పెద్ద గడియలు గట్టిగా వేయఁబడియు
నేవి సులభముగ మధపు శేన్గులైన
వడిఁ దెఱవలేవొ యాకోట ద్వారములును
తెలిసి వలెఁ జప్పుడులు మాని తెఱచుకొనెను॥ 66

తనపై బ్రాణము పెట్టుకొన్న జనకున్, తండ్రెవ్వారో గూడఁ జూ
డని బాలున్ సుతు రాహులున్, ప్రణయురాలై భర్తృపాదాల న
మ్మిన యర్ధాంగి యశోధరన్, జలధి సీమీభూత సామ్రాజ్యల
క్ష్మిని నిర్వాణపు లక్ష్మికిన్ బలియిడెక్రి సిద్ధార్థుఁ డోజస్వియై॥ 67

ఈ విధముగ సిద్ధార్థుఁడు సర్వలోక కార్య సిద్ధ్యర్థమై కృతనిశ్చయుఁడయి తన తండ్రి నగరంబు వెడలి యింక జనన మరణంబుల సారంబు చూచి కాని యీ కపిలవస్తుపురిని ప్రవేశింపనని ప్రతినపూని సింహనాదంబు చేసి వనుల వైపు చనియెను. సిద్ధార్థుని యీ నిశ్చయంబెఱింగి కుబేరుని పారిషదు లానందించిరి. దేవగణంబులమనసు లుల్లసిల్లెను. హుతవహశరీరులైన యుత్తరదివౌకసులు సంతసించిరి. సిద్ధులు మేఘంబుల సందులనుండి చంద్రకిరణబులువలె మంచు నిండిన మార్గంబుల ప్రకాశద్యుతుల నిండిరి.

రవి తురగమ్ములవలె త్వర
గ వెడలు కంథక వరతురమునెక్కి మనసుచే
దివిఁ బ్రేరితుఁడట్లు, చనెనా
ప్రవరుఁడు నుష రాకముందె బహుయోజనముల్ ॥ 68

ఇట్లతఁడు బయలుదేరి ముప్పది యోజనములు గడచి రాయంచబోటులు తనఁగా మిగిలిన తమ్మితూఁడులు గలిగిన, గభీర మకరా రావములచే ప్రతిధ్వనించుచున్న, కెరటంబుల కణంబులజలము నక్షత్రములు గల యాకాశమువలె ప్రకాశింప, తామరపూల తావులచేఁ బరిమళించు పవనముగల, తరఁగల యుయ్యాలలనూగు బెగ్గురు పక్షులున్న, రాయంచల మెడల వరకు నీళ్ళతో నిండిన మీనచాలిత పద్మకింజల్క రంజితమైన, విచ్చిన యెఱ్ఱతామర మరందంబుల తరంగంబులతో దూఁగుచున్న యనవమ (అనోమ) యను నదిదరికి చని దానిని దాటిరి

ఇది

మహాభినిష్క్రమణమను

పదునొకండవ ఆశ్వాసము

బుద్ధ భగవానుని చరిత్ర

పండ్రెండవ యాశ్వాసము

సిద్ధార్థుఁడు ఛందకుని నింటికిఁ బంపుట

అంతలోక చక్షువౌ రవియుదయించు
నా ముహూర్తమునకె యధిపసుతుఁడు
భార్గవముని వర్యు పరమ ప్రశాంతమౌ
నాశ్రమంబు చేరి యరసె నెదుట॥ 1

విశ్వాసముతో లేళ్లు అచట నిద్రించియుండెను పక్షులు స్తిమితములయి యందు గూండ్లలో నివసించుచుండెను ఆ యాశ్రమము నతఁడు చూచి విశ్రమించినట్లు కాఁగాఁ కృతార్థుఁడు అయ్యెను ఔద్ధత్యము త్యజించుటకును తపస్సును సమ్మానించుటకును తన యాచరణమును గాపాడుచు నతఁడు గుఱ్ఱమునుండి దిగి నన్ను దాటించివి అని వీపుతట్టి గుఱ్ఱముతోఁ బలికి కన్నులతో ప్రీతితో స్నానము చేయించువాఁడునుం బలెనయి ఛందకునితో నిట్లనియె.

గరుడునిం బోలు జవమునఁ బఱచు హయము
నడపి యో సౌమ్య! నాపైని నడరు భక్తి
శక్తిచూపితి వనులెన్ని జరగియున్న
నన్ని మాని నాకయి వచ్చితయ్య! నీవు॥ 2

భక్తియున్నచోట శక్తియె యుండదు
శక్తియున్నచోట భక్తిలేదు
భక్తి శక్తి కలుగు వారలు నీవలె
ధరణిలోన నెందు దొరకరయ్య! 3

ఇట్టి నీదు శ్రేష్ఠ కృత్యంబుచేతను
ఎంతో నాకు మది జనించెఁ బ్రీతి
ఫలితమందు దృష్టి స్వల్పంబులేనట్టి
నీకు నాదుపయిని స్నేహమొదవె॥ 4

ఫలితమందు దృష్టి యలరెడు వానికి
భువిని నే నరుఁ డభిముఖుఁడు గాఁడు
ఫలము గోరకు నాశ యలరని యప్పుడు
స్వజనుఁ డేని యన్యజనుఁడె యగును॥ 5

కులము కొఱకు సుతునిఁ గోరి పోషింతురు
పుష్టి కొఱకు పితను పుత్రుఁడరయు
ఆశ్రయంబుకొఱకు నందఱు ప్రేమింత్రు
కారణంబె లేక కాదు తనది॥ 6

ఇన్ని మాటలిటు వచింపగ యేలను
చెపుదు సంగ్రహముగఁ జేసి తెంతొ
హయముతోడ మరలి యరుగుము యింటికి
ఈవ్రత ఫల మిదె లభించెనాకు॥ 7

అపు డిటులని ఛందకునికి నుపకరింప
నా మహా బాహువటు బోరుమనుచు నేడ్చు
ఛందకునికి స్వకీయ భూషణములిచ్చి
తన కిరీటమున మెఱయు మణిని దీసి॥ 8

ఛందకుని సిద్ధార్థుఁడోదార్చుట

ఛందకా! నీవు పలుమార్లు జనకునికి
నాకు మారుగ వినయాన నతులొనర్చి
ఈ మణి నొసంగి మతి విశ్వసించి బాధ
తగ్గునటు లిట్లు చెప్పుమ తగినరీతి॥ 9

"జరయు మరణంబుఁ బాపఁగాఁ జనితి వనికి
స్వర్గమునుగోరి చనలేదు వనికి నేను
స్నేహములు లేకగా, దల్క్రవేతఁ గాదు
వగవఁ దగదెప్డు తప్పుదు వదలి చనుట 10

మన వియోగమెట్లును తప్పదని తలంతు
కనుకనే మోక్షమును పొంద వనికిఁ జనితి
స్వజనములనుండి యెడఁబాటు జరగకుండ
నెట్టులైన నుండుటకె యత్నించుచుంటి" 11

శోకముఁ బాపఁగ వెడలిన
నాకై శోకించుటయె యనర్థము నీకున్
శోకమునకు హేతువు లగు
నీ కామములందు రాగమిడు ప్రజశోచ్యుల్ ॥ 12

ఇదియైతే మన పూర్వుల
పదమే యయియుండుట యది ప్రకటమె గాదా
ఇదిగో నా దాయాదుల
పదమునఁ జనుచుండ నన్ను వలదనఁ దగునే ॥ 13

కాలంబు తల్లక్రిందయి
ప్రాలినచో నాస్తికజనము వారసులేగా
ఈ లోకములో మాత్రం
బాలోకింప మెట ధర్ములగు వారసులన్ ॥ 14

ఆలోచింప ప్రజయను "న
కాలంబున వీడు వనికిఁ గదలె" నటంచున్
ఈ లోకమె చలముగద, య
కాలంబే లేదు ధర్మకార్యంబులకున్ ॥ 15

కావున నిప్పుడె ధర్మము
కావింపగ వలయు ననుట కడు నిశ్చయమే

ఛంబకుని సిద్ధార్థుడోదార్చుట

జీవితమున నమ్మక మెది
పాపే మన శత్రువగుచు సరసనె యుంటన్॥ 16

మరియు ఇట్లు లనేకవిధముల నీవు సౌమ్యా! రాజునకుఁ దెలుపుము ఏ విధముగా నన్ను స్మరించి బాధపడకుండునో యట్లు చేయఁదగుదువు, మఱియు నేను గుణహీనుఁడనని కూడఁ జెప్పుము పోనీ యందువలనైన నామీఁదఁ గల స్నేహము వదలునేమో నిర్గుణత్వమువల్ల స్నేహముపోవును స్నేహమే లేనిచో శోకమును పోవును" అని సిద్ధార్థుఁ డనుటయు విని ఛందకుఁడు సంతాపముచే వ్యాకుల చిత్తుండయి కన్నీళ్ళనిండి బొంగురుపోయిన వాక్కుతోఁ గృతాంజలి యయి యిట్లనెను

ఛందకుఁడు ఏడ్చి సిద్ధార్థుని పురికిరమ్మనుట

"బాంధవుల బాధపెట్టు నీ భావమునకు
ప్రభూ! బురదఁబడు గజమట్లు బాధపడుదు
ఇట్టి నీ నిశ్చయమువిని యినుపగుండె
వాఁడు నేడ్చు, స్నేహమెయున్నఁ బ్రతుకుటెట్లు 17

ఎక్కడఁ బ్రాసాదములకు
మక్కువపడు నీదు సౌకుమార్యంబిదియో
ఎక్కడ గ్రుచ్చెడి దర్భల
మొక్కలు గల యీ కటిక తపోవన భువియో॥ 18

నీ నిశ్చయంబు విని నా
చే నశ్వము దేఁబడి యిటుఁ జేర్చఁబడితే
నేనో యేదో దైవము
చే నిటుల బలాత్కరించి చేయంబడితిన్॥ 19

నేనె గనుక నాదు వశము
లోనుండియు నీ మనస్సులో నిశ్చయమున్
గానీ యెఱుఁగుదునేనియు
నేను గపిలవస్తునుండి యిటు తెచ్చెదనే 20

కనుక నో మహాబాహు! నిన్ తనయుఁ బ్రాజ్ఞ
మతులఁ గనుము స్నేహంబున నరయు వృద్ధు
రాజుఁ దండ్రిని త్యజియింపరాదు సుమ్ము
నాస్తికుండు సద్ధర్మమున్ వదలినట్లు॥ 21

నిన్నుఁ బాలించి పోషించి నిరతమెన్నొ
శ్రమలఁ బడికుందు గౌతమిన్ జనని వృద్ధ
మఱచిపోవుట తగదెంతమాత్రమైన
సత్క్రియను కృతఘ్నుఁడు స్మరించని విధాన॥ 22

పాలువిడువని సుతునితో పాట్లుపడెడి
గుణవతిని గులమ్మున మెచ్చుకొనంగఁ దగిన
కడు పతివ్రత దేవిని విడువఁ దగదు
క్షితిని క్లీబుఁడు దరిఁజేరు శ్రీనిబోలె॥ 23

పుత్రుని యశోధరాత్మజుఁ బొగడఁ దగిన
వాని యశసు ధర్మముగల వారిలోన
శ్రేష్ఠుఁడగువాని, శిశునిఁ ద్యజింపఁ దగదు
వ్యసనములఁ దగులొక్కను వాఁడు యశము నటుల॥ 24

మఱియు బంధులన్ రాజ్యమున్ మఱచిపోవ
మతిని నిశ్చయించితి విది మానవయ్య
విభుఁడ! నన్ను దీనుని నేటు విడుతువయ్య
నీదు పాదాలె గతి నాకు నిరతమింక॥ 25

నిన్నరణ్యాల పాలుగన్ జేసియిపుడు
వనటలం దగులంబడు మనసుతోడ
విమలు రామున్ సుమంత్రుఁడు విడిచినట్లు
నిను విడిచివైచి పురికింక చనగలేను॥ 26

నీవు లేకుండ పురికిని నేమపోవ
నా మహారాజు నన్నేమి యనునో యేమొ

అకటా! యుచిత మెఱిఁగిన నే నంతిపురపు
వనితలకు నేమొగము పెట్టుకొని వచింతు॥ 27

“ఏను గుణహీనుండ” నని వచింపుమంటి
లేని దెటులంచు, నిర్దోషి మౌనినట్లు
సిగ్గు గలహృదితోడ, నాల్కవచించుఁ గాక
చెప్పెదననుకో అది విశ్వసించు నెవఁడు 28

పిచ్చివాఁడెవ్వఁడేన్ చంద్రు వేడిగాను
చెప్పెనే యనుకో విశ్వసించునెవఁడు
అటులె నిను దోషిగ వచింప నెటులనమ్మ
దోషములె లేని నినుగూర్చి దోషవిదుఁడు 29

కాళ్ళ వ్రేళ్ళఁబడుచుఁ బ్రణిమాలునన్ను
దీను భటుని స్నేహితుని నెట్లైన విడకు
దయగని యనుగ్రహింపుము, దయఁదలంచు
ఇంటికిని మరలుమి ప్రభూ! ఇప్పుడైన 30

అని యిట్లు శోకముచే నేడ్చుచుఁ గాళ్లపైఁబడిన దీనుని ఛందకుని లేవనెత్తి స్తిమితమైన ధైర్యమును సుబుద్ధియుంగలిగి మాటకారులలో జాణయైన యాసిద్ధార్థుఁడు స్థితప్రజ్ఞుఁడై యిట్లు మరల పలికెను.

నాయెడఁబాటుకై వ్యథ గనఁదగ, దీయెడఁబాపోయిందునె
ప్పోయొకయప్డుగల్గు నదెయున్న స్వబంధుల వీడనేనియె
ట్లో యిటె మింగుమృత్యువపుడుర్వని చచ్చియు వేఱవేఱ యెం
దో యొక్కచోటఁ బుట్టుటదియున్నదె కాన విచారమేటికిన్ 31

ఎంతొ యాశతో వ్యథతోడ నెవతెనన్ను
గర్భమునఁదాల్చె నిష్ఫలకార్యమైన
యా జననికి నేనెక్కడ ఆమె నాకు
నెక్కడిది నిజమ్ము నెఱింగి పలుకు మీవు 32

గూళ్లలకు చేగుదెంచు పక్షులును గలిసి
విదప నివ్వ వచ్చినపుడు విడిచిపోవు
అట్లె ప్రాణుల కలియిక యగుచునుండు
ఆ కలయికయు నెడఁ బాటుదాఁకనుండు 33

మాటిమాటికిఁ గలియుచు మబ్బులుండి
మరలఁ గొంతకాలమునకు విరహమొందు
అటులె సంయోగము విరహంబగుచుండు
అనుచు నీవిషయంబున ననుకొనెదను॥ 34

లోకు లొండొరుల్ వంచించి రాకపోక
లాచరించుచు నుండెద రందువలన
కలను బోలిన యీసమాగమము నందు
మమత యుంచికొని వ్యథల బడుట తగదు॥ 35

సహజముగ జన్మతోపాటు జన్మమొందు
పర్ణముల రంగు విడిపోవుఁ బాదపముల
ఇట్టిచో నింక నన్యోన్య మెపుడు:విటులె
ఒకరొకరు విడిపోవక యుందురొక్కొ॥ 36

కనుక సంతాపమొందక చనుముసౌమ్య!
స్నేహమింక పోదయేనియున్ దిరుగరమ్ము
కపిలవస్తున నను జెంగ గనెడువారి
స్నేహము విడమను, విను నానిశ్చయంబు 37

"అతఁడు జన్మమృత్యువుల క్షయంబుచేసి
తొరగ నీమన కపిలవస్తునకు వచ్చు
ఒకవేళ యత్నింపక సిద్ధినొందడేని
చచ్చిపోవు రాఁడనుచు వాక్రుచ్చుమిత్ర!" 38

అని వచించు సిద్ధార్థుని యీపలుకుల
వినుచు కంథకతురగ మాతని పదాలు

నాల్కచేనాకె, వేడిగన్ గంటి నీవు
విడిచె తెలిసెనేమొ యతని సుడులభాష॥ 39

అపుడు సిద్ధార్థుఁడును స్వస్తికాంక మొప్పి
వలనుబోలి చక్రము మధ్యనలరు చేతఁ
దట్టి యనె గంధక! "నీ సదశ్వగుణము
తెలిపితి క్షమించు, నీ శ్రమ యిల ఫలించు" 40

అని మణుఁ పొదిగిన పిడికిలిగలిగి నల్లగల్వవలె నల్లనైన కరవాలమును ఛందకుని చేతినుండి పుచ్చుకొని బంగారునగిషీకల యాకత్తిని ఒరనుండి బిలమునుండి పామునువలె పైకిఁదీసి చిత్రవిచిత్రమై మెఱుఁగులు కాంతులు చిమ్మెడు కిరీటమును దీసి తన నున్నని వెండ్రుకలను కోసి పైచినరస్సునందు హంసనువలె మింటిపై ఆభరణాదుల చిమ్మ ఆ ఛందకుఁడేడ్చుచుండ వానికి సెలవిచ్చి సిద్ధార్థుఁడాయాశ్రమము వెడలి పోయెను. ఇట్లు ప్రభువు సిద్ధార్థుఁడు రాజ్యాదుల నుని స్పృహచెంది ఛందకుఁడు ఎంత మొత్తుకొన్నను వినక తపోవనము వైపుగా వెళ్ళిపోవఁగా ఆ ఛందకుఁడు చేతులు పైకెత్తి ఏడ్చుచు బారుమని అకంధకాశ్వమును కౌఁగలించుకొని నిరాశఁజెంది యిక ఁజేయునదిలేక మాటిమాటికి విలపిచుచు పురము వైపుగా కేవల శరీరము ముందుకుఁ బోవుచుండ మనస్సు మాత్రము తపోవనమువైపు లాగుచుండ ఛందకుఁడును వెడలిపోయెను. దారిలో అతఁడు వెళ్ళలేక నిలఁబడిపోయి నిశ్చేష్టుఁడై ధ్యానము డి, విలపించుచు, ఒక్కొక చోట తొట్రుపడుచు ఒక్కొకచోట నేలఁదూలుచు ఒక్కొకచోట ఆసిద్ధార్థుని భావంబులకు భక్తివరవశుండయి మెచ్చుకొనుచు, ఇంతలో దుఃఖము ఆపుకొనలేక యేడ్చుచు తనవశములో లేక యనేకములగు చేష్టలు చేసెను ఇంతలో శాక్యవంశ శిఖామణియగు సిద్ధార్థునిజూచు వేడుకచేతఁబోలె సూర్యుఁడు దృక్కరంబును చాచి యుదయాద్రినెక్కి నలువైపులఁ జూడఁ దొడంగెను ఇంక భువిపైనున్న సిద్ధార్థముఖ చంద్రుఁడు పగలు కూడ దీప్తిమంతుఁడగుటఁజూచిపోలె మింటనున్న చంద్రుఁడు వెలవెల పోయెను. సిద్ధార్థుని జ్ఞాన భాస్కరుఁడువోలె ఆకాశస్థిత భాస్కరుఁడు దిశల జ్యోతిస్సులఁ జల్లుచుఁ బ్రకాశించెను

ఇది

పంద్రెండవ యాశ్వాసము

బుద్ధ భగవానుని చరిత్ర

పదమూడవ ఆశ్వాసము

సిద్ధార్థుఁడు తపోవనికిఁబోవుట

అతులన్ దుర్భర వేదనాశ్రుజల పూర్ణాస్యుండు నౌఛందకున్
త్రుటిలోనన్ విడియాస్థలేకవని ధైర్యోత్సాహముల్ పొంగ ముం
దటఁ భాసిల్లు స్వకీయ దేహరుచి చేతన్ బూఁమా నాశ్రమో
త్కట భూమిన్ వెలిగించుచున్ జనియె సిద్ధార్థుండు సిద్ధుఁడటుల్ ॥ 1

మృగరాజ గమనుఁడాతఁడు
మృగములు గల యంగణమును మృగమటు చేరన్
తగు రాజ్యశ్రీచన మే
నఁగలుగుశ్రీచేఁ దపోవనప్రజఁదనిపెన్ 2

సమిధల కరిగి తిరుగ నా
శ్రమమునకుఁ ఋషులును బండ్లు సమిధలతో వ
చ్చు మునులు ప్రాఙ్జులె యయ్యును
తమ కుటులకుఁ జనక నిలచి రతనినేగనుచున్ ॥ 3

నీలమేఘముఁగనినట్లు నెమిళువెలమి
నీయనఘుఁజూచి కేకలు వేయసాగె
తృణము తినుటమాని మృగాలు కనఁదొడంగె
హరిణమటు చరించు మునులై రభిముఖులగ ॥ 4

భాసలొలుకుచుఁ నుదయించు భానునట్లు
అట్టి యిక్ష్వాకుల దీపునపుడు చూచి

ఉదయమునఁ బాలనిచ్చియున్నఁగాని
హోమధేనువుల్ మరలఁ బాలూరఁజేసె॥ 5

వసువులం దష్టమ వసువు వసుమతిపై
ప్రభవమొందియె యిట్లు వచ్చెనేమొ
అశ్వినీ దేవతలం దెవఁడొ యొకఁడు
మించి జాజి యిలకేతెంచె నేమొ
స్వాంతాన భూలోక మరయ నేతెంచిన
దేవేంద్రు రెండవ దేహమేమొ
సకల చరాచర జగముల సారంబె
మూర్తి దాలిచి యిటం బొడమెనేమొ

అనుచు నాశ్రమ స్థిత జను లచ్చెరువునఁ
జెలిఁగి నానా విధంబులఁ బలుకుచుండ
చటుకునన్ దిగివచ్చు భాస్కరుఁడు వోలె
నెల్ల వనమున తనుకాంతిఁ జల్లఁ దొడఁగె॥ 6

పిదప నాశ్రమ వాసులు పిలిచి తగిన
వానిఁ బూజించి మర్యాద చేసిరపుడు
ఆతఁడు మేఘువలె గభీర న స్వరము
మీఱనాశ్రమ వాసుల గౌరవించి॥ 7

స్వర్గమును గోరుసుకృతులు పఱలియున్న
యాశ్రమము మోక్షకామియై యిటులనిటుల
తిరిగి యాతపశ్చర్యల నరయుచుండి
యందు నొకతపస్వి నడిగె నాతఁడిటుల॥ 8

"ఇంతకుఁ బూర్వమెన్నఁడును నీగతి నాశ్రమమేను జూడలే,
దింతట నిట్టిధర్మవిధులే నెఱుఁగన్, మఱి మీరలెందుకై
యెంతటి నుండియో తపములిట్లొనరింతురు, చెప్పఁడీ" యనన్
అంతటఁజెప్పె నాతపసి యాతపముల్ మఱితత్ఫలంబులున్॥ 9

సిద్ధార్థునికి తపస్వులు నానావిధతపములు చెప్పుట

మాకు ఆహారము వనమందలిదె కాని గ్రామములందలిది గాదు అది యు నీళ్ళలో బయలుదేఱి యుండవలెను. ఆకులు నీళ్లు పండ్లు దుంపలు ఇవె మునులమాహారము, ఇదె శాస్త్ర విహితమైనది ఇంక తపస్సులో వేఱువేఱుగా నున్నవి.

* "ఒకరుంఛ వృత్తితో నుంద్రు పక్షులవలె
మృగములట్లొక్కరు తృణము తింద్రు
ఒకరు పుట్టలవుదు రురగాలబలె గాలి
తించు; కొందఱు రాళ్లఁదంచి తింద్రు
కొందఱు దంతాలఁ గొఱుకుచుం దిందురు
కొంద ఱతిథులకై కూర్చి తిండ్రు
కొందఱు నీళ్ళతోఁ గూడ జడలు తడ్పి
యిరుమార్లు మంత్రాల్ జపించివేల్త్రు

కొందఱుదకాలఁ జేపలఁగూడి మునిఁగి
మేను తాఁబేళ్లగీయుచు మెసలుచుండ
వివిధ తపములెప్పుడును గావించుచుంద్రు
అవరవర తపస్సుల నట్టిఫలములెగాంత్రు 10

కష్టకర మార్గములచేతఁ గలుగు సుఖము
ధర్మమూలము సుఖ"మని తపసి తెలుప
తత్త్వమెఱుఁగని వాఁడయ్యెఁ దనివి గనక
ఇట్లు తనలోన మెల్లన నెంచెనతఁడు॥ 11

"తపములో యనేకములు బాధాత్మకములు
తపసులకు స్వర్గమొకటి ప్రధాన ఫలము

---

* ఉంఛవృత్తి ఉంఛఃకణశః ఆదానం, ఒక్కొక్క గింజచొప్పున ఏరి తెచ్చుకొని తినువృత్తి.

భువనములు సంతతము మార్పు పొందుచుండు
స్వాలమున కాశ్రమ జనులిచ్చట శ్రమింత్రు 12

ఎవరు ప్రియబంధులను గోర్కెలిటుఁ ద్యజించి
స్వర్గమును పొంద నియమముల్ సలుపుచుందు
వారువాని వియోగంబు పడయుచుండ్రు
అందొ గలదింక నెంతయున్ బంధనంబె॥ 13

తపసు లనియెడిదేహ వేదనల నెవఁడు
కామములకు జీవితవృత్తిఁ గాంక్షచేసి
యెపుడు సంసార దోషపరీక్ష చేయఁ
డతఁడు దుఃఖాల దుఃఖమె వెతకుచుండు 14

ప్రజల కెపుడుకల్గు మృతివల్లనె భయంబు
కాని యత్నించి మఱిజన్మ కాంక్ష చేతు
రిఁక ప్రవృత్తియున్నచో మృతియతప్ప
దెందువల్ల భయపడుదు రందె చోత్తు॥ 15

కొందఱు శ్రమి త్రిహమునకు
కొందఱు స్వర్గంబుకొఱకు కొందరు శ్రమలన్
కొందఱు సుఖింప శ్రమపడి
పొందరు సుఖ, మిటు లనర్థమొందు జగంబుల్॥ 16

హీనముఁ ద్యజించియుట గొప్పదానిఁబొందు
యత్న మిదియెంతమాత్ర నింద్యంబుగాదు
చేసినది యేది మఱిమఱి చేయకుందు
మాయదె సరియౌ యత్నానఁ జేయఁదగును॥ 17

తనువు నతికష్టపెట్టుట ధర్మమేని
తనువు సుఖపెట్టుట యధర్మమనఁగవలయు
ధర్మమున సుఖంబు పరమం దనుభవింత్రు
కనుకనె యధర్మమన ధర్మమనుమతేల॥ 18

భువిని నాహార శుద్ధిచేఁ బుణ్యమైన
ఎపుడు ఫలసిద్ధి బాహ్యులై యెసఁగువారు
అధిక నిర్భాగ్యులై ధన ధనహీనులైన వారు
అఖిల మృగములున్ పుణ్యాత్ములన్న మాట 19

భువిని దుఃఖసంకల్పమె పుణ్యమైన
సుకపు సంకల్పమును పుణ్యాశోభఁ దెచ్చు
సుకపు సంకల్పమె ప్రమాణవికలమైన
దుఃఖసకల్పముఁ బ్రమాణతులము గనదు॥ 20

అయిలె కర్మ విశుద్ధిని నందుకొఱకు
నీళ్లె తీర్థంబులని యెంచి నీళ్లతాఁక
మనుజు మదికిని సంతృప్తి మాత్రమెయగు
నంతె, నీళ్లమాత్రము పాపమడఁచలేవు॥ 21

ఎచటనే నీళ్ల సుగుణుల్ స్పృశించు చుంద్రో
అచట నానీళ్లె తీర్థంబు లగుచునుండు
కాన గుణములె తీర్థంబులౌను జుమ్మి
నిజముగన నిశ్చయంబుగ నీళ్ళ నీళ్ళ” 22

అనియతఁడు యుక్తయుక్తముగను దలంచె
నంతలో మిటసూర్యుఁడు నస్తమించె
హవిసు పొగలచేత వివర్ణమైన చెట్లు
గలతపః ప్రశాంతవన భాగంబుఁ జూచె॥ 23

సిద్ధార్థుడు మోక్షకామియై అరాడునివనికి పోవుట

ఆ వనములో హవిస్సులతో అగ్నిహోత్రములు మండుచుండెను అభిషేకములు చేసి యరుదెంచు ఋషులు నిండియుండిరి దేవాలయములు జపఘోషలతో మారుమ్రోగుచుండెను అది ధర్మ కర్మలచివరి హద్దుగాఁ దోఁచుచుండెను ఆవనిలో పూర్ణచంద్రునివలెఁ బ్రకాశించునయ్యానఘుఁడు

కొన్నిరాత్రులుండి యక్కడి తపస్సుల విధములు పరీక్షింపసాగెను. ఆ తప ములను దెలిసికొని యాతపోవన భూమినుండి బయలుదేరెను

అంత నతని రూపమాహాత్మ్యమునుగన్న చిత్తంబుతో ఆశ్రమవాసు లతనిని మహర్షులు అనార్యులచేఁ దిరస్కరింపఁబడిన దేశమునుండి వెడలి పోవుచున్న ధర్మమునువలె అనుసరించిరి. అపుడతఁడొక శుభమైన వృక్షము క్రిందఁ గూర్చుండి, జడలు నారబట్టలు ధరించిన తపోధనులను వారుచేయు తపస్సులను జూచెను. లవుడామనుజశ్రేష్ఠునిఁ జుట్టుకొని యాశ్రమవాసులు అతనిని జూడసాగిరి. అంత వారిలో పెద్దయయిన యొకతపస్వి మధురమున సామవాక్యములలో నిట్లనియె.

నీమరాక నాశ్రమమొందె నిండుశోభ
నీవు వెడలిన శూన్యమై పోవుఁ జుమ్ము
కావునను బిడ్డ; యటనుండి పోవఁదగవు
బ్రతుకఁగోరు మానవుని దేహాయువట్లు 24

బ్రహ్మఋషులు దేవర్షులు రాజఋషులు
కొలుచు పుణ్యపు హిమగిరి కలదు దరినె
దాని సన్నిధి నాతపోధనుల తపసు
లెల్ల బహుశముగాను వర్ధిల్లుచుండు 25

ఆత్మయుతులు ధర్మాత్ములు మహర్షులింక
రాజఋషులును సతతంబు శ్రద్ధతోడఁ
గొలుచు పుణ్యపుఁ దీర్థాలు గలుగునిటనె
అవియె స్వర్గసోపానములని యెఱుంగు॥ 26

ధర్మ విశేషముగనుండు తావెయగుట
నిచట నుత్తరదిశవైపె యేగుమెపుడు
బుధుఁడు దక్షిణదిశవైపు పోవరాదు
ఏలనన దది తపములకు వీలుగాదు॥ 27

ఈ తపోవనిన్ నిష్క్రియ భూతుఁడేని
అశుచియేని సంకరధర్మహతుఁడుగాని
నీకుఁగనిపించెనా చెప్పు నీకునట్టి
యధముఁ డగపించు నెడల వెళ్లెదవుగాని 28

తపములకు నిధానంబయి దనరు నిన్ను
వీరు సాయము గోరుచున్నారు సుమ్ము
ఇంద్రసముఁడవౌ నీతోడ నిపుడు వాన
మలరిన బృహస్పతికిఁ గూడ నభ్యుదయము॥ 29

ఆతపస్వుల మధ్య తపస్విముఖ్యుఁడైన యావృద్ధుఁడు చెప్పఁగా విని మనీషులలో ముఖ్యుఁడైన యా సిద్ధార్థుఁడు భవనాశమునకయి ప్రతిన పూనినవాఁడయి తనలోని భావమును నిట్లువాక్రుచ్చెను

'సరళభావులు ధార్మికుల్ స్వజనులైన
మునుల యీదృశ మాతిథ్యపూజ వలన
ఎంతయో ప్రీతిగలిగెను, నెంతొ మాన
మయ్యె నాకిప్పుడీయాశ్రమాంతికమున॥ 30

అమృత మయమగు మీదువాక్యముల చేత
స్నాన మొనరించి నటులయ్యె సాధువర్య!
ప్రకృతిలో ధర్మమును గ్రహించు భావముండె
ఇప్పుడదియింక మరిమరి హెచ్చు చుండె 31

ఇటుల ప్రేమించి యాశ్రయ మిచ్చుచుండు
మిమ్ముఁబోటుల విడుమటు మిగులదుఃఖ
కరమెయగుచుండె, బంధులందఱను వీడు
నపుడువోలెను నిప్పుడున్ వ్యథజనించె॥ 32

స్వర్గమునకు మీరు చరియింత్రు ధర్మంబు
భవ వినాశమేనొ వాంఛచేతు

ఇందువలన నేను నిటనుండఁగోరను
ఇలఁ బ్రవృత్తియును నివృత్తివేఱు॥ 33

ఈ వనము నేను త్యజించి యేగుటయును
పరులు చేసిన దోషంబువలనఁ గాదు
పూర్వ యుగములఁబట్టియుఁ బోలుమధర్మ
మాచరింతురు మీరు మాహర్షిసములు॥ 34

సూనృతము నర్థవంతము శుభము ప్రియము
నోజసుగలది గౌరవయుతము నైన
యతని పలుకుల నాలించి యా తపస్వు
లింకను విశేషముగా గౌరవించి రతని 35

భస్మమునఁ బరుండి శిఖియై ప్రాంశువగుచు
వల్కలంబులు దాలిచి పసుపుఁ గనులఁ
బొనరి సన్నని పొడుగైన ముక్కుగలిగి
హస్తమునఁ బాతగల ద్విజుఁడనియె నొకఁడు॥ 36

"ప్రాజ్ఞ! నీనిశ్చయ ముదారమైన దయ్యె
నీవు యువకుఁడవయ్యు జన్మించుటందు
కలుగు దోషమెంచిమఱి స్వర్గాపవర్గ
ముల విచారించి ముక్తినే పొందనెంతు॥ 37

రాగవంతులు యజ్ఞాల వ్రతయమాల
తపసులన్ స్వర్గమునుగోరి తనరుచుంద్రు
సత్త్వయుతులో రాగముతోడ శత్రుతోడ
బలెను పోరాడి ముక్తినే వడయనెంత్రు॥ 38

ఇట్టి బుద్ధిని మది నిశ్చయించు నెడల
వెంటనె వింధ్య కోష్ఠమువెడలు మిటనె
నైష్ఠిక శ్రేయసున్ లబ్ధనయనుఁడైన
మునిగలఁ డరాడుఁడను వాఁడందలరుచుండె॥ 39

నీవు వానివలన తత్త్వము నెఱుంగఁగలవు నీకందు రుచిగలుగు నేని దానిననుష్ఠింపఁ గలవాఁడవు నీకే గనక ఇట్టిబుద్ధియె యున్నచో వానిని గూడ నతిక్రమించి యేగగలవు. ఎత్తైన ముక్కు, విపులమై విశాలమై నేత్రములు, ఎఱ్ఱని యధరము, తెల్లనివాడిగల దంతములు, సన్నని ఎఱ్ఱని నాలుకగల యీదృశముఖముగల నీవు సంపూర్ణజ్ఞాన సముద్రమును పొందగలవు నీగాంభీర్యము అగాధము. ఈ దీప్తి ఈ లక్షణములు అరుదు. నీవు పృథివియందె ఆచార్యపదవిని పొందఁగలవు ఇట్టిది పూర్వము ఏఋషులును పొందలేదు. అనఁగా నతఁడు

"మంచి"దని పల్కి యంతనాశ్రమసుతుఁడు
ఆ ఋషుల నభినందించి యచట కదలె
వారుగూడ నాతనిని సగౌరవముగ
సాగనంపి చొచ్చిరపుడు స్వాశ్రమముల॥ 40

ఇది

పదమూఁడవ యాఖ్యానము

బుద్ధ భగవానుని చరిత్ర

పదునాల్గవ యాశ్వాసము

పురజనుల శోకము

మమతన్ ద్రోసియవైచి తన్నువిడి జన్మవ్యాధిమృత్యుల్ వినా
శము పొందింప విభుండుపోవ, నొనరించందగ్గదే యేమిగా
నమి నాఛందకుఁడున్ వృథా జలధిలోనన్ మున్గిమార్గానఁజి
త్తమునే యాపుకొనంగ యేడ్చును సమస్తారణ్యమేడ్పించుచున్॥ 1

స్వామివిభురాజ్ఞచే హయముతో ఛందకుఁడు
నే పథిని నొక్కరాత్రిలో నిట్టిదాటె
ఆ పథినె గుఱ్ఱమెక్కియె ఆత్మవిభుని
వదలి పురిచేర బట్టెనెన్మిది దినాలు 2

జవమును శక్తిగల్గియును స్వప్రభుఁబాయుటఁగంధ కాశ్వమా
జవమును శక్తిగోలుపడి స్వాంఘ్రుల మెల్లగనీడ్చుకొంచు, నె
క్కువగ నలంకరింపఁబడికూడ మెయిన్ గతలక్ష్మియై దిగా
లువడి తపోవనిన్ గనుఁగడున్ సకిలింపదుఁ దృణంబుముట్టదున్. 3

లోక సాః లేనియాకాశమును బోలె
లోకహితుఁడనఘుఁడు లేకయున్న
కపిలవస్తు పురికి కంథకాశ్వంబును
ఛంధకుండుచేరె క్రమముగాను 4

పద్మములనిండు సరసులువరలి కూడ
విచ్చుపూవులచెట్లతో వెలసి. కూడ

సంతసమె లేని మొగముల జనులతోడ
వరకపిలవస్తు పుపవని వనిగఁదోఁచె. 5

జాలిగనిటునటు మెసలు జనులచేత
కమిలిపోయి యశ్రుతోలుకు కనులచేత
నైలస్నానముచేయుజనాళి చేతఁ
బోలెఁ ద్రోయఁబడివారు పురికిఁజనిరి. 6

శాక్యకులుఁడు లేకుండుటన్ సడలిపోవు
తనువుతోవచ్చు వారిని గనుచు జనులు
రాముఁడును లేక మునువచ్చు రథముఁబోలెఁ
గాంచి యేడ్చిరి కన్నీళ్ళు గాల్వఁగట్ట. 7

పురము రాష్ట్రమునానంద పఱుమరాజ
పుత్రుఁడేఁడిర! తీసుకపోతివివ
అనుచు కన్నీళ్ళతోఁదన్ననుసరించె
మాటమాటికిఁగడుజనంబడుగుచుండి. 8

అని యిట్లడుగు జనులను జూచి ఛంధకుఁడిట్లనియె. "నేను నరేంద్రకుమారుని వదలిపెట్టిరాలేదు. అతఁడె నిర్జనమగునడవిలో నన్నును గృహస్థవేషమును విడిచివెళ్ళిపోయెను." ఇది వినితోటిజనులు "ఇది నిజముగాదుష్కరకార్యమె." అని పలికి పొర్లిపుచ్చు కన్నీళ్లు ఆపుకొన లేకపోయిరి "మకుఁగలిగిన యిట్టిమానసిక స్థితి ని నిందించుకొని" నడువుఁడు మనము కూడ, అతఁడుపోయిన ఆవనమునకే పోదము ఇంద్రియములు లేకుండ జీవులకు జీవితేచ్ఛలేనట్లు మాకును అతఁడులేనిదే జీవితేచ్ఛలేదు." అని యనిరి అతఁడులేని యీ పురము వనమగుఁగాక, అతఁడున్న యీవనము పురమగుఁగాక వృత్రవధ సమయమున ఇంద్రునిలేని స్వర్గము వలె అతఁడులేని యీ పురమునకు శోభలేదు. జనులు ఇట్లనుకొనుచుండ "ఛంధకుని రాకవిని సిద్ధార్థుఁడుకూడవచ్చె"ననుకొని యంగనల గవాక్షములను దెఱచిచూడఁదొడఁగిరి ఇంతలో కంధకము.యొక్క వీపుశూన్యమగుటఁజూచి వారందఱు కిటికీలుమూసికొని యేడ్వసాగిరి

అంత —

తనయప్రాప్తికిఁ జింతదీక్షగొనుచున్ దత్తద్వ్రతాలూనుచున్
తన విశ్వాసముఁబట్టి యెన్నొగుడులన్ దత్తత్రిక్రియల్ పూజలున్
మనుజాధీశుఁడొనర్చు వేళ హయమున్ గైకొంచు నాఛందకుం
డును వచ్చెన్ స్వవిభున్ రిపుల్ గొన వ్యథన్ దోతెంచుయోద్ధంబలెన్.

నృపభవనము చేరుచునె కన్నిటి కనుల
నరయుచు స్వదుఃఖము దెల్పుచున్నది యవోలె
గట్టిగ హయంబు సకిలించెఁ గాంచి దాని
గృహవిహంగాలు హయములు నెంతొ యఱచె 10

కంథ కాశ్వము సకిలింపఁ గాంచి యపుడు
అంతిపుర జనములు చూచిరి యచటి జంతు
లఱచె, ధ్రువముగ నృపసుతుఁడరుగు దెంచె
ననుచు మానసంబున ననుకొనియెనేమొ 11

వెతల మూర్ఛితలగు సతుల్ క్షితిప సుతుఁడు
వచ్చెనోయని హృష్టలై పఱచి వచ్చి
రాయువకుఁ జూడలోలనేత్రాబ్జలగుచు
శరదృతుఘను నుండి కదలు మెఱపులట్లు 12

చింపిరిజుట్లులున్, మురికిచీరలు కాటుకలేని కన్నులున్
కంపిలి యశ్రుచారికలు గట్టుమొగాలు. నగల్ త్యజించుటన్
సొంపఱునంగముల్ గలుగు సుందరులొప్పిన రాజమందిరం
బింపఱె ప్రొద్దుటన్ ద్యుతినశించిన తారలయాకసంబటుల్. 13

లత్తుకపూఁతే, కెఱుపురంగజి యందెలు లేని పాదముల్
హత్తని కుండలాలు గలయాస్యము, లందపుముత్తెపున్ సరాల్
గుత్తులులేని కంఠములు, కోమల కాంచులులేని మధ్యాలున్
సొత్తులులేని బొమ్మలును జూడ్కికి గొల్పెను జాలియెంతయున్ 14

ప్రభుసుతుఁడులేక వచ్చిన వాజి సూతుఁ
గాంచి కన్నీళ్ళు నిండిన కనులతోడఁ
గనులు మోములుగల వరాంగనలు నేడ్చి
రాలపోతుత్యజించిన యావులట్లు. 15

వలవల యేడ్చుచుఁ గన్నుఁగ
వలనశ్రులగౌతమి నృపపట్టమహిషి వ
త్సల మహిషివలె వగచి చం
చలదళ కదళివలెఁబడియెచాపిభుజంబుల్. 16

స్త్రీలు కొందఱు ద్యుతిదక్కి శిథిలమైన
యంసములతో విచేతనలటుల నుండి
ఏడువరు నశ్రులు విడరు నేమి మెదల
రిమ్మహిని గోడపైనున్న బొమ్మలట్లు. 17

స్త్రీలు కొందఱు బీరులై ప్రియునిచింత
మూర్ఛపడి అశ్రువులుకారు మోమునుండి
గందవుం బూతలేని వక్షములఁదడిసి
దల మొగిలు కొండకాల్వల శిలలబోలె 18

క్రొత కన్నీళ్ళ దెబ్బల కొట్టఁబడిన
యాస్యములచేత రాజ హర్మ్యమ్ము వఱలె
క్రొత్తవర్షాల వృష్టిచేఁ గొట్టఁబడుచు
జలము కాఱెడి పద్మాల కొలను వోలె 19

గుండ్రమయి బలిసియు సందులుండ కుంగ
రాలులేక తామరమొగ్గఁబోలు ప్రేళ్ళ
గుప్పిడుల బొమ్మలను బాదుకొనిరి స్త్రీలు
కదలు లతలు చివుళ్ళచే మొదభులవలె. 20

హస్తముల ఘాతములచేత నదరిపోవు
నెత్తయిన బొమ్ములు గలుగునింతులపుడు

వసులఁగాలి కల్లాడు నజ్జములచేతఁ
గదలు చక్రవ జంటల నదులయ్యెరి. 21

వనితలెటుకేల బొమ్ములు బాదుకొనిరొ
వడిగన బొమ్ముచేఁగేలు బాదుకొనిరి
నిర్దయలగుచు నబలలు నిజకరాగ్ర
నఖములకు నన్యోన్యము బాధయిడిరి, 22

అవలన్ రోషముచేత నెఱ్ఱవడి నేత్రాంతంబు లేపార, స్వాం
త విగాఢంబగు చింతచేత, గనులన్ గన్నీరుకాఱంగ, నె
క్కువనిట్టూర్పులచేత బొమ్మలదరన్ గొండంత దుఃఖంబుచే
స్వావచస్సుల్ వణఁకన్, యశోధరయిటుల్ వాక్రుచ్చెనుద్రిక్తయై 23

యశోధర చింతిల్లి అడుగుట

నిని నిద్రంబడి పాన్పునన్ వివశనై నేనుండఁగా నాదు మా
నస చోరుండిటు చంధకా! విడినమున్ తానెందుఁబోయెన్వచిం
పు, నరేమీరలు ముప్పారేగిరటు, నీవున్ కంధకాశ్వంబు ని
ట్లు సుమీవచ్చిరి చిత్తమున్ వణఁకు నట్లుల్ నీప్రభుండేగెరా; 24

చెలిమి విడియ విశ్వాసానఁజేయరాని
పనియొనర్చె క్రూర! యిదేమి వగతువిట్లు
అశ్రులాపుకొ ముదమొందు, మశ్రులకును
ఈ వసులకు సంబంధమి తేని గలదె 25

ప్రియుఁడవును వశ్యుఁడవు హితంచెంచు సఖివి
అర్ధకాలివి సారథివైన నీవు
ఆర్యపుత్రు మరల రానియట్లు తీసి
కొని యరిగితి సుఖింపు నీపనిఫలించె 26

నరులలో నేర్పుగలిగిన యరియె వరము
ప్రణయి విడఁదీయు సఖుఁడంత వరముకాదు

సఖుఁడవని చెప్పుకొనఁబడి జ్ఞానికాని
నీవ యీ కులానికిఁ జేసితెంతొ హాని. 27

చూడు ఛందక! స్త్రీలెట్లు ద్రోహులైరొ
సత్యముగ కంథకాశ్వమున్ జలిపెనిట్లొ
ఇట్టిమాదు సర్వస్వము గొట్టివెచె
పౌరులు నిదురింపఁగ రత్నచోరుఁడట్లు 28

సమరముల బాణఘాతముల్ సైచు దీని
కబ్బె! తెక్క్రియా కొరడాల, దెబ్బలట్టి
అది య కొరడాల దెబ్బకు హడలిపోయి
శ్రీనెగాక నాహృదిన్ దొంగిలించెనెట్లు 29

ఇపుడిది యనార్య కర్మగావించి వైచి
నృపగృహము నిండునటు సకిలించుచుండె
అటు ప్రియుని తీసికొనిపోవునపుడు మాత
మీయధమవాజి మూగదై పోయెఁజూడు. 30

అప్పుడిదెయిట్లు సకిలించి చెప్పెనేని
క్షితిని డెక్కల చప్పుడె చేసెనేని
దవడలను గదుపుచు ధ్వనిన్ దరలెనేని
ఇట్టిదారుణ బాధయయ్యెడిది నాకు 31

ఛంధకుఁడు సిద్ధార్థుని సంగతి తెలుపుట

అనియిట్టులనేక విధంబుల యశోధరాదేవి కన్నీళ్ళతో గద్గదంబగుమాటల పరిదేవనముచేయుచుండవిని యాఛందకసారధితలవంచుకొని కన్నీళ్లగలముఖముతో దోసిలిపట్టుకొని మెల్లగా నామెతోనిట్లనియె ఓ దేవి! యిట్లు ఈ కంథకాశ్వమునుగాని నన్నుగాని నిందింపఁదగవు. మే మిద్దఱము నిర్దోషులమని తెలిసికొనుము దేవీ! యానరదేవుఁడు దేవునివలె నిటనుండి వెడలిపోయెను. నేను రాజశాసన మెఱిఁగినవాఁడనె యయినను ఎవరోదేవతలచే బలాత్కరింపఁబడి తీసికొనిపోవఁబడిన వానివలె శ్రీఘ్రముగా ఈ

గుఱ్ఱమును తీసికొనివచ్చి శ్రమయేమియులేకుండ దాని వెనువెనుకనే పోతిని ఈ యశ్వశ్రేష్ఠముగూడ భూమిని తాకక మధ్యగా ఎవరో రెక్కలను ధరించి నట్లు అయినది ఇట్టిదైవవశముచే నిది దవడలనిందుకంతయుఁగూడ గదు వలేదు సకిలింపలేదు గూడరాకొమరుడు నగరివెలుపలకు వెడలుచుండఁగా కోట ద్వారము విచిత్రముగా చప్పుడేమియులేకుండఁ దెఱచుకొనియె అపు డాయంధకారము సూర్యునిచేఁ జీల్చఁబడినట్లయ్యె అందులోఁగూడ దైవ విధానమెయని గ్రహింపవలసియున్నది రాజశాసనమున అప్రమత్తులైన వేలకొలదిగ జనులు ఆసమయమున నిద్రమత్తులోఁబడి మేల్కొనరైరి ఇదిదైవ విలాసమేయనవలెను, అక్కడవనములో గూడ దేవతలెయతని కిరీటము మొదలైన యమూల్యభూషణములు తీసివేయించినవారయిరి నర దేవీ! నీవు ఈ కంథకాశ్వము మీఁదఁగాని నాపైనిగాని నేరము మోపఁద గవు ఇది నేను తెలిసియిచ్ఛతోఁజేసిన పనికాదు ఈ కంథకాశ్వముతో పాటునేను ఆయనదేవుఁడు దేవతలచేఁ దీసికొని పోవఁబడినవారివలెనే వెడ లిపోతిమి. అనియిట్లు దేవతాప్రేరితమైన ఈమ ప్రవాసప్రయాణమును గూర్చి యాఛందకుఁడు చెప్పుచుండ వినియాయంతఃపుర వనితలు శోకంబులు వీడిన వారువలెనయి యాశ్చర్యముపొందిరాకొమరుని ప్రవ్రజ్యావలన మనోవేద నను పొందినవారైరి.

గౌతమివిచారము

అంత --

బహువిషాదంబుచేఁ జంచలాక్షియగుచు
తనయుఁ గోల్పోయియుండు గౌతమియుధృతిని
వీడి, యశ్రులు కన్నుల వెడలుచుండ
ఆడులకుమికి పిట్టలాగ బడియనియె. 32

"లహరులటు మెలితిరిగి మార్దవము గలిగి
వేఱువేఱబడ్డ తీరంగారి మీఱి
చక్రవర్తికిరీటాల స్థానమైన
కొమరునల్లనికురులిలన్ దొరతె నొక్క 33

విపులదీర్ఘబాహువుసింహ విక్రముండు
పృథుల వక్షుఁడు వృషభాక్షుఁడధిక బలుఁడు
మేరుగాత్రుఁడు జలదగంభీర వాక్కు
నయినసుతుఁడంతి మాత్రమాత్ముఁడగునె. 34

అట్టి యనఘుని ననుపము నార్యుఁబతిని
గోలుపోయి క్షోణియభాగ్యురాలె యయ్యెఁ
అట్టిసకలసద్గుణవార్థియైన నృపతి
ప్రజల భాగ్యంబుచేఁ బుట్టి లభ్యుఁడగును. 5

"రేఖల బాలాలప్రేంకొళ్ళు మెత్తని
కాళ్ళట్లరుగువనిన్ గటిక నేల
సౌధాలఁబాన్పులఁ జందనాగరు ధూప
వాసి తనువెట్లువనిని నిలుచు
వంశసత్త్వయశసుల్ వర్చస్సు గలిగి ల
క్షత్రియుడువాఁ డేగతిఁ భిక్షమడుగు
శుచిహైమశయనాల సోలిమంగళపాత్ర
ములతేమ వాడెటాడ్పులకులేమ

అనుచు దైన్యముతోనేడ్వ వినుచు స్త్రీలు
కరయుగంబుల నొండొరుఁ గౌఁగిలించు
కొనుచుఁ గన్నీరుకార్చిరి కనుల నుండి
లతలు పువ్వులనుండి మరందమట్లు 36

పిదప చక్రవాక శూన్యయగు చక్రవాకివలె నేలపయిబడి మాటిమాటికి గద్గదస్వరముతో యశోధర యిట్లు విలపించెను.

"నన్ను సహధర్మచరిని ననాథురాలి
విడిచి యతఁడు ధర్మముచేయ దలఁచెనేని
తపసు ఫలము ననుభవింపఁదలఁచు పతికి
ధర్మచారిణి లేకుండ ధర్మమేది॥ 37

యశోధర శోకించుట

పత్నితోఁ గూడఁ దపసుకై వనుల కేగు
ధరణిపుల తాతల మహాసుదర్శ్యముఖుల
మున్నితఁడు వినలేదు కాఁబోలు నట్లు
కాక నేలేని ధర్మంపుఁ గార్యమెట్లు 38

పరమునను గూడ స్వర్గపు ఫలముగోరి
యజ్ఞముల వేదవిధి దీక్షనలరు వారి
దంపతుల నెందు బహుశయితండుగనఁడు
దాన నేనంటె ధర్మమాత్సర్యమొదవె 39

ధర్మవల్లభుఁడైన యాతండు "నేను
ఈర్ష్యాకలహంబు నొంటిఁగావింప
ప్రీతిగల కోపనవనుచు నాతడెంచి
స్వర్గమున నచ్చరలఁబొందఁ జనియెనేమొ. 40

శ్రీని నాదుభక్తిని విసర్జించియింక
నాతడెందుకు వనిన్ దపమాచరించు
వాని తనుగుణమేది యీ వనితలెంత్రు
అనుచు నీచింత మదిలోన నయ్యెనాకు. 41

స్వర్గ సుఖమెంద నా కేమి వాంఛలేదు
ఆసుఖమొ యాత్మమతి కలభ్యంబుగాదు
నా ప్రియుఁడెటు లిహపరాల నన్ను విడక
యుండునెట్లనియె యిట నాకున్న కోర్కె. 42

ఆయతాక్షి శుచిస్మిత నని నేను
చూంచుటకు నోచుకొనకున్నచో మఱింక
మందభాగ్యుఁడీ రాహులుడెందునైన
తండ్రి యంకాన దొర్లఁగదగని వాఁడె". 43

అనుచు నిట్లు దుఃఖమూర్ఛితురాలెయగుచు
యేడ్చి చింతించె విలపించె నెన్నొమార్లు
ధృతిని విస్మరించి సహజ ధీరయయ్యు
యీ యశోధరయేడ్చె సిగ్గెల్ల విడిచి. 44

ఆకులఁగడు శోకవిహ్వలురాలయగుచు
తమి వసుంధరఁ బడుయశోధరను గాంచి
వర్షపుం దెబ్బలడిను నబ్జములఁ బోని
యాస్యముల నశ్రువులు నిండ నార్చిరపుడు. 45

శుద్ధోదనుడు చింతిల్లుట

జపములు ముగించి హోమాలు చాలచేసి
నృపతిదేవాలయము నుండి యేగుదెంచి
ఆ జనులయార్తిరవమున నాహతుఁడయి
వణఁకె వజ్రధ్వానులచే ద్విపంబువోలె. 46

ఛందకుని జూచి కంథకాశ్వమును జూచి
ఛందకువలన సుతుని నిశ్చయముఁదెలిసి
నృపతి శోకాభిభూతుడై నేలవాలె
నృపవిజయోత్సవాల్ చన నింద్రధ్వజమువోలె 47

ఆవల సుతశోక మోహితుండగుచు నృపతి
తన కులీనుల చేత నోదార్పఁబడియు
అశ్రుపూర్ణ నేత్రుండయి హయముఁ జూచి
నేలఁబడియుండి విలపించె గోలుమనుచు. 48

ఆజిలో నాకుఁ జాల ప్రియాలుచేసి
వ్రత గుణప్రియుండయిన నా ప్రియకుమారు
ప్రియమవయ్యుఁ గంధకమ! యప్రియమవోలె
వని విడచి యెంత యప్రియమును జలిపితి. 49

కనుక సుతుని కడకుననుఁగొనియ పొమ్ము
శ్రీఘ్రమయతనినైనఁ దీసికొని రమ్ము
సుతుఁడు లేకుండ నేనింక బ్రతుకలేను
బాగయిన యౌషధములేక రోగివోలె. 50

మృత్యువు సువర్ణ నిష్ఠీవి నిలహరింప
సంజయుండు చావక యెదుష్కరము చేసె
ధర్మరతుఁడైన తనయుఁడు తరలిపోవ
నేనా యయతాత్మువలె మరణింపఁదలతు 51

పదిరాజ్యముల సృజించి ప్రజాపతియై వివస్వంతుని కుమారుఁడయిన మనువు మనస్సుగూడ ప్రియపుత్త్రినియెడఁబాటు కలిగినపుడు మోహమొందకయుండెనా? అజమహారాజు కుమారుఁడును ధీమంతుఁడును ఇంద్రసఖుండును అగుదశరథుఁడన్నచో నాకు అసూయగానున్నది, ఏల యనఁగా నకొడుకు వనమునకువెళ్ళఁగనే తాను దివమునకేగెను కాని అతఁడు వట్టిబాష్పములు వదలుదీనుఁడై జీవించలేదు భద్ర! ఛందక, నాకిన్ని నీళ్ళువదలెడియాకొడుకున్న యాశ్రమాంగణమునకుఁ దీసికొని పొమ్ము. ప్రేతగతిఁ బొందగోరు నాప్రాణములు వానిని పొందఁగోరుచున్నవి అనియిట్లు తనయుని యెడఁబాటువలనఁ గలిగిన దుఃఖముచే భూమితో సమానమైన సహజధైర్యముగల యాశుద్ధోదనుఁడు శ్రీ రాముని యెడఁబాటుచే గలిగిన శోకమువలన దుఃఖమునకు వశుఁడయిన దశరథుని వలె విలపింపసాగెను. అంత శ్రుతి వినయగుణములు గలసచివుండును వృద్ధుడైన పురోహితుండును అంతగా తపింపఁబడిన ముఖములుగల వారుగాకయు అసలుశోకములేని వారును గానివారయి అనృపేంద్రునితో నిట్లనిరి ఓరాజా! దుఃఖము విడుము. భీరువువలె కన్నీళ్లు తేకుము. హృష్టయు రాజ్యలక్ష్మిని పూలదండనువలె విడచి పెక్కుమంది రాజులు వనములకేగిరి. మఱియు అతని భావము నియతనదియె మున్ను అసితమహాముని వాక్యములను జ్ఞప్తికిఁ దెచ్చుకొనుము. అతఁడు స్వర్గమునఁగాని చక్రవర్తి పదమందుఁగాని క్షణముగూడ సుఖముగా నివసింపఁజేయుటకు శక్యుఁడుగాఁడు, నరేంద్రా! యతనికై ప్రయత్నింప వలసినచో త్వరగా జెప్పుము మేము

వెళ్ళి యతనితెచ్చుటకు వలయు నుపాయములు చేయుదుము. అనఁగ విని రాజు ఇట్లనియె మీరలు త్వరగా వెళ్ళి నా కుమారుని నెట్లయినను దీసికొని రండు, వనపక్షికివలె పుత్త్రలాలసుఁడనగు నాహృదయమునకు శాంతిలేదు. అని రాజు పలుకుటయు ఆనరేంద్రుని శాసనముచే నమాత్యుఁడును పురోహితుఁడును సిద్ధార్థుఁడేగిన వనమువైపునకుఁ జనిరి అంతరాజును రాజబంధువులును అంతఃపురజనమును "సరే మంచిపనియె జరపతిమని తలఁచి తమ్మును ఎటులో ధరించి ధైర్యమున నుండిరి

ఇది

పదునాల్గవయాశ్వాసము

బుద్ధ భగవానుని చరిత్ర

పదునేనవ యాశ్వాసము

కుమారాన్వేషణము

పతికన్నీరె మహాంకుశంబయి కడున్ బాధించుటన్ తత్పురో
హితుఁడున్ మంత్రియు వడిదెబ్బతిన్ హయములట్లేపోయి తత్పట్టబో
చితవేషాలు త్యజించి నమ్రులయి యాసిద్ధార్థుఁడేట్లేగె, నా
గతి నాఛందకువల్లఁ దెల్పినవనులన్ గాలించి రాయార్థులల్ 1

మఱియువారు వనుపిఁదున్న యాయాశ్రమమునకు అందున్న భార్గవుని స్థానమునకు నరిగి యాభార్గవునిందర్శించి పూజింపఁదతండును వారిని సాదరంబుఁ గూడ నంతవారు ఆతనితో నిట్లనిరి.

"బద్ధతేజులు సువిశాల బుద్ధికీర్తు
లిజ్ఞ్వాలేక్ష్వాకు వంశభవోర్వీపతుల
స్వజనముగ మమ్మెఱుంగుము సద్ధితులము
స్నేహితులము నమాత్యపురోహితులము. 2

అమరపతి వంటి పతికి జయంతువంటి
సుతుఁడుగలఁడాతఁడును జరామృతి భయాలు
దాటుటకు నిక్కడికె వచ్చె దానమేము
వాని వెదకుచు వచ్చిన వారమనఘ!" 3

ఆనఁగ నతఁడనె "పృథుభుజుండాతఁ డిటకు
వచ్చె, ఆకుమారుఁడు గాఁడు స్వల్పబుద్ధి

అతఁడిచటి ధర్మము భ్రమాత్మక మని
చనియె మోక్షేచ్ఛను ఆరాడ మునినిజూడ॥ 4

అవల వారిరువురు మౌని యంతికమున
నిజమెఱిఁగి యామునికడన్ సెలవుపొంది
ఖిన్నులయ్యు అరాడభక్తి నఖిన్నులట్లు
అతఁడరిగిన యచటికి వేగనరిగి రపుడు 5

అరిగివారలు పథిని స్నానాదికంబు
లేకయును మేనిచేఁ దేజరిల్లు వాని
ఒక్క వృక్షముక్రిందఁ గూర్చున్న యతనిఁ
గనిరి మబ్బుదొంతరఁ జొచ్చునినునిబోలె॥ 6

అపుడు ఆపురోహితుఁడు మంత్రితోఁ గూడి రథముదిగి వనములో నున్న రాముని దరికి వామదేవునితోఁ గూడి వసిష్ఠుఁడు చూడఁగోరి వెళ్ళి నట్లు వెళ్ళెను అంత—

దివిని శుక్రాంగిరసులు దేవవిభుఁబోలె
వారలిరువు రర్చించిరి ధీరునతని
దివిని శ్రకాంగిరసుల దేవవిభుఁడటులు
వారినిరువురి నర్చించె ధీరుఁడతఁడు॥ 7

శాక్యకులతిలకునియనుజ్ఞను గ్రహించి
వారలిరువురు దగ్గఱఁ గూరుచుండి
ప్రక్క చంద్రుయోగంబునఁ బునర్వసులు వోలె
ఎంతొ భాసిల్లి వెలిఁగిరి యిరువయిపుల॥ 8

చెట్టుక్రిందఁ గూర్చుండి తేజిల్లునతనిఁ
గని పురోహితుఁడిట్టుల ననియె నపుడు
పారిజాతము క్రిందను గూరుచున్న
శక్రసుతు జయంతుఁగని గీష్పతియ వోలె॥ 9

తండ్రిదరికి రమ్మని సిద్ధార్థునికి పురోహితుని బోధ

విను గుణించిన శోకపు నిశితశల్య
మెదను గాడఁగ రాజు మూర్ఛిల్లి క్షణము
కనులనీరు నించుకొని దుఃఖంబు పొంగ
పలికె నిటు కుమారా! విని తెలిసికొనుము॥ 10

“ధర్మమును గూర్చి నీ నిశ్చితంబు తెలియు
భావిలో లక్ష్య మిది చేరవలసి యుండె
నీ వకాలానవని నాశ్రయించినావు
కాన నగ్నిఁ బోల్ శోకాగ్ని కాల్చు నన్ను॥ 11

అందుచే ధర్మప్రియ! నాదు ప్రియంబు కొఱకు
ధర్మము కొఱకె యానిశ్చితము త్యజింపు
అట్టి శోకవేగమ్మె వర్ధిల్లి నన్ను
గట్టు నదివేగ మటు పడఁగొట్టివైచు 12

జలదమును గాలివలె రవి జలమునట్లు
తృణము నగ్నివోలె నగం బశని విధాన
నన్ను నీ యెడఁబాటునన్ గలుగుచింత
యార్చు నెండించుఁ గాల్చును పేర్చి వ్రీల్చు 13

అందున ధరాధిపత్యంబు ననుభవింపు
విధిప్రకారము తగుతఱిన్ విపినమేగు
ఇష్టజనమును నన్ను నపేక్షచేయు
తగ సమస్త భూతదయయె ధర్మమనఁగఁ 14

అట్టి ధర్మము వనిన్ సిద్ధింపదయ్య
పురమునందును యతులకుఁ బోడము సిద్ధి
బుద్ధియును యత్నము నిమిత్తములు గదయ్య
శిరుచిహ్నలవని, మునివేషములును॥ 15

బలియు వజ్రబాహు వను ధ్రువవానుజులును
అల్లపై భ్రాజుఁ డాషాడుఁ డంతిదేవుఁ

డావిదేహరాజు జనకుండట్లె ద్రుముఁడు
సేన జిత్తులును గృహస్థులైనవారె॥ 16

వీరు నైశ్రేయసపు ధర్మవిధుల యందు
నమ్రులయియున్న వారని నమ్మమోయి
నీవొ జ్ఞానాధిపత్యము నృపతి లక్ష్మి
నాధిపత్యము రెండును నందు మోయి॥ 17

నీకు నభిషేకమునుజేసి నీ శిరస్సు
తడియునాఱక ముందె నిన్ దృఢముగాఁ గ
కౌఁగలించుకొని నిను నేకాతపత్రు
నరసి హర్షముతో వనికరుగఁ దలఁతు॥ 18

అని మహీపతి కన్నీరు కనులనిండ
గద్గద స్వరమునఁ బల్కెఁ గరముజాలి
అందుచే నిదివిని పితృప్రియంబు కొఱకు
స్నేహమునఁ దండ్రిస్నేహమున్ జేయఁదగుదు॥ 19

నీదు విరహంబువలని యగాధమైన
వేదనాబ్ధి మున్గిన శాక్యవిభుని దీను
దిక్కులేని వానిని వారిధిని మునుంగ
నెడరు నావను బలె, నుద్ధరింపఁదగుదు॥ 20

గంగకొడుకు భీష్ముండు, భార్గవునికొఱకు
పరశురాముఁడు, రాముఁడందఱును వీరు
జనకుని యభీష్టకర్మలు సలిపినారు
అట్లె నీవును తండ్రి ప్రియంబుఁజేయు॥ 22

హంసచే విడఁవఁబడిన హంసివోలె
కానలో నేన్గువిడు నాడయేన్గు వోలె
నాథుఁడుండియుఁగూడ ననాథయైన
సతి యశోధరఁ గనిప్రోవ సమయమిదియ॥ 2

ఒక్క సుతుని, దుఃఖమున కయోగ్యుబాలు
మదిని వేదన నడిచియు మసలువాని
రాహు గ్రహణంబునుండి పూర్ణశశిఁబోలె
పుత్రురాహులు వ్యాధినుండి ముక్తుఁజేయు॥ 24

త్వద్వియోగేంధనముల నిశ్శ్వాసధూమ
మడరఁదనరు శిఖలతో వ్యాధాగ్ని చేతఁ
దగులఁబడు నంతిపురము కృత్స్నంపుఁబురిని
ననఘ! నీవృష్టి జలముచే నార్పఁదగుదు॥ 25

ఇట్లు నేకవిధములఁ జెప్పుచున్న యాపురోహితుని వాక్యములు విని గుణజ్ఞుఁడు గుణవంతుఁడును బోధిసత్త్వుని ప్రతినిధియు నయిన సిద్ధార్థుఁడిట్లు వినయములోఁ బలికెను

సిద్ధార్థుడు పురోహితునితో జెప్పుట

ఎఱుఁగుదును పుత్రునెడ తండ్రికెనఁగు ప్రేమ
అందును విశేషముగలదు నాయందుఁబితకు
తెలిసియును, జరావ్యాధి బాధలకువెఱచి
విధియెలేక స్వజనముల విడిచివైతు॥ 26

తుదిని నెడబాటుగనకుండ పోవలు నెడల
ప్రియజనంబులఁ జూడవేడరెవరు
గొప్పగ బ్రతికి,తుది పోకతప్ప నవుడు
స్నేహమున్న తండ్రిని గూడ త్యజించితేను॥ 27

నావలన బాధ తండ్రికిన్ కలిగెనంటి
వదియునాకు యుక్తమును ప్రియమును గాదు
మన కలయికలు కలవోలె మసలునపుడు
భావి విరహాలనెట్లైన బాఁకాదె॥ 28

ఈ ప్రపంచపు గతి వింత, యదియుఁజూచి
యింక నీబుద్ధి నిశ్చయ మెనయుఁగాక
తాపకారి పుత్రుఁడుగాడు తండ్రిగాఁడు
ఈ విచారంబు లజ్ఞాన హేతుకములు ॥ 29

పథికులకుఁ బోలెఁ గలిసిన ప్రజలకిందు
తగు సమయముల విడిపోక తప్పదెపుడు
బంధులనఁ బడు ప్రజయెడబాటు వలన
ప్రాజ్ఞుఁడెవ్వఁడు శోకంబు పడయుచుండు॥ 30

పూర్వ జన్మ బంధులవీడి పొడమునిచట
ఇటను వంచించి మఱి యుననేగు నెటకొ
అక్కడను నేగి, యేగు నింకొక్కయెడకు
ఇటులవిడిపోవు జనులపై నేలప్రేమ॥ 31

గర్భమున నున్నది మొదలుగా నవస్థ
లన్నిటను జంపఁగమృతి తయారె యైన
యప్పుడెటు నేనకాలమునందు వనికి
వెళ్ళితినని తండ్రి తనయప్రియుఁడు పలికె॥ 32

కామములననుభవింప నకాలమగును
అటులె యర్థ ముపార్జింప నదనె యగును
అఖిలకాలాలఁ గాలంబె యన్ని గ్రమింగు
అఖిల శుభకర్మలకుఁ గాలమన్నదేది॥ 33

నాకు రాజ్య మర్పించుటనంగ నద్ది
అతియుదారమౌపని, తండ్రికది సహజము
లోభమున రాజ్యభోగముల్ గొనుటనాకు
తగనిపనియ, రోగికి నపథ్యంబువోలె॥ 34

మోహముల కిల్లయిన రాజ్యమును గ్రహించు
టెంతమాత్రము ప్రాజ్ఞుని కిందు తగదు

మదము శ్రమము నుద్వేగము పొదలు
పరుల యపచారముల ధర్మబాధకలుగు 35

మండుచున్న బంగారు హర్మ్యంబువోలె
విషము గలిపిన పరమాన్నపేటి వోలె
పలుమొసళ్ళున్న తామర కొలను వోలె
రాజ్యమది హృద్యము వ్యసనాశ్రయము కూడ 36

రాజ్యమిటు హాయిగాదు ధర్మమునుగాదు
పూర్వరాజు లసహ్యముపొంది విసివి
తప్పనట్టి బాధగల వృద్ధత్వమందు
రాజ్యములు వీడి వనమె యాశ్రయముగొండ్రు॥ 37

పైకిఁగానిపింపక లోన పాములటుల
నమరు శ్రీసులభమగు దోషములకన్న
రత్నములపొంది పొందు హర్షంబువోలె
అలవనిన్ భుజించెడి తృణంబులు వరంబు॥ 38

రాజ్యములువీడి నృపులు ధర్మాభిలాష
నడవుల ప్రవేశమది శ్లాఘ్యమగును జుమ్ము
ప్రతిన భగ్నముగావించి వనులవీడి
గృహమునఁ బ్రవేశించుటఁ శ్రేష్ఠమగునె॥ 39

మఱియు సత్యవంతుఁడు ఎవ్వండైన ధర్మాభిలాషతో వనము చొచ్చి మరల కాషాయమును విడిచి సిగ్గులేక దేవేంద్రుని పురమునైనఁ బ్రవేశించునె లోభమువలనఁగాని మోహమువలనఁగాని భయమువలనఁ గాని కక్కిన యన్నమునెవడు దినునో వాఁడె కామములను విడిచినవాఁడె లోభమువల్లగాని మోహమువల్లగాని భయమువల్లగాంని మరల వానిని పరిగ్రహించును మండిపోవునింటినుండి ఎట్లో యొకలాగున బయటఁబడి మిత్రుడైనను ఆయింటిని మరలప్రవేశించునా? దోషములుచూచి గార్హస్థ్యమును విడచిమరల మోహపడి గ్రహించునా? రాజులు గృహస్థులయి యుండియు మోక్షమును పొందిరను మాటనిజముగాదు. శమమె ప్రధానముగాఁ గల

మోక్షధర్మమెక్కుడ, దండము ప్రధానమగు రాజధర్మమెక్కుడః శమమందిచ్చ
యున్నచో రాజ్యము శిథిలమగును రాజ్యమందిచ్చయున్న శమము శిథిల
మగును శాంతిక్రౌర్యములు రెండును శీతోష్ణములవలె ఉదకాగ్నులవలె నొక
చోటనుండవు. రాజులు దానియెడల నిశ్చయము వలనఁగాని రాజ్యాధి
కారులయిగాని రాజ్యములఁప విడిచి శమమును పొందిరి జితేంద్రియు
లగుటవలన అన్త్యేష్టికావస్థయందె మోక్షముపొంద నభిమానము వహించిరి,
వారికి రాజ్యముఁ యథావిధిగా శమము ప్రాప్తించినదను నిశ్చయము
లేక నేను వనమును ప్రవేశింపలేదు ఇదినా యిల్లువీడు బంధువులను నాశా
పాశమును విడిచిన నేను మరల గృహాదిబంధముల ప్రవేశింపఁ గోరను”
అని యిట్లు ఆత్మవిజ్ఞాన గుణానురూపముగా స్పృహావిడి యుక్తియుక్తముగ
శక్తివంతముగ రాజకుమారుఁడు చెప్పిన ప్రత్యుత్తరమును విని యపుడు
అమాత్యవరుడును ఇట్లనియె

తండ్రిని వదలరాదని మంత్రిచెప్పుట

నీకు ధర్మవిధినిగల నిశ్చయంబు
అనుచితముగాదు, గాని నే డనుచితంబు
వృద్ధుఁడౌ పితన్ దుఃఖవారినిధి ముంప
ధర్మకాముఁడవగు నీకు ధర్మమగునె॥ 40

ఆయదృష్టఫలముకు ప్రత్యక్షఫలము
కాలఁద్రోసి పోవుచునుంటి కాన నీదు
బుద్ధి యతిసూక్ష్మమునుగాదు పోని యదియు
ధర్మకామార్థములను మందమునుగాదు॥ 41

ఒక్కరం దు పునర్జన్మ యున్నదనుచు
లేదనుచుఁ గొందఱు ప్రతినలు చేయుచుంద్రు
ఇట్లు సంశయము గలిగియెనఁగు నపుడు
స్వాయముగా వచ్చు శ్రీనేల వదలుకొందు॥ 42

ఏదయిన ప్రవృత్తి యొకటియెనయు నేని
ఇందువీఱనుబట్టి సుఖింతు మెలమి

15వ ఆ తంత్రీని వదలరాదని మంత్రిచెప్పుట

ఇంతకంటె వేఱె ప్రవృత్తియొసఁగి నపుడు
అప్రయత్నముగనె మోక్షమందవచ్చు॥ 43

ఒక్కరు పరలోకమన్నది యున్నదంద్రు
కాని వర్ణింపరిందు మోక్షంపువార్త
వహ్ని కుష్ణత నీళ్ల ద్రవత్వములటు
ఆ ప్రవృత్తియైన కలయటంద్రు జనులు॥ 44

కొందఱు స్వాభావమునుబట్టి యుందు శుభము
నశుభమును పుట్టుకయుఁ జావు నగునటంద్రు
సర్వమిద్ది స్వాభావిక మగునుగాన
మన ప్రయత్నముల్ వ్యర్థమైదనరుచుండు॥ 45

ఇంద్రియాల్ నియతముగఁ జరించుచుండు
విషయములఁ బ్రియాప్రియములు వెలయుచుండు
ముసలితనము రోగంబులు పొడముచుండు
యత్నమిటనేమి, ప్రకృతి జన్యములయివ్వి॥ 46

జలముచేత నీయగ్నియు శాంతిపొందు
నీరములను తేజస్సు నెండించివైచు
తత్త్వములు వేఱవేఱౌను తనువులందు
అవి యొకటొకటి కలియ నీభువనమగును॥ 47

గర్భమగు తఱిన్ జేతులు కాళ్లు పొట్ట
వీపు శిరసు నివన్నియు వెలయుచుండు
ఆత్మలో వ్యక్తికిని యోగమగుచునుండు
ఇదియు స్వాభావికమని వచింత్రు బుధులు॥ 48

ఎవఁడు ముండ్లకు తీక్ష్ణత్వ మేర్పఱించె
పక్షి మృగములకు విచిత్రత్వమెటుగలిగె
అఖిలమిది స్వభావాననె యగుచునుండు
ఇందుకామకారము యత్నమేమియులేవు॥ 49

అటులె యీశ్వరుచే సృష్టి యగునటంద్రు
ఇందు యత్నానఁ బురుషునికేమి లాభ
మెయ్యది జగత్ప్రవృత్తిలో హేతువగునొ
ఆదె జగన్నివృత్తికి హేతువగుమనుండు॥ 50

జన్మకును మఱి జన్మ నాశంబునకును
ఆత్మయె నిమిత్తమని కొందఱనుచు నుంద్రు
యత్నమదిలేకయే జన్మయగునటంద్రు
యత్నములచేత మోక్షంబు నగునటంద్రు 51

జనుఁడు సంతతిచే పితృఋణమునుండి
ఋషి ఋణమునుండి శ్రుతులచే, నిష్టిచేగ
సుర ఋణమునుండి ముక్తుఁడౌ: నరుఁడుమూఁడు
ఋణములను బుట్టు, నిదితీర్చి యొనయుముక్తి॥ 51

ఈ విధి క్రమమున ప్రయత్నించు ప్రజకు
మోక్షమగునని చెప్పిరి బుద్ధులు మున్ను
శక్తికొలఁదిగ యత్నముల్ సలుపుచుండి
వివిధముగఁ గాంత్రు శ్రమ ముముక్షువులు సతము॥ 52

కనుక సౌమ్యా! ముక్తిని భక్తిగలిగియున్న
విధిని తఱి యథోక్తముగ సేవింపవోయి
ఇట్లుచేసిన నీకుఁ బ్రాప్తించుముక్తి
నరపతికిఁ గూడ సంతాపనాశమగును॥ 53

ఇఁకఁ దపోవనములను డీ గృహముచేర
ఎట్టిదోష బుద్ధియు జనియించెనీకు
ఈ విషయమునఁ గూడఁ జింతింప వలదు
వనములనుండి పూర్వులు చనిరి యిండ్లు॥ 54

అంబరీషుఁడును తపోవనంబుగనియు
పురికి మరలెను పౌరులు కోరపూర్వమందు

అటులె రాముఁడు వనినుండి యరుగుదెంచె
మన్ననార్యులు బాధించు పుడమిఁ బ్రోవ॥ 55

అటులె సాల్వాధిపతి ద్రుముఁడనెడివాఁడు
వచ్చెఁ బురికి కొడుకుతో వనమునుండి
బ్రహ్మ ఋషియయి సాంకృతి ప్రథితుఁడంతి
దేవుఁడు వసిష్ఠునుండి శ్రీ తిరుగఁ బొందె॥ 56

ఇట్లు ధర్మయశసుల దీపించు నృపులు
వనములను వీడి భవనముల్ వడసినారు
అందుచేఁ దపోవనినుండి మందిరంబు
ధర్మమునకయి పోవుట తప్పుగాదు॥ 57

ఇట్లు నృపచక్షువైన మంత్రిచెప్పిన ప్రియము హితమునైన వాక్యము ధీరుఁడైన రాకుమారుఁడు విని యుదారము అవ్యాప్తమును ఆసక్తిలేనిదయిన ఈ వాక్యము పలికెను "ఈ విషయములో ఉన్నదని లేదని సంశయించు వారివాక్యములు నాకుఁ బ్రమాణములుగావు, తపస్సుతోను శమముతోను తత్త్వమును దెలిసికొని ఏదోయొక నిశ్చయమును గ్రహింతును అవ్యాక్తమును పరస్పర విరుద్ధమునైన సంశయముచేఁ గలిగిన దర్శనమునాకు తగినదికాదు ఇతరుల నమ్మకమునుబట్టి అంధకారములో అంధునిచే దారి చూపఁబడు నంధునివలె ఏబుదుఁడు నడచును. నేను తత్త్వమును దర్శింపకున్నను శుభాశుభములలో సంశయమున్నపుడు శుభమందె నా బుద్ధి ప్రవర్తించును, శుభమైన మార్గములో పోవువానికి శ్రమయైనను మంచిదె కాని అశుభమార్గములో సుఖముమాత్రము మంచిదిగాదు అది నిజమునకు సుఖమైననుసరే ఈ శాస్త్రమును అవ్యవస్థితమైన దానినిగాఁ జూచుచున్నారు కావున ఆప్తులు చెప్పిందే మంచిదని యనుకొనవలెను దోషములేక పోవుటయె ఆప్తత్వము, ఏలయన దోషములు నశించిపోయిన వాఁడు అసత్యమును ఎట్లును పలుకఁజాలడు. రాముఁడు మొదలైన వారిని నిదర్శనముగా జూపి గృహ ప్రవేశమును గూర్చిచెప్పినది ప్రమాణముగ నేను దలఁపను వ్రత భ్రష్టులైన నా

ధర్మములో ప్రమాణముగాదు, కనుక సూర్యుఁడు భూమిపైఁబడినను హిమవంతుఁడు స్థిరత్వమును త్యజించినను సరే నేను తత్త్వమును జూడకుండ ఇంద్రియములను విషయాభిముఖములనుజేసి జ్ఞానినై మాత్రము ఇంటికి మరలఁజాలను. మండుచున్న యగ్నియందైనను ప్రవేశింతునుగాని అసఫలుఁడనై మాత్రము ఇంటికిపోవను" అనిచెప్పి యాసిద్ధార్థుఁడభిమానముతో ప్రతిజ్ఞచేసి నిర్మలుఁడయి తన యిచ్చవచ్చిన చోటికి వెడలిపోయెను అంత నామంత్రి పురోహితులిద్దరు వాని నిశ్చయమువిని కనుల నీరునిండ విషణ్ణవదనులై కొంతవడి వానివెంటఁజని యింక వెళ్లలేక మెల్లఁగా నింత చేయునదిలేక కపిలవస్తు నగరమువైపు వెడలి అంత

వారతనిపైని స్నేహాన ప్రభునిపైని
భక్తితో, బెంగగొని, వాని వదలలేక
వెనుకకు మరలిరి, నిల్చిరి, వెళ్లి సైప
లేని రవిఁబోలె గనలేరు మానలేరు॥ 58

సరె యిఁకనేమొనర్తుమని చాల విషాదము పొందుచుండి భూ
వరసుతు సంగతుల్ తెలియఁ బ్రాజ్ఞుల శుద్ధుల గూఢచారులౌ
పురుషుల జూడనారనిపి పుత్రునిపైని సమస్తప్రాణముల్
గరమిడి కుందురాజు నెటుగాంతు మటంచును పోయిరెట్టిటో॥ 59

ఇది

కుమారాన్వేషణమను

పదునైదవ యాశ్వాసము

బుద్ధ భగవానుని చరిత్ర

పదునాఱవ యాశ్వాసము

బింబిసారుఁడు సిద్ధార్థుని గాంచుట

నృపసుతుఁ డుపీన వక్షుం
డు, పురోహిత మంత్రులుఁ గడు వగచుచు నర
ణ్యాపు రోదనము చేసెడి
యపుడున్ నిర్మమతతోడ నేఁ నుండిచనెన్॥ 1

అట్లుచని తనచేతల కుప్పొంగినదివోలెఁ [illegible]
తరంగములుగల గంగానదిలో స్నానమాడి దానిని దాఁటి [illegible]
గొన్నిదినంబులుండి భిక్షకయి యక్కడికిఁ గొంతవచ్చునప్పుడు [illegible]
పురము గిరివ్రజమను రాజగృహంబునకుఁ జనెను అంతనచట [illegible]

పృథు శిలాప్రాకార విజిత లోకాలోక
ము, నగాధపరిఖాంబుముకులితాబ్ధి
ఘోటక ఖరకోటి క్రోడీకృత భువము
మదగజ మద పంకమృదుల పథము॥ 2

మణిసౌధవలభీ సమంచిత హంసము
తతగవాక్షోద్గిర దగురుధూమ
మురు నూపురరవంబు మరుదుచ్ఛలిత కేతు
వింద్రధను ర్ద్వార బృందయుతము॥ 3

---

*అనవమ—నదినిదాటి బింబిసారపురిజేరినట్లు [illegible]
దాటి బింబిసారపురిజేరినట్లు అశ్వఘోషుఁడు.

మహిత రాజవీధి రచనా మధ్యమంబు
వాపివీచికా క్షాళిత పాదపంబు
పంచగిరిగుప్త ముష్ణాంబుపల్వలితము
రాజగృహముచొచ్చె దివమునఁ బ్రహ్మవోలె ॥ 4

పట్టుదుకూలంబు వలెవాటుగాప్పైము
ప్రముఖుండు కాషాయబట్టుకట్టి
మెత్తనికురులపై మేటి కిరీటాలఁ
దగు రాసుతుఁడు బోడితలను దాల్చి తిరిగె
ప్రమదలు వడ్డింపఁ బసిఁడిపాత్రలఁ దిను
వాఁడు చేతుల భిక్షపాత్ర పట్టె
పడిగాపు పడియుండి పరమాన్నము లిడఁ బ్రదా
సెడి వాఁడు భిక్ష కిల్లిల్లు దిరిగె ॥
ఆలరు పట్టుతివాచీల నడుగులిడుచు
మసలి నీడనోలెడు సుకుమార తనుఁడు
కటికనేలల నెండలు కాల్చుచున్న
నర్థియై భిక్షమర్థింప సిద్ధుఁడరిగె ॥ 5

దారుణ వ్రతమూను కౌమారిఁ బోలె
నతని గాంభీర్య యౌవనమ్ము నతని శోభి
దీప్తులొలికెడి యాతనిదేహమును
జనము మిక్కిలిగ మదినాశ్చర్యపడిరి ॥ 6

అన్యపథముఁ బోయెడి జనంబాగి చూచె
అచటనున్న వాఁ డతని నవలోకించె
త్వరగఁ బోయెడివాఁడు మందముగ నడచె
నేలఁ గూర్చున్నవాఁడు లేచి నిలిచి చూచె ॥ 7

ఒక్కఁడు చూచి తల్లోగినవాఁ డొక్కఁడు శీర్షమునంచి సాగిలెన్
ఒక్కఁడు ప్రేమతోఁ బలికె నొక్కఁడు గొల్వక పోవఁ డెవ్వఁడే

16వ. ఆ బింబిసారుఁడు సిద్ధార్థునిగాంచుట

ఒక్కరు వేషగాండ్రాదగి ఒక్క ప్రతాప...
ఒక్కఁడు ధర్మమే యెదుటనుండెనా యన్న...

ఇతర కార్యాల మగ్నులై యెసఁగి కూడ
పురుషులును స్త్రీలు బహుమానపూర్వకముగ
దేవకల్పుఁడో సామాన్యుఁ డేటిమాట
యరయుచుండియు సంతృప్తినందరైరి.

కనుబొమలు, నుదురుమొగంబు కనులు వే...
కాళ్లు చేతులు నడకయు కడిగియెవడు
నరసిరెది వారియందె యాగిపోయి
కట్టఁబడినట్టుల దృష్టి కదలదయ్యె.

ఒక్కని వెంబడుకల్ మెఱయు వెల్గుప...
ఒక్కని కన్నులన్ దనరిసారులనీనెడి...
ఒక్కననవ్వు కేలమరి, బాగుగ భూషి...
ఒక్కని భిక్షరూపు నితనిన్ గని...

ప్రజలలో మోహమును బాపువాఁడెయన్న
నీమునీంద్రుని వీక్షించి నెంతొ బాల
లైన భామినులెల్లరు స్వాంతమందు
మిగుల మోహనిద్రనుగాంత్రు మేలుకొ...

జెప్పలేయక మూయక విప్పుకొన్న
నేత్రములుగలుగు విశాల నేత్రలపుడు
చిత్తములయందు నామారజిష్ణుగాక
మారుఁబుట్టించి మించె పరీమాణ...

సరిగ మగధాధిపతి బింబసారుఁడప్పుడు
బాహ్యసౌధమారోహించి బాటలందు
జనులు ప్రోగులు పడియుండఁ గ...
వలనఁబ్రజ కూడిరనివల్క ...

జ్ఞానపదము లేక సామ్రాజ్యలక్ష్మినో
కనఁగ విప్రకథన మనుసరించి
శాక్యసుతుఁడు వీఁడు సన్యాసియయ్యెను"
అని జనంబుమాతు రనియెనతఁడు ॥ 15

దాని విని బింబిసారుండు మానసమున
ఆదరముగల భటునితో ననియెనిట్లు
ఆయనఘుఁడెటు చనునేమి చేయుమరయు
మనసరెయని యాతఁడతని ననుసరించె ॥ 16

అంత నా భిక్షుకోత్తముఁడచలదృష్టి
మహినిబారెడు దూరంబు మాత్రఁగనుచు
మౌనమున మందగమనుఁడై మరియు మేను
స్థిరముగానిల్పి భిక్షకై తిరిగెఁబురిని ॥ 17

దొరకినంత భిక్షనుగొని దరిగనున్న
కొండ సెలయేటిమునిఁగి గూర్చుండి యొంటి
నుచిత రీతిగఁదిని దాని యోగ్యుఁడతఁడు
నచటి పాండవాద్రిని నెక్కి యందునిలిచె ॥ 18

అచట నెమిళులు కలాలాపములు మీఱ
        లలిత నృత్యంబులు సలుపుచుండు
ఆచట సింహములు పదాఘాతముల చేత
        మదపుటేనుఁగులఁ జదుపుచుండు
అచట నేన్గులతొండమట్టుల భాసిల్లు
        పాములు స్వైరమవలి తిరుగు
అచటఁ గొండచరియలందలి చాయల
        నీలాభ్రపథికులున్ విశ్రమింత్రు ॥
అచట సింహపాదముల ముత్యాలురాలు
అచట శిఖరాలు నాకాశమంటి గీయు

ఆచట సెలయేళ్ల గిరిచఱియలను గడుగ
అచ్చటఁ గిరాతసైన్యంబు లాశ్రయించు॥ 19

అట్టిగిరిని లొద్దుగువనులలరు చోట
నెమిళుల ధ్వనులు పొదరిండ్ల నిండుచోట
అనఘుఁడాతఁడు కాషాయమును ధరించి
ఉదయగిరిపైని రవివోలె ద్యుతులనింపు॥ 20

ఆటుల నాపాండవ పర్వతమున నేకాంత మందున్న యా సిద్ధార్థుని జూచి యా రాజభటుండు పోయి బింబిసారుని కీ వృత్తాంతమంతయుఁ జెప్పఁగావిని బహుమానముతో వినమ్రులైన యనుచరులు వెంటరాఁగా పాండవతుల్యా వీరుఁడును శైలమువలె నున్నతమైన విగ్రహము గలవాఁడును కిరీటధారియు, సింహగమనుఁడునైన యాబింబిసారుఁడు జూలుకదలు సింహము వోలె నా పర్వతమధిరోహించెను॥

పర్వత శృంగంబు వలెను నిశ్చేష్టుఁడై
కదలక మెదలక గ్రాలువాని
ఇంద్రియ సంచారమెల్లను నడఁగించి
శాంతిమెల్లెడ వెదఁజల్లువాని
క్షమను పర్యంతకాననము నందుఁగూర్చుండి
ధ్యానంబుతో మౌనమూనువాని
మబ్బుదొంతరనుండి మరలివచ్చు సుధాంశు
వలెమేని వెన్నెలల్ చిలుకువాని॥
రూపలక్ష్మిచే శాంతిచే రూపుగొన్న
ధర్మమువలెను గూర్చున్న దాంతు నతని
నమ్రుఁడై బింబిసారుండు దరికినేగి
యింద్రుఁడు స్వయంభువునుబోలె నెంచినిలిచె॥ 21

పిదప న్యాయవేత్తలలోనఁ విదితునతని
న్యాయముగఁజేరి కుశలంబు నడిగె రాజు
అపుడు సిద్ధార్థుఁడును రాజు న్యాయరీతి
కుశలమును మనశ్శాంతిఁగూర్చి యడిగె॥ 22

పిదప నేను-గు చెవులవలె నీలమయిన శుచియైన శిలాతలమున గూర్చుండి సిద్ధార్థు ననుమతిపొంది యతనిభావము నెఱుంగఁగోరి రాజిట్లు పలికెను.

మీకులంబన్నచోఁ గడుఁబ్రీతి నాకు
ఇది కులక్రమంబునుబట్టి యేగుదెంచె
ఇది పరీక్షించితిని, మిత్ర: యిందువల్ల
నొకటి చెప్పఁగోరెద, నాప్రియోక్తివినుము॥ 23

"కులమో నీయది సూర్యునుండివెడలెన్ గొంగ్రొత్త దీప్రాయమా
వెలుఁగుల్ జిమ్మను నీశరీరమిదియో, విశ్వాధికారంబును
జ్వాలనమ్రాట్పదవిన్ త్యజించి యిటులన్ భైక్ష్య ప్రవృత్త్యర్థమె
ట్టుల నీ యక్రమబుద్ధి నీకొదవె నెట్టుల్ వేసితీవేషమున్॥ 24

తనువు హరిచందనమునకుఁ దగునుగాని
రక్తకాషాయమునకు నర్హంబుగాదు
హస్తమో పరిపాలనార్హంబుగాని
ఇతరులిడు నన్నముదినుట కేమి తగదు॥ 25

కనుకఁ బైతృకరాజ్యమున్ జనకుప్రేమ
విక్రమంబునఁ గైకొను నక్రమమని
తలఁతు వేనర్ధరాజ్యము త్వరగనాది
యనుభవింపుము దీనికై వనట వలదు॥ 26

ఇట్లైనన్ స్వజనము చింతింపకుండ్రు
సరిగఁ గాలక్రమమునన్ శాంతిశ్రీయు
అందుచే నాదు ప్రణయము నాచరింపు
సుజన సంగతిచేఁగల్గు సుజనవృద్ధి. 27

మఱి కులాభిమానముచేత మాయెడలను
నీకు మిగులవిశ్వాసమేలేక యున్న

నాదు సాహాయ్యమొంది బాణములతోడ
సైన్యములఁ జొరఁబడిగెల్వు శత్రువులను ॥ 28

అందుచే నేదొయొక మార్గమనుసరింపు
ఆదన ధర్మార్థ కామములనుభవింపు
అ సధర్మార్థకాకు వ్యాత్యాయముచేయ
పరము నిహముచెడి యుభయభ్రష్టుఁడవుదు ॥ 29

ఎవ్వఁడు ధర్మమర్థముఁ ద్యజించియుఁ గామమెపొందులేనిచో
నెవ్వఁడు ధర్మకామములనే విడియర్థమె పొందులేక యుం
డెవ్వఁడు కామమర్థము ద్యజించియు ధర్మమె గొల్చువాఁడు తా
నెవ్విధిఁ బూర్ణలక్ష్యము గడింపఁడు భ్రష్టుఁడెయౌను నిర్ధరన్ ॥ 30

కనుక ధర్మార్థ కామసేవనము చేత
ఈ సురూపము సఫలమొందింపవోయి
పూర్ణముగ ధర్మకామార్థములను గొలువ
నపుడె పూర్ణమగును పురుషార్థమెల్ల ॥ 31

కనుక ధనువు నాకర్షింపఁగలిగి బలియు
నీభుజంబుల వ్యర్థమొందించకోయి
వినితోడుత మాంధాతఁబోని నీవు
ముజ్జగములెగెల్తు విదెంత భూమియనఁగ ॥ 32

స్నేహమున నీకు నేనిట్లు చెప్పుచుంటి
బలిమి నైశ్వర్య ముదమునఁ దెలుపలేదు
ఇట్టి నీభిక్ష వేషంబు నిట్లుచూచి
కనులనీరూన జాలితోఁగని వచింతు ॥ 33

నీదువంశంబునకుఁ నీవు క్రమత
నొందనుక నీకువార్ధక్యమింక రాదొ
అంతవఱకు కామంబుల ననుభవింపు
పిదప భిక్షధర్మమ్ము పూనుదువుగాక ॥ 34

వృద్ధుఁడయ్యు ధర్మము నాచరింపఁ గలఁడు
వృద్ధుఁడై కామములనుభవింపలేఁడు
పడుచువాఁడొ కామముల, నడిమివాఁడు
ధనము, వృద్ధుధర్మముఁ బొందగునటంద్రు॥ 35

కుమార! జీవలోకమున యౌవనము ధర్మార్థములకు శత్రువు ఏలన ఆయౌవనమును నియమములు మించినను అది పట్టరానిది ఆకాశమార్గము తనవైపే లాగుకొనిపోవును జీర్ణమైన వయస్సు విమర్శనముగలది అది ధీరమై స్థిరమై యుండును అల్పప్రయత్నముచే దాని శాంతిలోనికిఁ దీసికొని రావచ్చును. ఏలయన విధిలేకను సిగ్గుచేతను అది శాంతమై యుండును కనుక చంచలము విషయభోగ ప్రధానము ప్రమాదపడునదియు, క్షాంతి తీక్ష్ణదృష్టిలేనిదియునగు యౌవనము నతీతించి యడవినివలెదాటి స్థిమితుఁ గుదురు కనుక అధీరయిన యీవయస్సును పోనిమ్ము కాముని కీవయస్సు లక్ష్యము ఇంద్రియములనుండి రక్షింప శక్యముగానిది మఱీనీకు ధర్మమందె కనుక చికీర్షయున్నచో యజ్ఞముల చేయుము ఇది కులధర్మము యజ్ఞములద్వారా ఇంద్రుఁడును గుఱ్ఱమెక్కి స్వర్గము పొందెను. ఏ గతిని మహర్షులు పొందుదురో దానిని రాజవర్గులు బంగారు కేయూరము చేతుల బంధిచి మతి ప్రదీప్తోజ్జ్వలమైన కిరీటములు ధరించి శ్రమములేకుండ పొందుచుండురు.

అని మగధపతి సురపతి యట్లుపలుక
రాజసూనుండు వినియునల్పమును
కదలక మెదలకయు ధృతిఁ బొదలుచుండె
రంగు రంగుసానువుల కైలాసమట్లు 36

ఇది

పదునాఱవ యాశ్వాసము

బుద్ధ భగవానుని చరిత్ర

పదునేడవ యాశ్వాసము

బింబిసారునితో సిద్ధార్థుఁడు తన నిశ్చయము తెలుపుట

ఇట్లు మగధాధిపతియు స్నేహితుని పగిది
తనకుఁ బ్రతికూలమైన యర్థము వచింప
నిర్వికారుఁడై స్వస్థుఁడై నిజకులంపు
శుద్ధిగలుగు శౌద్ధోదని చూచియనియె॥ ౧

బహు విశాలమౌ హర్యాంక వంశమందు
వెడలు మీరిట్లు పలుకుట వింతకాదు
మిత్రులందు ప్రేమముకల్గు మీరలిట్లు
శుద్ధమౌ వృత్తితో నుంట చోద్యమేమి॥ ౨

చల మనస్కులయందు శ్రీ వలెను నెపుడు
స్వాకులమైత్రియుండ దసాధులందు
పూర్వకృత మైత్రినే స్నేహములను మిగుల
సుజనులే వృద్ధిపొందించుచుందు రెపుడు॥ ౩

సుహృదుడవయౌట మఱియుఁ బూజ్యుఁడవయౌట
నాయెడల నీకు నేయభిప్రాయ మొదవె
అందు నే నిన్ను బ్రతిమాలికొందు నింక
ఉత్తరంబేమి నీకు నొసఁగఁజాల॥ ౪

నేను జరమృత్యు భయముల కెంతొ వెఱచి
వానినుండి మోక్షముపొంద వ్రతము గొంటి

మొదఁనే కామముల వీడి విదప నేను
కనుల నీరూన నేడ్చు నాజనుల విడితి॥ 5

విషయములనుండి నే నెంత భీతిగాంతు
నంతగా భీతిచెంద సర్పాళినుండి
ఆకసమున పడు పిడుగుల నరసికాని
గాలితోడైన యగ్నిచేఁగాని వెఱవ॥ 6

కామము లనిత్యములు మ్రింగుఁగౌశలములు
శూన్యములు లోకమున మాయచూపుగలవి
పైనినుండియు వ్యామోహపఱచు చుండు
నింక మదినుండి వ్యామోహ మెట్టులిడవు॥ 7

కామములచేత ధిక్కృతులౌ మనుష్యు
లందె సుఖియింపరిటు సౌఖ్యమెట్లుగాంత్రు
తృష్ణగలవాఁడు కామానఁ దృప్తిగొనఁడు
అగ్నిఁగట్టె వేయకొలంది నటులెమండు॥ 8

కామసమమౌ ననర్థంబుఁ గాంచలేము
అందు జనము చిక్కుకొను మోహంబుచేత
తత్త్వమిట్లు తెలిసి యనర్థముల వెఱచి
ప్రాజ్ఞుఁ డెవ్వఁడనర్థాల వాంఛచేయు॥ 9

వార్థుల వఱకు గల భూమి పడసికూడ
వార్థిపారమును జయింప వాంఛగొంద్రు
ఎల్లలోకాలు కోర్కెచేఁ దృప్తిగనరు
నీరు నదులదెంతపడినన్ నిండదబ్ధి॥ 10

అమరులు సువర్ణమును గుర్సినప్పటికిని
నాల్గు ద్వీపంబుల జయించినప్పటికిని
నింద్రు నర్ధాసనమున నెక్కికూడ
భోగముల దృప్తి మాంధాత పొందలేదు॥ 11

వృత్రు భయమున నింద్రుండు వెఱచి పాఱ
దివిని దేవుల రాజ్యానుభవము పొంది
ఋషులచేత దర్పమున మోయించి కూడ
కామములఁ దృప్తి నహుషుఁడు గనకె పడియె॥ 12

ఐడ నరపతి త్రిదివంబునందె యచట
ఊర్వశిని వశమున నెప్పుడుంచి కొనియు
ఋషులనుండి బంగారమాశించి యాశ
తృప్తిగనక భోగాల, నశించిపోయె॥ 13

బలిచేతినుండి యింద్రుని
నల యింద్రుని చేతినుండి యానహుషుని. ని
ట్టులె నహుషునుండి యింద్రు ని
దులు మాఱెను చంచలవు సిరుల నమ్మెటుల్॥ 14

మరియు నారబట్టలు ధరించి పండ్లుదుంపలుతినిన మునులుకూడ కామములఁ బడిపోవుచున్నారు వానికై ఎవ్వఁడిష్టపడును, ఎముకలు కొఱుకుచు, వానిని వదలలేని కుక్కలవలె ఈ యస్థిపంజరములనెవరు ఆశింతురు, జరామృత్యు రోగములవలని భయములను దాఁటగోరు నా విషయమై వీఁడుభిక్షకై కొఱుచున్నాఁడే, అని యనుకొనరాదు, నేను సంసార బాణముల దెబ్బతిని శాంతిని పొందఁ గోరుచున్నాను కనుక త్రైలోక్య రాజ్యమును గూడఁ బొందఁగోరను. ఇంతకన్న నీకు నేనపరూపముగఁ జెప్పఁజాలఁదునే. నీదు కొత్తది వయస్సు జరవచ్చువరకు వేచియుండు మంటివి, జరలో అధైర్యము యౌవనములో ధైర్యముండునను మాట నిశ్చయముగఁ జెప్పజాలము, యువకుఁడుగాని వృద్ధుఁడుగాని శిశువైనను సరే వాఁడుధర్మముగా నుండుటకు శీఘ్రముగ యత్నింపవలెను యజ్ఞములు చేయవచ్చునంటివి అవి హింసతోఁ గూడినవి కాన అవిచేయుటఅయుక్తము, ఇతరులను బాధింపగావచ్చు సుఖము సుఖముగాదు మోక్షమునుగుఱించి చెప్పెడి అరాడమునిని జూడఁగోరి యిటకు వచ్చితిని ఇప్పుడే నేనతనిదగ్గరకుఁ బోవుచుంటిని రాజా! నీకు శుభమగుఁగాక. నేను చెప్పిన తత్త్వములో

నేదయైన నిష్ఠురత్వమున్నచో మన్నింపఁదగుదువు, అని యిట్లు సిద్ధార్థుఁడు వచింప నంత నా బింబిసారుఁడిట్లనియె

సరియె కానిమ్ము నీ యభీష్టముగఁ బోయి
నీవు కృతకృత్యుండవగుచు నెప్పుడౌదు
వపుడనుగ్రహింపుము చెప్పి. యనుచు నృపుఁడు
నరుగ, నతఁడేగె వైశ్వాంతరాశ్రమంబు॥ 15

అటగాలామన గోత్రజుండగు నరాడాఖ్యాత మౌనీశుఁడం
తట దూరంబుననుండియే యనఘు సిద్ధార్థున్ వడిన్ గాంచి మి
క్కుటమౌ ప్రేమను స్వాగతంబిడి యిటన్ గూర్చుండు మీయంచఁ జెం
గఁ గూర్చుండఁగ బెట్టుకొంచడిగి యోగక్షేమ మాతఁడనెన్. 16

ఎఱుఁగుదును నేను సౌమ్యా! నీవింటినుండి
యిందువచ్చితి వెంకయు ధృతి దలిర్ప
స్నేహమయమైన పాశమున్ దెంచివైచి
కొమ్మదేమంగు పాదాలగొలుసుఁబోలె॥ 17

వయసుచెల్లిన పిదపఁ గొడుకులకు సంపదలప్పగించి వేసికొని తీసివేసిన పూలదండనువలె విసర్జించి వచ్చుటలో వింతలేదు, నీవీవయసునవచ్చితివి. శిష్యుని పరీక్షించి శాస్త్రములను గురువులు చెప్పుదురు నిన్నట్లు పరీక్షింపఁబనిలేదు, అని యరాడముని యనఁగ ఆసిద్ధార్థుఁడు సంతసించి యిట్లనియెను "మీరు విరక్తులయ్యు నామీఁద మిగుల అనురక్తిఁజూపితిరి, ఒకవేళ నాయన్వేషణలో నేను కృతార్థుఁడ కాకపోయినను విచారింపను మీరిట్లు వాత్సల్యము చూపుటయె కృతార్థతగా భావింతును చీకటిలోనున్నవాఁడు వెలుగునువలె, మార్గభ్రష్టుడు పథదర్శకునివలె సముద్రమునఁ బడినవాఁడు నావనువలె జరామరణరోగముల భయపడిన నేను నిన్నువానినుండి విముక్తి గలిగించువానినిగ దలచుచున్నాను, కనుక ఆమార్గమునుపదేశింప మీరర్హులు" అని సిద్ధార్థుఁడడుగ యామౌని వినుము సంసారము నివర్తించు నుపాయము చెప్పెదనని యిట్లు చెప్పె.

ఆరాడముని బోధ

ప్రకృతి వికృతియు జన్మ జరయును మృతియు
సత్త్వమని చెప్పఁబడు సారసత్త్వ! వినుము
దానిఁ బ్రకృతి యనఁగఁ బంచభూతాలు బుద్ధి
ఆ యహంకార మవ్యక్తమని యెఱుఁగు॥ 18

విషయములు నింద్రియంబులు వినుము ఘ్రాణ
పాణిపాద పాయూపస్థ వాఙ్మనస్సు
లివి వికారము లిది క్షేత్ర, మిట్టి క్షేత్ర
మరయ క్షేత్రజ్ఞుఁడని యందు రాత్మవిదులు॥ 19

భువి నశిష్యుఁ గాపిలుని ప్రతిబుద్ధుఁ డండ్రు
పుత్రయుతు బ్రహ్మ నప్రతిబుద్ధుఁ డండ్రు
పుట్టి చివికి ప్రసక్తియు మృతిపొందు దాని
వ్యక్తమందు రన్యమును నవ్యక్తమండ్రు॥ 20

విపత్యయము అహంకారము సందేహము అభిసంప్లవము అవిశేషము అనుపాయము సంగము అభ్యవపాతము అను వీనివల్లఁగూడ జన్మాది రూపమైన సత్త్వమును దాటలేదు.

చేయవలసిన దన్యథా చేయుచుంట
తలపవలసిన దన్యథా తలఁచుచుండ
ఇట్టులు విరుద్ధముగను గావించుకొనఁగ
యది యవిప్రత్యయమటంచు నండ్రు బుధులు॥ 21

నేను చెప్పుచుంటిని నేనె యెఱుఁగువాఁడ
నేను వెళ్లుదు నేనుందు నిట్టులనుట
యది యహంకారమందు రహంకృతి యిది
కలదు సంసారమున నిట్టహంకారమాన్య॥ 22

ఎవ్వఁడు పరస్పరము మేళవింపనట్టి
వస్తువుల మట్టిముద్దను బలెను గాంచ
దీని సందేహమంద్రు సందేహశూన్య!
సమతనెల్లఁగాంచ నవిశేషంబటంద్రు॥ 23

కని నమస్కారమును వషట్కారములను
ప్రోక్షణమును నభ్యుక్షణ ముఖ్యమైన
వాని ననుపాయములటంచు ప్రాజ్ఞులెల్ల
పలుకుచుందురు సుమ్ము యుపాయవేత్త॥ 24

విషయములయందు సక్తులై వెలయువారు
వాఙ్మనోబుద్ధి కర్మలఁ బట్టువడుచు
నుండుటను నభిష్వంగమై యొప్పుననుచు
పలుకుచుంద్రు గద యనభిష్వంగః యెపుడు॥ 25

నాదియిది నేను వీని బాంధవుఁడ నంచు
దుఃఖమున నభిమానించి తూగుచుండ
దీని నభ్యవపాతంబుగానె యంద్రు
దీనిచేత సంసారంబులోనె యుంద్రు॥ 26

మఱియు తమస్సు మోహము మహామోహము తామిస్రము మహాతామిస్రము అని యైదు పర్వములుగల యవిద్య గలదని విద్వాంసులందురు అందు సోమరితనమె తమస్సు. జన్మమరణములు మోహము, మోహశూన్యా! కామమె మహామోహమని తెలియుము, మహాభూతములు గూడ ఇందు మహా మోహమును బొందును గాన దీనిని మహా మోహమందురు క్రోధశూన్యా! క్రోధమె తామిస్రము విషాదశూన్యా! విషాదమునె మహాతామిస్రమందురు ఈ యైదు కణుపులుగల మాయావిద్యచేత మూర్ఖులు దుఃఖభూయిష్ఠమైన సంసారమున జన్మలందుఁ దగుల్కొందురు.

నేను శ్రోతను ద్రష్టనున్ జింతకుండ
నేను కార్యసాధకుఁడని యిట్లు జనము

ఎంచి సంసారమున భ్రమియించు నిట్టి
హేతువులచే సంసారమిట్లు సాగు॥ 27

హేతువులు లేనిచో ఫలమింక లేదు
అందు బుద్ధిమంతుఁడు మోక్షమందఁగోరి
జ్ఞా మజ్ఞాన మవ్యక్తమేని వ్యక్త
మేని ఈ నాల్గు సరిగ గ్రహింపవలయు॥ 28

ఇందుకై బ్రాహ్మణులు బ్రహ్మమెంచుచుండి
బ్రహ్మచర్యచే శిక్షింత్రు బ్రాహ్మణులను
అని వచించునరాడు వాక్యముల దలఁచి
నైష్ఠికపదవ్యపాయంబు నిష్ఠ నడిగె॥ 29

ఎట్లు బ్రహ్మచర్యము నాచరింపవలెనొ
ఎంతగా నెట నేనాచరింపవలెనొ
ఇట్టి ధర్మంబునకు ముగింపెంతవఱకొ
నాకు నీవు చక్కఁ దెల్పంది గురువర్య॥ 30

అని యిట్లు సిద్ధార్థుండడుగుటయునంత ఆరాడుఁడు యథాశాస్త్రముగ స్ఫుటముగ ఇదివరలో చెప్పినదానినె యింకొకవిధముగ నెట్లు చెప్పెను

ముందుగ నిల్లువీడి యిటు పూర్తిగ భిక్షువేసమూని యా
నంచముతో సదాచరణ నైష్ఠిక వర్తనమొందియొంటియై
యెందును ద్వంద్వభావనఁ దరించి విరక్తిని నింద్రియంబులన్
బొందుగ నిల్పినన్ శమము పూర్వపు ధ్యానముగల్గు నెంతయున్॥ 31

ఆవల ధ్యానసుఖము నొందియది యునివియు
నెంచుచు నపూర్వ సుఖమొందు నిదు జనుఁడు
ద్వేషకామాలు దాటి శాంతిని దనర్చి
కడు ముదముపొంది బ్రహ్మలోకమును గాంచు॥ 32

మనసు కలఁచు వితర్కాలఁగని బుధుండు
ఆవితర్కాలు లేనట్టి ధ్యానమొందు
ఇట్టి యానందమున్ వేఱులేవియుఁ గనక
భాస్వరస్థానమొందు నా భాస్వరులను॥ 33

ప్రీతి సుఖమునుండి మనస్సును వేఱుచేసుకొని, సుఖమయమైన ప్రీతిరహిత తృతీయధ్యానమును పొందును ఆ సుఖములో మగ్నుఁడై విశేషములకై యత్నింపక శుభమె సర్వస్వముగాగల దేవతలలో సుఖము పొందును పిదప సుఖ దుఃఖములులేని ధ్యానమును పొందును సుఖదుఃఖములను విడచుటవలనను చేతస్సు ఏపనిలోను ఉండకపోవుటవలనను ఇదేమోక్షమని కొందఱభిమానింతురు బ్రహ్మజ్ఞానమును పరీక్షించువారు ఈ ధ్యానమునకు ఫలము బృహత్ఫలులగు దేవులతో నివసించుటయె యని యందురు పిదప సమాధినుండి దేవుల దోషములనెఱిఁగి శరీర నివృత్తికై జ్ఞానమునుపొందును, పిదప ఆధ్యానమును విడచి విశేషమందు నిశ్చయము కలిగి కామములనుండి వలె రూపమునుండి విరక్తుఁడగును శరీరమందున్న శూన్యస్థానముల కల్పించి పిదప బాహ్యపదార్థములను గూడ శూన్యముగాఁ దలఁచును ఇక బుద్ధిమంతుడు పిదప ఆకాశమందున్న తన్ను సంక్షేపించుకొని దానిని అనంతముగాఁ దలఁచుకొని విశేషమును పొందును, ఆధ్యాత్మకుశలుఁడింకొకఁడు ఆత్మచే ఆత్మను నివర్తింపఁజేసి యిక ఏమియు లేదని ఏమియులేని దానినిగాఁ జూచును పిదప గజిక (ముంజగడ్డి) నుంచి ఇషీకవలె పంజరమునుండి పక్షివలె దేహమునుండి క్షేత్రజ్ఞుఁడు విడివడి ముక్తుఁడనఁబడును. ఇదే పరమము నిర్లింగము ధ్రువమైన యక్షరపదము తత్త్వజ్ఞులు దీనిఁ మోక్షమందురు. ఈ విధముగా ఉపాయము మోక్షము గూర్చిచెప్పితిని, ఇది తెలిసినచో ఇందు నీ అభిరుచినిబట్టి ప్రవర్తింపుము జైగీషవ్యుఁడు జనకుఁడు వృద్ధపరాశరుఁడు ఈ మార్గము ననుసరించియె మోక్షముపొందిరి" అని ఆరాడమునీంద్రుఁడు చెప్పవిని యతఁడిట్లనియె.

భావి శుభమగు జ్ఞానతత్త్వంబు వింటి
ఇదియ నైష్ఠికమగు క్షేత్రవిదుని విడమి;

సిద్ధార్థుని ఆత్మ విచారణ

ప్రకృతి వికృతుల ముక్తుడై వరలెనైన
బీజ జన్మలు క్షేత్రజ్ఞు విడకె యుండె॥ 34

ఆత్మ శుద్ధమె బుద్ధియు నిర్ముక్త మనఁగఁ బడును
మూల కారణముంట నముక్తమె యగు
జలము మట్టి లేకుండ బీజంబు మొలవ
దవ్వియున్న మొలచునట్టె యాత్మకూడ॥ 35

తృష్ణయజ్ఞాన కర్మల్ త్యజించి యుండె
ముక్తియని కల్పితంబయ్యె మొదల నాత్మ
పూర్తిగా వాని నుండియు ముక్తిగనుట
శక్యమగు నంచు తలపఁగఁ జాలనేను॥ 36

మూటి విని విడ విశేషమును లభించు
ఆత్మయెట సూక్ష్మమై యుండు నటనె యప్పొ
దొసఁగునలుసొట. చిత్తంబు దొరలుచుంట
ఆయు సతియోట ముక్తిగా నంద్రుదాని॥ 37

ఆ యహంకారము విడుటె యంద్రు ముక్తి
ఆత్మయుండ నహంకృతి త్యాగమేది
అయితె సంఖ్యాది విడనిది యగుణి కాదు
అగుణి కానప్పు దీనికెట్లగును ముక్తి 38

గుణియు గుణములు వేర్వేర దనరలేవు
రూపమును వేడిలేక యెట్లుండు నగ్ని
దేహమునకును పూర్వంబు దేహిలేఁడు
గుణములకు మున్ను నట్టులే గుణియులేడు॥ 39

కనుక మొదటనె ముక్తమై దనరికూడ
దేహియగు నాత్మ మరల బంధింపఁ బడును
మేనిలేని క్షేత్రజ్ఞుఁ డజ్ఞానిగానొ
జ్ఞానిగానొ యుండు నప్పుడెట్లు కలదు ముక్తి॥ 40

మేనులేని క్షేత్రజ్ఞుఁ డజ్ఞాని గానొ
జ్ఞానిగానొ యౌనవు డెట్లుకలదు ముక్తి
మిర లన్నట్టు లజ్ఞుఁడై మీర నాత్మ
కార్యమెది; యజ్ఞత యవుడొ కజ్ఞగోడ॥ 41

ఏలయన నొకన్ని టొకడె త్యజించు టనఁగ
గుణిని స్మరియించు చుండుట యనఁగఁబడును
కనుక సర్వవిధంపుఁ ద్యాగంబువల్ల
అఖిల విధకృతార్థత యగునని తలంతు॥ 42

ఇట్టుల నరాడమౌని వచించినట్టి
ధర్మమును తెలిసికొని మోదంబు గనక
ఇది-యసంపూర్ణమని లోన నెంచి యప్పు
డచటినుండి వెడలిపోయె నధిప సుతుఁడు॥ 43

ఇంకను గల విశేషంబు లెఱుఁగఁ గోరి
ఉద్రకుని యాశ్రమము చను నొగిని వెళ్ళ
అతఁడు నాత్మ సిద్ధాంతమునందు మిగుల
నమ్మకముగలవాఁడౌట నరిఁగనఁడు॥ 45

చైతన్యా చైతన్యములందుఁగల దోషముల నెఱిఁగి ఆకించన్యము (ఏమియు లేదని భావము)ను దాటిన చైతన్యా చైతన్యాతీత మార్గమును ఉద్రకుఁడు గ్రహించెను. చైతన్యా చైతన్యములుకూడా ఆధారము కనుక దానినిదాటి చైతన్యా చైతన్యములు యవస్థయున్నది యుండదు అందుచే ఆతఁడా అవస్థను పొందఁ గోరుచున్నాఁడు. ఏలయన బుద్ధిసూక్ష్మమై కర్మరహితమై అచటనే యుండును. మఱియెచ్చట నుండదు కనుక చైతన్యము లేదు అచైతన్యమును లేదు ఎందుకనగా దానిని పొంది మనుష్యులకు మరల సంసారములో పడుదురు కనుక పరమ పదమును పొందఁగోరి సిద్ధార్థుఁడు ఉద్రకుని మార్గము విడిచిపెట్టి యా యాశ్రమమును విడిచి నైరంజనా నదీతీరమందున్న గయ రాజర్షి యాశ్రమమును చేరెను అంతకు ముందె తమ పంచేంద్రియములు వశపఱచుకొనగోరి వచ్చిన తపస్వులను

వ్రతులునైన యయిదుగురు భిక్షుకులను అతఁడు చూచెను ముముక్షువులయిన ఆ భిక్షువులును ఆ సిద్ధార్థునిజూచి యింద్రియ విషయములు పుణ్యావంతుని వలె నాతని చుట్టును చేరిరి. వారు అట్లువచ్చి చంచలేంద్రియములు చిత్తమును బలె లోబడగు శిష్యులలోఁగూడ వచ్చి యతనిని పూజించిరి. అనంతరము

జన్మ మృత్యువులను వినాశనంబు చేయ
అనశనముద్వార తపముల యాచరణము
తగు నుపాయమంచు నతఁడు తలఁచి పిదప
దుష్కరతపంబులను జేయఁ దొడఁగె నంత॥ 45

రకరకములైన యుపవాస వ్రతము లెన్నొ
యాచరించుచు నారేండ్లు-నతఁడు కాంతి
పొందఁ గడపి చివ్కైను భోజనముల
స్వల్పమె తినె నపార సంసారముడుప॥ 46

సిద్ధార్థుని తీవ్రతపస్సు

తపసులఁ దనువెంతగ చిక్కెఁ దత్క్షణమున
తేజ మంతగ వర్ధిల్లెఁ దీవము గను
చిక్కనను తగ్గలేదేమి శ్రీయుఁ గీర్తి
శరదృతునఁ గుముదములట్లు చంద్రు ద్యుతిని॥ 47

పూర్తిగా మాంసమును మజ్జపోయి చిక్క
చర్మ మెముకలు మాత్రమె సరిగ మిగిలె
క్షీణుఁడయ్యు గాంభీర్యము క్షీణమొంద
దబ్ధివోలె గభీరుఁడై యలరియుండె॥ 48

ఒక పరి సిద్ధార్థుఁడు ఉపవాసములచే గృశించి స్మృతిపోయి పడియుండ నొక్క గొల్లవాఁడు ఆవుపాలు పిదికి నోటఁబోసెను ఇట్టులయ్యు నతండు

దుష్కర తపస్సులన్ మేను దుర్బలముగ
నయి యనవసరముగ స్రుక్కె. నంత నతఁడు
జన్మమునుండి భీతిల్లి సంసార ముడివి
బుద్ధ పదమొంద నిటులెంచె బుద్ధిలోన॥ 49

సరణి యిది విరక్తికిఁగాని జ్ఞానమునకుఁ
గాని, మోక్షంబునకుఁగాని కాదుదాని
మునుపు నేరేడు చెట్టుక్రిందను లభించు
విధియె యుక్తమటంచును మదికిఁ దోఁచె॥ 50

దుర్బల నరుఁడు దీనిఁ బొందుట యశక్య
మనుచు విశ్వాస మొదవ దేహంబు మరల
బలము వృద్ధియుఁగొన జేయఁ దలంచునంత
క్షుత్పిపాసలు నలసట క్షోభ పెట్టె॥ 51

మనసు నెటులీ ఫలము నొందునని తలంచి
సంతతేంద్రియ తృప్తిచే సౌఖ్యమొదవు
సౌఖ్య మొదవఁగ జిత్తంబు స్వాస్థ్యమొందు
మనసు స్వాస్థ్యముచేత సమాధి గలుగు॥ 52

తగు సమాధిచే పిమ్మట ధ్యానమొదవు
ధ్యానమున ధర్మముల్ ప్రవర్తనము పొందు
ధర్మములచేత దుర్లభమైన శాంత
మజర మమృతమౌ పదవియౌనని తలంచె॥ 53

కనుక సాధనయంతయు ఆహారమూలమని నిశ్చయించి యొక్క నాఁడు స్నానముచేసి నిరంజనా నదీతీరమునుండి పైకివచ్చి భక్తిచేతం బోలె వంగియున్న చెట్టుకొమ్మలను పట్టుకొని వెడలెను. ఒక నాఁడతఁడు అయిదు స్వప్నములం గాంచెను. ఇంకనేను త్వరలో నుత్తమజ్ఞానము పొందెదనని తలఁచియుండె ఆహారము గొనఁ దలచిన యితనిని జూచి ఆదివఱలో నితనివల్ల జ్ఞానమును పొంద దలచి శిష్యులుగఁ జేరిన మహా

కాశ్యపాది భిక్షువులు ఇతడు తపోభ్రష్టుఁడయ్యెనని తలంచి యతనిని ముక్తాత్ముఁడగు జ్ఞానిని పంచధాతువులు వలె విడిచిపోయిరి.

అంత నొకనాఁడు గోపాధిపాత్మజాత
* నందబల దేవతలచేత నడపఁబడుచు
అతిగ నానంద మొప్పాఁగి యలరుచుండి
యచట ధ్యానియౌ సిద్ధార్థు నరసివచ్చె॥ 54

తెల్ల శంఖాల చేతులు దీప్తులీన
నీల వసనాలు మేనున లీలఁ దాల్చి
నురుగు పుంజంపు మాలలు వఱలుచున్న
యమున పోలిక జాల్వారె నా లతాంగి॥ 55

నాతి శ్రద్ధతో పాటుగా ప్రీతిపెరుగ
కనుల నీలి కల్వలును వికాసమొంద
శిరసు వంచి భక్తి మెఱయగ ధరను వ్రాలి
పాయసంపు నైవేద్యమర్పణముచేసె॥ 56

ఆ పరమాన్నమున్ దిని యనంతర మానతి జన్మ సార్థకం
బై పొలుపాఱఁ జేసి తన యంతట నింద్రియ తృప్తి నొందియు
చ్ఛా పరిపూర్తి పొంద నట సాలవనంబును జొచ్చె నా వనం
బో పలు సొంపులన్ బ్రజవ మొల్కుచుండెను మర్మరధ్వనిన్॥ 57

సిద్ధార్థుఁడు జ్ఞానమొందుట

అందు చివుళ్ళు ఎడుపువలె లేయెండపొడలు ఆ వనముపైని చిందులాడును ఆట వ్రాలిన కోయిలలు దిక్కులు ప్రతిధ్వనులీన రాగాలు తీయు

* ఈమె పేరు సుజాత అని బౌద్ధ గ్రంథములలో నున్నది. ఈమె తనకు సంతానము కలిగినచో దేవతల నర్చింతు ననుకొనెను సంతానము కలిగెను యష్టి మధువనములలో గోవులమేపి ఆపాలు గోవులకుపోసి క్రమముగా నిట్టు అరు ఆవులపాలతో క్షీరాన్నము వండి దేవతలకు నైవేద్యముపెట్టెను

చుండెను. మంద పవనములూపఁ దీవెల యుయ్యాలలందు గండుతుమ్మెద లూగుచుండెను లేత మావిచివుళ్ళ నాస్వాదించి యలరు కోయిల లుప్పొంగు చుండెను. మందార పువ్వు మొగ్గలనుండి సోనలువాఱు మకరందముల సువాసనలు వెదజల్లుచుండెను మందపవనములువీచి మనస్సునకుల్లాసము గలిగించు చుండెను నిండుగా విచ్చిన పూగుత్తులచే నాకాశమార్గము పింగళవర్ణమై యుండెను పరిభ్రమించు భ్రమరముల ఝుంకార హుంకారములకు పాంథులు ఉలికి పడుదురు. పక్షుల పక్షములు ప్రక్షేపించు పుప్పొడులచే మార్గము దుమ్మయి యుండెను తియ్యమామిడి పూల మకరందముల బురదలతో దారి నిండియుండెను. పూర్తిగావిచ్చిన పూదీవియలతో మంద సమీరులు సయ్యాటలాడుచుండిరి వసంతకాలమను సామంత సామ్రాజ్య మందలి మణిమండలములట్లు అది యొప్పారును తాల హింతాలములతో నిండియు సాలవనమెంతయు కనుల కందమును మదికి విందుగూర్చుచుండెను అందుఁ గూర్చుండి సిద్ధార్థకుఁడు మధ్యాహ్నపుఁ దీవ్రమైప యెదతాపమును బోగొట్టుకొని మనస్సు నిర్మలముకాఁగా అపుడు సంజవేళ నిర్మల శుద్ధ బుద్ధ (బోధి) జ్ఞానమును పొంద సమర్థమైన బోధి (రావిచెట్టు) వృక్షము క్రిందకుఁ జని అక్కడ స్థిరము సుఖమునైన యాసనమునఁ గూర్చుండి ధ్యానియై నేడు ఎట్లయినను జ్ఞానమును పొందితీఱవలెననెడి నిశ్చయ దీక్షతో నుండెను అతని నిశ్చల మనస్సులో పూర్వాపర జీవి ము అద్దములో వలె ప్రతిబింబింపసాగెను. అంత అతని నిశ్చల నిర్మల చిత్తమున జ్ఞానము వికసించి ఫలోన్ముఖము కాఁదొడగెను ఇంతలో అతని మనస్సునఁ గామములను మథించు మన్మథుని విజృంభణములు విజృంభిచెను. లోకములో మన్మథుని విజృంభణములకు లొంగని వాఁడెవఁడు. కాని యీ సిద్ధార్థుని చిత్తము నవి స్వాయత్తము చేసుకొనఁజాలక పోయెను సిద్ధార్థుడు జ్ఞాన సిద్ధార్థుఁడై తన సిద్ధార్థత్వమును నిలబెట్టుకొనెను. ఎప్పుడైతే

మన్మథునిశక్తి సామర్థ్యములు సిద్ధార్థునియందు పటాపంచ లయ్యెనో అప్పుడే అతనిలో పూర్ణప్రజ్ఞ యుదయించెను.*

ఇది

పదునేడవ యాశ్వాసము

---

* ఇక్కడ బుద్ధఘోషుని ఆశ్చర్య చూడామణిలో అశ్వఘోషుని బుద్ధచరిత్రలోను కాముని చతురంగబలమును అతని వికారాదులు గల సైన్యమును వారి యుద్ధములు వివరముగా వర్ణింపఁబడినవి అపుడు నిశ్చలుఁడై శాంతుడై అందు సిద్ధార్థుఁడు ఆమారబలమును నిర్జించి మారునికి హితబోధ చేసి మారునిఁ పంపివేయునట్లును అపుడు విఫలుఁడై మారుఁడుపోగా పుష్పవర్షము కురిసినట్లును పిదప ముక్తి జ్ఞానము పొందినట్లు వర్ణింపఁబడినది. దీనితో బుద్ధఘోషుని ఆశ్చర్య చూడామణి ముగిసినది. ఇదే మారవిజయమని వారు వర్ణించిరి. బుద్ధచరిత్రలో 14 సర్గ 31 శ్లోకమునుండి సంస్కృత శ్లోకములు లభింపలేదు.

14 సర్గ 31శ్లోకమునుండి 28 సర్గములవఱకు సంస్కృత శ్లోకములకు చీనాభాష, టిబెట్టుభాషలలోని యనువాదములు మాత్రము దొరికినవి మూలశ్లోకములు దొరకలేదు ఆ యనువాదములనుబట్టి హిందీలో అనువాదము చేయబడినది, దానినిబట్టి అశ్వఘోషుఁడు 28 సర్గలవఱకు వ్రాసినట్లు తెలియుచున్నది.

బుద్ధ భగవానుని చరిత్ర

ప దు నె ని మి ద వ యా శ్వా స ము

పూర్వజన్మ పరంపరా స్మరణ

మొదటి జామున ధ్యానవిధుల నెల్ల
నమలమైశ్వర్యమొంది సిద్ధార్థుఁడపుడు
"నే నితండ నేతెంచితి నిచటనుండి"
యనుచుఁ బూర్వజన్మ పరంపరను స్మరించె॥ 1

"గతపు జన్మలన్ మృతి జన్మ గనుచుఁ గుందు
జీవులెడ్డ జాలిగని దయా విత్తుఁడగుచు
అకట! విధిలేకయే జీవులొకెడనుండి
యింకొకెడకుఁ జక్రమటు భ్రమించుచుండ్రు"॥ 2

అని తలంపు రెండవజాము నందతనికి
అఖిల సంసార మిథ్యాది యరఁటిదూట
యటుల నిస్సార మను నిశ్చయంబు గలుగ
సరిగ నవలి జామున దివ్య చక్షువొదవెఁ॥ 3

అంత దివ్యదృష్టిని నద్దమందు బోలె
మంచి చెడు కర్మఁ జేసి జీవించువారి
పుణ్యగతి పాపగతి స్పష్టముగను జూచె
యాతనల పాపి శుచి స్వర్గమందుటరసె॥ 4

"వీరు సుఖముకోరి పాపకర్మలు చేసిరిగదా వీరికాపాపము నుంత యేపుడు సుఖమిచ్చునే, నప్పుడు కలుషాత్ములైన వీరు చేసిన కలుషము కాలము వచ్చుగా దానిని వడ్డీ మొత్తుకొనుచు ననుభవింతు రున్నారు. అపవిత్రమైన గర్భనరకమునఁబడి దుఃఖవేదన ననుభవించుచున్నారు. జన్మకాలమున దారుణ వేదనలుపొంది యాదుఃఖముల భరింపలేక యేడ్చుచుందురు. జన్మించినపిదప స్వజనులు ప్రేమించి పాలన పోషణచేయుచుందురు ఇట్టిఅవస్థలో తృష్ణచే నాక్రమింపఁబడి మూర్ఖులు ఇదిచేయవలెను అదిచేయవలెనని అత్యధిక చింతపొంది నిరంతర చింతాప్రవాహములోఁ గొట్టుకొనిపోవుదురు.

ఇంక పుణ్యాచయము చేసినవారు స్వర్గమున జన్మించి కామజ్వాలల మంటలోఁ బడినట్లు మండిపోవుదురు, మఱియు విషయములందు తృప్తిపొందక అక్కడనుండియె పడిపోదురు వారికన్నులుపైకిపోఁగా నిస్తేజులైపోదురు అప్సరల ప్రేమవలలోఁజిక్కి క్రమముగాఁ గిందకుఁబడి హా చైత్రరథవనమా! ఓదివ్యసరోవరమా! ఓ మందాకినీ! ఓ ప్రేయసీ! అని విలపించుచు భూమిపైఁబడెదరు, దీనినిబట్టి ఆ స్వర్గ సుఖములు క్షణికములని తెలియుచున్నది ఇది ఇట్టిదే దీని స్వభావము ఇట్టిదే అని తెలియు లోకులు దీనిని ఇట్లు సరిగాచూడరు, ఇట్లు సంసారచక్రములో పడినవారికి శాంతిలేదు" ఈ విధముగా సిద్ధార్థుఁడు జీవలోకములైదింటినిజూచి ఇందు సారమేమియు లేదనితెలిసికొనెను ఇట్లు ఆలోచించుచుండ మూడవజాము సమీపింపగా ఉత్తమధ్యానియయిన సిద్ధార్థుఁడు జగత్తుయొక్క నిజమైన స్వభావమునుగూర్చి ధ్యానించెను.

రక్తమాంసాలు పూసిన యస్థిపట్టన మియ్యది
వైరమాన జరామృత్యు, లిందుఁగాపురముండును
(నాధమ్మ-జరా. 150) 6

అని తలఁచుచు మరియు

ఈ దేహ గృహనిర్మాతన్! చాలజన్మలనుండియున్
గాంచక పర్వులెత్తితిన్! జన్మమెత్తుటె దుఃఖము॥ 7

నేఁడె యోగృహనిర్మాత! చూడఁబడితి
వీగృహంబును మరల నిర్మింపలేవు 8

చేతిపనిముట్లుచెడె గృహాశిఖం మొఱిగె
మనసు సంస్కారముల్ పోయెనణఁగెతృష్ణ॥

(నాధమ్మ-జరా. 155)

అని తలచుచు తనదివ్యదృష్టితో ప్రవృత్తి కర్మవల్లను గలుగుచు గాని స్రష్టవల్లఁగాని ప్రకృతివల్లఁగాని ఆత్మవల్లఁగాని అకారణముగాఁ గలుగదు శిరస్సు ఉన్నచో తలనొప్పివచ్చును శిరస్సులేనిచో ఇంక దేనికి నొప్పికలుగును జీవనములోని వివిధములైన కామములు ఆత్మ వాదము అసమ్యక్దృష్టి వీనివల్ల కర్మ (ఉపాదానము) కలుగును కట్టె లున్నచో నిప్పుపుట్టును, ఉపాదానమునకు తృష్ణకారణము వేదనల ప్రవాహమునకు స్పర్శ (విషయసంబంధము) కారణము, రెండు కఱల వల్ల నిప్పుపుట్టునట్లె వస్తువులతో ఇంద్రియమనస్సంయోగమువల్ల వేదన కలుగును, గుడ్డివాడు వస్తువులను జూడలేఁడు వానిమనస్సునకు కంటితో సంబంధముపోయినది దృష్టి ఉన్నచో వస్తువ బంధముండును కాన ఆఱు ఆయతనములున్నమీదట స్పర్శకలుగును దీనికి నామరూపములు వీనికి సంజ్ఞ చేతన కారణములు. విజ్ఞాన బీజమున్నచో మొక్క మొల చును. నామరూపముల విజ్ఞానములేనిచో మొక్క మొలవదు. నామరూప లనుబట్టి విజ్ఞానము బయలుదేఱుచున్నది నీళ్లుఉన్నచో పడవనడచును.

విజ్ఞానమువల్ల నామరూపములు. వీనివల్ల ఆయతనములు, వీనివల్ల స్పర్శ, స్పర్శవల్ల వేదన వేదనవల్ల తృష్ణ, తృష్ణవల్ల ఉపాదానములు, ఉపాదానమువల్ల భవము భవమువల్లజన్మ, జన్మవల్ల జరా మరణ వ్యాధులు కలుగును ప్రత్యయమువల్ల సంసారము కలుగుచున్నది అందువల్ల ఆతడిట్లు నిశ్చయించెను జన్మవినాశముచే జరామరణములు, నిరోధింపఁబడును, భవవినాశమువల్ల జన్మయు, ఉపాదాన వినాశమువల్ల భవము తృష్ణ నిరోధమువల్ల ఉపాదానములు నిరుద్ధమగును. వేదనలేనిచో తృష్ణయే కలుగదు ఆఱు ఆయతములులేనిచో స్పర్శకలుగదు. ఆట్లే

నామరూపములను సమ్యగ్రీతిగా నిరోధించినచో ఆరు ఆయతనములు నిరోధింపబడును విజ్ఞాననిరోధమువల్ల నామరూపాలు నిరుద్ధమగును సంస్కార నిరోధమువల్ల విజ్ఞానము నిరోధింపబడును. అవిద్యను పూర్తిగా నిరోధించినచో సంస్కారములు నిరోధింపఁబడును. కనుక జ్ఞేయమును సరిగా తెలుసుకొని ఇంక ఇతఁడు ప్రపంచము ముందు బుద్ధుఁడయ్యెను. అతడు భవముపైనుండి క్రిందివఱకు ఎక్కడను ఆత్మను జూడలేడు. పరమజ్ఞానములో అష్టాంగిక మార్గముద్వారా మొదటినుండి త్వరగానే ఇష్టస్థానమును కాంచి పొందెను "నేనీ పూర్ణమార్గమును పొందితిని దీనిమీదనె మంచి చెడు విషయములను దెలిసికొను పూర్వమహర్షి వరులు పరమార్థముపై వెళ్లిరి" అని తనమనస్సులో అనుకొనెను.

నాలుగవజాములో ఆక్షణమున ఉష వచ్చినది అప్పుడు సర్వ చరాచరములు శాంతమయ్యెను అతడు అవినాశిపదముపొంది ముక్తి నాయకుఁడై సర్వజ్ఞుఁడయ్యెను. అంత

మత్తకామినివోలె మహియుఁ గంపించెను
దిశలు సిద్ధాశిచే దీప్తిచెందె
దివిదుందుభులు మ్రోగి దిశి హాయిగాఁగాలి
వీచె, మబ్బులులేక వృష్టికురిసె
తఱిగాకయే చెట్లు విరులు వర్షించె మం
దారముల్ స్వర్ణ పద్మాలు కురిసె
వైడూర్యకమలాలు స్వచ్ఛకుముదములన్
సిద్ధార్థు పార్శ్వాలు నిండిపోయె॥

కోపికాఁడెవ్వఁడును దుజల్ పమిలిపోయె
పాపమున నెవ్వఁడును పోఁడు స్వాంతమందు
నెవ్వనికి మదంబున్నదె యెఱఁగదయ్యె
జగము పూర్ణతగనినట్లు శాంతమయ్యె॥

పిదప ఏడుదినములలో శారీరక కష్టమెంచక ము[illegible]డై [illegible] లుఁడై భగవానుఁడై బుద్ధభగవానుఁడని లోకమునందు [illegible]

దుఃఖాలనుండి ముక్తిగలిగించి శాంతిచేకూర్చ ప్రజలకు బోధింప వారాణాసి వైపుగా బయలుదేరి బోధించుచు లోకములను జరామరణాదులనుండి ముక్తిగావించి నిర్వాణా * నందమున నోలలాడించెను.

ఇది

బుద్ధఘోషాఖ్యా ఘోషులచే రచింపబడి
చర్ల గణపతిశాస్త్రిచే అనువదింపఁబడిన
బుద్ధభగవానుని చరిత్రయందు
పద్దెనిమిదవ యాఖ్యానము

*ఇక్కడనుండి నా బుద్ధభగవానుఁడు "జీవితసంఘటనలు" అను పుస్తకములో ధర్మచక్ర ప్రవర్తనము మొదలు నిర్వాణము వఱకుఁగల విషయము వివరించఁబడెను. అవి దానినుండి తెలియునది